
సత్యం శివం సుందరం

మహాజనులారా!

జగత్తుని సృష్టించిన సృష్టికర్త శివపరమాత్మ తెలియజేసిన అమూల్య జ్ఞాన రత్నాలను ఈ పుస్తకంలో పొందుపరిచాము. వీటిని మనస్ఫూర్తిగా చదువుకుని పుణ్యాత్ములు కండి. మనం ఈ శరీరం ద్వారా ఆచరించిన శ్రేష్ట కర్మల ద్వారా పుణ్యం మరియు చెడు కర్మల ద్వారా పాపం ఆత్మలో నిక్షిప్తమై తదుపరి జన్మకు వెళ్తాయి. కావున దీపం ఉండగానే ఇల్లు చక్కదిద్దుకోవాలని పెద్దలు చెప్తారు అంటే ఆత్మదీపం వెలుగుతూ ఉండగానే అనగా మరణం సంభవించక ముందే ఆత్మను పుణ్యాత్మగా తయారు చేసుకునేటందుకు ప్రతిరోజు జ్ఞానం వినండి లేదా చదువుకోండి. యోగాభ్యాసం చేయండి. ఈరోజుల్లో మరణానికి వయస్సుతో సంబంధం లేదు, చిన్న పెద్ద అనే భేదం లేదు,  సహజ మరణం కూడా అరుదు, యాక్సిడెంట్లు వలన, రోగాల వలన భయంకర మృత్యువులు సర్వసాధారణమైపోయాయి.

అంతిమ సమయమనేది యువకులకైనా, వృద్ధులకైనా, ఆరోగ్యవంతులకైనా, రోగులకైనా ఎవరికైనా, ఎప్పుడైనా రావచ్చు. ప్రకృతిపరంగా కూడా ప్రస్తుత సమయం అతి భయంకర సమయం. తుఫానులు, భూకంపాలు, సునామీలు మొదలైనవి తమోగుణి కలియుగాంతిమాన్ని సూచిస్తున్నాయి. పంచతత్వాలు ప్రకోపిస్తున్నాయి, పంచవికారాలు పెచ్చుమీరుతున్నాయి. మానవులలో స్వార్ధం విపరీతంగా పెరిగిపోయిన కారణంగా మానవులకు మానవులకు మధ్య, దేశానికి దేశానికి మధ్య గొడవలు మరియు యుద్ధాలు. ఇవన్నీ కలియుగ అంతిమాన్ని ఆహ్వానిస్తున్నాయి, సత్యయుగాన్ని స్వాగతిస్తున్నాయి. అతి త్వరలో ఈ భూమిపై స్వర్గం రాబోతుంది. కుల, మత భేదాలకు తావులేకుండా ప్రతి ఒక్కరు ఈ పుస్తకంలోని శివపరమాత్ముని మహావాక్యాలను చదువుకుని మహావినాశనానికి ముందుగా పుణ్యాత్ములై రాబోవు స్వర్గంలోకి వచ్చే అధికారులు అవ్వాలని కొండంత ఆశతో ఈ పుస్తకాన్ని మీకు అందిస్తున్నాము.

## 1

# ఒక్క మాటలో శివపరమాత్మ మహావాక్యాలు

- సదా మనస్సులో బాబా యొక్క గుణాలు పాడుతూ ఉంటే నిరంతరయోగి అయిపోతారు.
- సంగమయుగం యొక్క ఒక్క సెకను ఒక సంవత్సరంతో సమానం.
- రక్తసంబంధం కంటే ఆత్మిక సంబంధం కోటానుకోట్లరెట్లు గొప్పది.
- యోగిగా ఉన్నారు కానీ సదా యోగి జీవితంలోనే ఉండాలి.
- బాబా మీ తోడు అయినప్పుడు విజయం కూడా మీకే తోడు.
- సంపూర్ణ పవిత్రత అంటే సంకల్పంలో కూడా ఏ వికారం తాకకూడదు.
- యోగి జీవితం,పవిత్ర జీవితం - ఇవే సర్వ ప్రాప్తులకు ఆధారం.
- నిరాశకు కొన్ని సెకనులు లేదా నిమిషాలు మీలో స్థానాన్ని ఇస్తే అది సహజంగా వెళ్ళదు.
- వ్యర్థం పై విజయం (విన్) పొందితే మొదటి నెంబరు (వన్) అవుతారు.
- మనస్సు మరియు ముఖం రెండూ హర్షితంగా ఉండాలి.
- స్మృతి అనేది బీజం; ఈ బీజం ద్వారా వృత్తి, దృష్టి, కృతి, స్థితి అన్నీ మారిపోతాయి.
- వాచా ద్వారా సేవ చేసే సమయంలో మనస్సు మరియు వాచాని కలిపి చేయండి.
- శ్రీమతం అనే కళ్ళెం వదులు అయితే మనస్సు అనే గుఱ్ఱం చంచలం అవుతుంది.
- సేవ చేస్తే ప్రత్యక్షఫలంగా బాబా నుండి స్నేహం, సహయోగం లభిస్తాయి.
- మనస్సు ద్వారా ఏడవటం మరియు కళ్ళ ద్వారా ఏడవటం రెండూ కూడా మంచిది కాదు.
- సంఘటన యొక్క కిరణాలు అంటే తరంగాలు చాలా కార్యాలు చేసి చూపిస్తాయి.
- సాక్షిస్థితి సింహాసనంపై కూర్చుంటే మీకు మీరు చాలా మంచి నిర్ణయం తీసుకుంటారు.
- ఎక్కడ సమర్థత ఉంటుందో అక్కడికి మాయ రావడం అసంభవం.
- పవిత్రత ఎక్కడ ఉంటుందో అక్కడ నిశ్చయం, సత్యత, స్వచ్ఛత అన్నీ వచ్చేస్తాయి.
- యోగి అయిన వారి గుర్తు - సదా స్వచ్ఛమైన, స్పష్టమైన బుద్ధి కలిగి ఉంటారు.
- ధారణా స్వరూపానికి గుర్తు - సదా స్వయం డబల్‌లైట్‌గా ఉంటారు.
- సేవాధారికి గుర్తు - సదా నిమిత్తంగా మరియు నిర్మానభావంతో ఉంటారు.
- 63 జన్మలు శరీరాన్నే చూసారు కానీ ఇప్పుడు శరీరంలో మెరుస్తున్న వజ్రాన్ని (ఆత్మ) చూడాలి.
- సర్వశక్తివంతుడు తోడు ఉంటే సఫలత మీ చరణాల దగ్గరకు పరిగెత్తుకుని వస్తుంది.
- మూడు విషయాలు జ్ఞాపకం ఉంచుకోండి - పవిత్రత, సత్యత మరియు దివ్యత.
- ఏదైనా వికారానికి వశం అయ్యి కర్మ చేయటమే పాపం.

- సేవ సంతోషాన్ని పెంచుతుంది, సేవ అనేకాత్మల ఆశీర్వాదాలను ఇప్పిస్తుంది.
- సంతోషమనే భోజనం తినాలి మరియు అఖండ యోగం చేయాలి.
- బాబాకి మాతలంటే విశేషమైన ప్రేమ కనుకనే బాబాకి గోపాలుడు అనే పేరు వచ్చింది.
- ‘ నాది ’ అనే మాటను ‘ నీది ’ అనే దానిలోకి మార్చేయండి. సదా నిశ్చింతగా ఉండగలరు.
- స్వస్థితి శక్తిశాలిగా ఉన్నప్పుడు ఎటువంటి పరిస్థితి అయినా మనల్ని చలింపచేయలేదు.
- వికారాలన్నింటికీ మూలం – దేహాభిమానంతో కూడిన “ నేను ” అనే భావన.
- బాబాపై సంలగ్నత ఉంటే ఏ మాయా విఘ్నమైనా మీ ముందుకి రావటం అసంభవం.
- సర్వఖజానాలను జమ చేసుకునే తాళంచెవి – నిమిత్తభావం, నిర్మాణభావం, నిస్వార్ధభావం.
- జ్ఞానం యొక్క ప్రతి మహావాక్యాన్ని అనుభవం చేసుకునేవారే జ్ఞాని ఆత్మలు.
- ధృఢ ప్రతిజ్ఞ అంటే – ప్రాణం పోయినా ప్రతిజ్ఞను వదలకూడదు.
- పూజ్యనీయ ఆత్మల విశేష లక్షణం – “ ఆశీర్వాదాలు ఇవ్వటం”.
- కర్మలగతి చాలా గుహ్యమైనది. కనుక కర్మల గుహ్యగతి యొక్క జ్ఞానంపై ధ్యాస ఉంచుకోవాలి.
- పవిత్రతాశక్తి ద్వారానే పరమాత్మ ప్రేమ, పరమాత్మ ప్రాప్తులు అనుభవం అవుతాయి.
- పవిత్ర ఆలోచన అంటే ఎవరు ఏవిధంగా ఉన్నా కానీ వారి పట్ల శుభమైన భావన ఉండాలి.
- హృదయపూర్వకమైన స్నేహంతో “ నా బాబా ” అనటమే సర్వఖజానాలకు తాళంచెవి.
- (మధువనంలో) చలి వేస్తుందా? వాతావరణం మిఠాయి తినిపిస్తుంది అనుకోండి.
- సూక్ష్మశక్తులే, స్థూల కర్మేంద్రియాలను నిగ్రహం మరియు నియమంలో నడిపిస్తాయి.
- మనస్సు, బుద్ధిని తీరికగా ఉంచుకోవటం అంటే మాయని ఆహ్వానించటం.
- రెండు రకాలైన వ్యక్తిత్వాలకు మహిమ ఉంది 1.శారీరక వ్యక్తిత్వం 2. స్థితి యొక్క వ్యక్తిత్వం.
- సంపూర్ణంగా అవ్వటం అంటే కావాలి అనే మాట సమాప్తి అయిపోవటం.
- బ్రాహ్మణజీవితానికి పునాది – నిశ్చయం మరియు నిశ్చయానికి రుజువు – విజయం.
- సంకల్పంలో అలజడి ఉంటే అది సఫలతను అలజడిలోకి తీసుకువస్తుంది.
- జ్ఞానం అంటే ప్రకాశం, వెలుగు మరియు వ్యర్ధం అంటే చీకటి.
- 1. స్వయం యొక్క గొప్పతనం 2. సమయం యొక్క గొప్పతనాన్ని తెలుసుకోండి.
- ఈ సమయంలో జమ చేసుకున్న ఖజానాయే మొత్తం కల్పం అంతా మన వెంట వస్తుంది.
- సంపూర్ణపవిత్రత అంటే ఏవిధమైన వ్యర్ధసంకల్పాలు కూడా మనలో ఉండకూడదు.
- ధృఢ వ్రతం వృత్తిని మార్చేస్తుంది.
- ఎవరైతే శ్రేష్టఆత్మలు ఉంటారో వారి ప్రతి వాక్కు సత్యంగా ఉంటుంది.
- మీరు బిందువు, బాబా బిందువు, డ్రామాలో జరిగిపోయిన విషయాలకు బిందువు పెట్టాలి.
- పేరు కోసం సేవ చేసే వారి పేరు ఉన్నత పదవిలో వెనుక ఉంటుంది.

- పురుషార్ధం చింతన రూపంలో కాదు, చింత రూపంలో ఉండాలి, ఇది సుఖస్వరూప చింత.
- స్మృతి శక్తిశాలి అయ్యేటందుకు సంకల్పం - నేను బాబావాడిని, బాబా నావాడు.
- ప్రేమతో శ్రమించి చేసిన ఏ సేవకు అయినా ఫలితం ఎక్కువ ఉంటుంది.
- బిందువైన బాబాని తోడు పెట్టుకోండి ఎవరితోను భయపడకండి.
- శివబాబా స్మృతి ఆత్మకు రక్షణ కోట.
- సుఖసాగరుని సంతానం అయిన వారికి దు:ఖం యొక్క అల ఎలా వస్తుంది?
- పరిస్థితి పర్వతంలాంటిది అయితే దానిని మీరు ఎగిరేకళతో దాటాలి.
- భోళానాధుడైన బాబాకి సత్యమైన మనస్సు గల పిల్లలంటే ఇష్టం
- విఘ్నం వచ్చిందని ఆగిపోయేవారు మహావీరులు కాదు, బలహీనులు
- ఫరిస్తా అంటే ఒక్క శివబాబాతో తప్ప మరెవ్వరితోను సంబంధం లేనివారు.
- మనస్సుని బాబా మనకి ఎందుకిచ్చారు? శుద్ధ సంకల్పాలు చేయడానికి.
- ఏది జరిగినా మంచిదే - ఈ ఒక్క నమ్మకం ఉంటే ఎలాంటి పరిస్థితిలోను చలించరు.
- సమయం వచ్చినప్పుడు తయారవుతాం అనేవారు ఇతరులకు ఆదర్శనీయంగా కాలేరు.
- సేవపై ప్రేమ మరియు ఉల్లాసం ఉంటే అలసట అంటే ఏమిటో తెలియదు.
- సమయాన్ని బట్టి స్వయాన్ని మలుచుకునేవారే సత్యమైన బంగారం.
- పాండవులు అనగా పాండవపతి (శివబాబా) తో సదా కలిసి ఉండేవారు.
- మనం ఉన్నతస్థితిలో ఉంటే ఇతరులు మనల్ని స్వతహాగానే గౌరవిస్తారు.
- మన వివేకాన్ని హత్య చేసుకోవటమే ఆత్మహత్య.
- పవిత్రతయే స్వధర్మం, ఈ ధర్మంలో గట్టిగా ఉంటే అపవిత్రత అనే పరధర్మం మనల్ని కదపలేదు.
- కర్మలఖాతా ఏ రూపంలో వచ్చినా మన స్థితిని, నిశ్చయాన్ని చంచలం చేసుకోకూడదు.
- పుణ్యాత్మకు అహంకారం ఉండదు, అవమానభారం ఉండదు.
- శివబాబా ఆజ్ఞానుసారం నడిచే పిల్లలకు శివబాబా స్మృతి సహజంగా ఉంటుంది.
- ఏ విషయంలోనైనా ఎంత నియమంలో ఉంటామో అంత మనకే లాభం.
- జ్ఞానాన్ని కేవలం ధారాళంగా చెప్పటమే కాదు, ధారణ చేయటం అవసరం.
- మనసాసేవ చేయాలంటే శత్రువు పట్ల కూడా కళ్యాణకారి భావన ఉండాలి.
- వ్యక్తుల ద్వారా, వైభవాల ద్వారా లభించే ప్రాప్తి చాలా అల్పకాలికమైనది.
- మీరు 'నా బాబా' అంటే 'సర్వప్రాప్తులు మీవే' అని బాబా అంటారు.
- 4 మాటలకు బదులు 24 మాటలు మాట్లాడితే ఆ 20 మాటలు వ్యర్ధంగా లెక్కించబడతాయి.
- సేవలో శివబాబాని సాతీగా చేసుకోండి, స్థితిలో సాక్షిగా అవ్వండి.
- స్మరణ అంటే భక్తి, జ్ఞానం అంటే స్వరూపం.

- యోగాగ్నిలోనే మనలోని బలహీనతలు భస్మం అవుతాయి.
- విఘ్నం విరాఠ రూపాన్ని ధరించి వచ్చినా శ్రేష్టాత్మలైన మీకు దానిలో లాభమే ఉంటుంది.
- జ్ఞానాన్ని విషయంగా భావించకండి, శస్త్రంగా ఉపయోగించండి.
- శివబాబా యొక్క ఆశీర్వాదం, సంతోషమనే మందు ద్వారా అన్ని ఖాతాలు సమాప్తి అయిపోతాయి.
- గతం గురించి ఆలోచించటం అంటే నీటిని చిలకటం, దీని ఫలితం శూన్యం.
- ఆత్మలో ఆత్మిక ప్రేమ అనే సువాసన నిండి ఉండాలి.
- 1. శిక్షణ ఇవ్వటం 2. క్షమించటం; క్షమించటం కూడా శిక్షణలోకే వస్తుంది.
- బాబా చేతిలో చేయి ఉంచితే భయం అనేది ఉండదు.
- సత్య స్వరూపుడైన శివబాబా స్మృతిలో ఉండటమే సత్ సాంగత్యంలో ఉండటం.
- మనం చేసే పని ద్వారా ఇతరులకు దు:ఖం ఇవ్వకపోవటమే కర్మణా పవిత్రత.
- త్యాగం ద్వారానే భాగ్యం లభిస్తుంది.

# 2222222

# రెండు మాటల్లో శివపరమాత్మ మహావాక్యాలు

- ఖజానాలు మరియు గుణాలన్నీ బాబా ఇచ్చినవి. ఇది నా గుణం, నా శక్తి అని పొరపాటున కూడా అనుకోకూడదు.
- ఇతరుల సోమరితనం యొక్క ప్రభావం మనపై పడకూడదు. మీ ధృడత యొక్క ప్రభావం ఇతరులపై పడాలి.
- యదార్ధచార్ట్ యొక్క అర్ధం – ప్రతి సబ్జక్టులో ఉన్నతి అనుభవం అవ్వాలి, పరివర్తన అనుభవం అవ్వాలి.
- ఈరోజుల్లో కంప్యూటర్‌లో రికార్డ్ అంతా ఉండగలుగుతున్నప్పుడు మీ రిజిష్టర్‌లో రికార్డ్ స్వతహాగా నిండలేదా?
- కొంతమంది పిల్లలకు – నేనే చేస్తున్నాను అని కొద్దిగా అహం వస్తుంది కానీ బాబా లేకుండా సఫలత లభించదు.
- ఎప్పుడైనా, ఏదైనా పరిస్థితి వస్తే డ్రామా అనే బేహద్ తెరపై కార్టూన్‌షో లేదా పపెట్‌షో జరుగుతుంది అనుకోండి.
- శివబాబా యొక్క విశేష ఆజ్ఞ  ఏమిటంటే ప్రతి శ్వాస, సంకల్పం, సెకను కూడా వ్యర్ధం చేయకూడదు.
- బాబాను ఏ సంబంధంతో జ్ఞాపకం చేస్తే ఆ సంబంధాన్ని నిలబెట్టుకోవటానికి బాబా హాజరుగా ఉంటారు.
- ఎంతెంతగా శ్రేష్టకర్మల ఖాతా పెరుగుతూ ఉంటుందో అంతంతగా వికర్మల ఖాతా సమాప్తి అయిపోతుంది.
- సత్యమైన సేవకి, ప్రేమతో చేసే సేవకి, అందరి ఆశీర్వాదాలతో చేసే సేవకి ప్రత్యక్షఫలంగా సంతోషం లభిస్తుంది.
- ఇతరులని చూడటంలో సమయం ఉపయోగించేవారికి స్వయాన్ని చూసుకోవటానికి సమయం ఉండదు.
- మీలో విశేషంగా ఏ స్వభావం లేదా సంస్కారం బలహీనంగా ఉంటుందో అదే మాయకు ద్వారం.
- నాలుగు విషయాలపై నిశ్చయం ఉండాలి. 1. బాబాపై 2. స్వయంపై 3. డ్రామాపై 4. పరివారంపై.

-  ఎక్కడ పరమాత్మ యొక్క ధైర్యం మరియు సహాయం ఉంటాయో అక్కడ నిమిత్తఆత్మలో శక్తి వచ్చేస్తుంది.
-  బ్రాహ్మణ ఆత్మలైన మీ యొక్క శ్రేష్ట సంకల్పం చాలా గొప్పది. మీ సంకల్పం ద్వారా ఏదైనా చేయవచ్చు.
-  ఆశీర్వాదాలు ఎవరికి లభిస్తాయి? ఎవరైతే సంతుష్టంగా ఉంటూ సర్వులను సంతుష్టం చేస్తారో వారికే లభిస్తాయి.
-  ఎవరైనా మీకు దు:ఖం ఇచ్చినా మీరు ఆశీర్వాదాలు ఇవ్వాలి. అప్పుడు సహనశక్తి, ఇముడ్చుకునేశక్తి వస్తాయి.
-  బాబా ప్రేమలో లవలీనమై ఉండటం ద్వారా సహజంగా బాబా ఆజ్ఞానుసారం నడుచుకోగలుగుతాము.
-  ఎవరిలో అయితే సహనశక్తి, ఇముడ్చుకునేశక్తి ఉంటాయో వారు సహజంగా కోపాన్ని జయించగలరు.
-  మీ దగ్గర 100 మంది ఆత్మలు రావలసి ఉంటే డ్రామానుసారం వారికి సరిపడు స్థానం సహజంగానే లభిస్తుంది.
-  సేవ చేయండి కానీ భారంగా చేయకూడదు అని ధ్యాస పెట్టుకోండి. బుద్ధికి, ధనానికి కూడా భారం కాకూడదు.
-  సేవాధారీల పురుషార్ధం యొక్క విధిలో మరింత వృద్ధి అయితే సేవ నాలుగు రెట్లు వృద్ధి అవుతుంది.
-  ఈర్ష్య కారణంగా మనస్సుతో సేవ చేయవలసింది, బుద్ధితో చేస్తున్నారు కానీ మనస్సుతో చేసిన సేవకే ఫలితం లభిస్తుంది.
-  ఎన్ని ప్రకృతి ఆపదలు వచ్చినా కానీ అశరీరీస్థితి యొక్క అభ్యాసం వాటికి అతీతంగా, బాబాకి ప్రియంగా చేస్తుంది.
-  వర్తమాన సమయంలో మాయ విశేషంగా రెండు రూపాలలో పరీక్ష తీసుకుంటుంది – 1. వ్యర్ధసంకల్పాలు 2. వికల్పాలు.
-  ఇప్పుడు సమయప్రమాణంగా అకస్మాత్తుగా జరిగే ఆటలను ఎదుర్కోవాలంటే “ ఏకాగ్రతాశక్తి” చాలా అవసరం.
-  “ నా బాబా ” అని అనటం ద్వారా, తెలుసుకోవటం ద్వారా, అంగీకరించటం ద్వారా సర్వప్రాప్తులు మీవిగా అయిపోతాయి.
-  ప్రాపంచిక ప్రజలు ప్రతి కర్మలో, ప్రతి అడుగులో నా ఖర్మ, నా ఖర్మ అని అనుకుంటూ ఉంటారు. కానీ మీరు ఓహో నా శ్రేష్ట కర్మ అని అనుకోవాలి.

- ఆత్మికస్నేహం ద్వారా సదా అందరి ద్వారా సద్భావన, సహయోగ భావన స్వతహాగానే మీకు ఆశీర్వాదాల రూపంలో లభిస్తాయి. దీనినే ఆత్మిక యదార్ధ శ్రేష్ట సంభాళన అని అంటారు.
- బాబా స్వభావమే మీ స్వభావం. స్వ – భావం అంటే ఆత్మిక భావం. అదేవిధంగా మీ సంస్కారం సదా బాబా సమానంగా స్నేహిగా, దయగా, విశాల హృదయులుగా ఉండాలి.
- హృదయంలో హద్దు పెట్టుకోకండి. స్థానం యొక్క హద్దు ప్రభావం మనస్సుపై ఉండకూడదు. ఒకవేళ మనస్సులో హద్దు యొక్క ప్రభావం ఉంటే హద్దు మనస్సులో బేహద్ బాబా ఉండలేరు.
- హృదయం యొక్క స్వచ్ఛత అంటే మీ స్వ ఉన్నతి కొరకు ఏ పురుషార్ధం చేసినా దానిని సత్యతతో బాబా ముందు పెట్టాలి.సత్యత మరియు స్వచ్ఛతతో మీ చార్ట్ మీరే పెట్టుకోవాలి.
- ఖజానాల యొక్క పొదుపు స్కీమ్ తయారు చేసుకోండి. సమయము, మాట, సంకల్పము మరియు శక్తిని వ్యర్ధం నుండి సమర్ధంలోకి పరివర్తన చేసుకోండి.
- సదా ఉత్సాహ, ఉల్లాసాలనే రెక్కలతో ఎగిరేకళవైపుకి వెళ్ళండి, ఆగిపోయే కళలోకి రాకండి. పడిపోయే కళ, ఆగిపోయే కళ వద్దు. సదా ఎగిరేకళలో ఉండాలి.
- సాధన చేసేవారికి సదా బాబాయే ఆధారం. ఎక్కడ బాబా ఉంటారో అక్కడ పిల్లలు సదా ఎగిరేకళలో ఉంటారు. తక్కువ అవ్వరు, అనేకరెట్లు పెరుగుతూ ఉంటారు.
- యజ్ఞం యొక్క కణకణం బంగారునాణెంతో సమానం. యజ్ఞంలో మనస్సుతో (చూపించడానికి కాదు) పొదుపు చేస్తే వారికి బంగారునాణాలు జమ అవుతాయి.
- కార్యక్రమం చేయాలన్నా లేదా పుస్తకాలు తయారు చేసి అందరికీ ఇవ్వాలన్నా ఇవ్వండి. కానీ ఒక విషయం తప్పక ధ్యాసలో ఉంచుకోవాలి – తక్కువ ఖర్చు ఎక్కువ ఫలితం.
- సేవకి నిమిత్తమైన ఆత్మలలో ఇప్పుడు ఆత్మికశక్తి కావాలి. ఆత్మికశక్తి పెరగటం ద్వారా ఇతరులను కూడా సహయోగిగా చేసి బాబాకి అర్పణ చేయగలరు.
- బాప్‌దాదా అందరినీ చూస్తారు మరియు చూడరు కూడా, బాప్‌దాదాకి అన్నీ తెలుసు మరియు తెలియవు కూడా అంటే అవసరం కానివి చూడరు, తెలుసుకోరు.
- ఎవరైతే విశేషంగా మనస్ఫూర్వకంగా ప్రగతి భట్టీ చేస్తారో వారికి బాప్‌దాదా నుండి మరిన్ని ఆశీర్వాదాల బహుమతి లభిస్తుంది.
- బాబాకి ఇష్టం కానిది చేయకూడదు. ఆలోచించకూడదు, మాట్లాడకూడదు దీనినే బాబాపై హృదయపూర్వకమైన ప్రేమ అంటారు.
- పరివారంలో తీవ్రపురుషార్ధం యొక్క కొత్త అలను తీసుకురండి ఆ తర్వాత ఇక ఎన్ని అద్భుత దృశ్యాలు చూస్తారో చూడండి.
- పవిత్రత యొక్క మెరుపు నిరంతరం ముఖంలో కనిపిస్తుంది. పవిత్రత యొక్క ఆత్మిక నయనాలు సదా నిర్మలంగా కనిపిస్తాయి.

- ఏదో ఒక శ్రేష్టాత్మ ద్వారా మీకు సహయోగం లభించినా కానీ వారికి కూడా దాత ఎవరు?శివబాబా కదా! సహయోగం తీసుకోండి కానీ దాత ఎవరు అనేది మర్చిపోకూడదు.
- నెంబర్‌వన్ ఈశ్వరీయ విధ్యార్థి యొక్క విశేషత ఏమిటంటే మనస్సు, బుద్ధి మరియు శరీరంతో తమని తాము బిజీగా ఉంచుకుంటారు.
- పిల్లలందరికీ క్రొత్తదేమీ కాదు అనే పాఠం ప్రతి పరిస్థితిలో సదా స్మృతి ఉండాలి. బ్రాహ్మణజీవితం అంటే ప్రశ్నార్థకం మరియు ఆశ్చర్యార్థకం ఉండకూడదు.
- మహానాత్మలు తమ తోటి వారిని మహానాత్మలుగా తయారుచేయరు, కానీ ఇక్కడ పరమాత్మ మనలందరినీ తన సమానంగా తయారుచేస్తున్నారు. మహానాత్మకి పరమాత్మకి గల తేడా ఇదే.
- ప్రతి ఒక్కరు కర్మలఖాతా పూర్తి చేసుకోవలసిందే కానీ కొందరు కేవలం ఖాతా పూర్తి చేసుకుంటారు, కొందరు ఖాతా పూర్తి చేసుకుంటూ కూడా సేవ చేస్తారు.
- 1.ప్రసన్నచిత్. 2. ప్రశ్నచిత్. ప్రసన్నచిత్ ఆత్మలు డ్రామా యొక్క జ్ఞానసాగరులుగా ఉంటారు అందువలన ప్రసన్నంగా ఉంటారు, ప్రశ్నలు వేయరు.
- సర్వఆశలను పూర్తి చేసే బాబా వారిగా అయిపోయారు ఇక నిరాశ ఎక్కడి నుండి వస్తుంది? నిరాశావాదులను ఆశావాదులుగా చేయటమే మీ వృత్తి.
- ఎప్పుడైతే స్వయం యొక్క సహయోగి కర్మేంద్రియాలైన మనస్సు, బుద్ధి, సంస్కారాలు మీ ఆజ్ఞను పాటిస్తాయో అప్పుడే ప్రకృతి కూడా మీ సంకల్పం యొక్క ఆజ్ఞను అంగీకరిస్తుంది.
- మనస్సు ద్వారా శక్తిశాలిగా, మాట ద్వారా జ్ఞానస్వరూపంగా, సంబంధ, సంపర్కం అంటే కర్మ ద్వారా ప్రేమస్వరూపంగా ఉండాలి.
- ఎక్కడైనా కానీ బాబా,బాబా అనే మాట మర్చిపోకండి. బాబా శక్తినిచ్చారు, బుద్ధినిచ్చారు, బాబా కార్యము, బాబా సేవాకేంద్రము ప్రతి వస్తువులు బాబావే అనుకోండి.
- దు:ఖం ఇవ్వకండి, దు:ఖం తీసుకోకండి; అప్పుడే పుణ్యాత్మ అవుతారు, తపస్వి అవుతారు. తపస్వి అంటే పరివర్తన కనుక వారు ఇచ్చిన దు:ఖాన్ని కూడా మీరు సుఖరూపంలో స్వీకరించండి.
- 1. స్నేహి-సహయోగి, 2. సహయోగి-యోగి మరియు 3. నిరంతరయోగి-ప్రయోగి. ఇప్పుడు మిమ్మల్ని మీరు అడగండి - నేనెవరు? అని.
- తపస్సు యొక్క తరంగాల ద్వారా అవసరాలు పూర్తి అవ్వటం అనేది తపశ్శక్తికి ఫలం. తపస్సు సర్వ అవసరాలను సహజంగా పూర్తి చేస్తుంది.
- విఘ్నాలు రావటం కూడా ఆది నుండి అంతిమం వరకు డ్రామాలో నిర్ణయం అయిపోయి ఉంది. విఘ్నాలు కూడా అసంభవం నుండి సంభవం అయ్యే అనుభూతిని చేయిస్తాయి.
- ఉన్నత ఆత్మల యొక్క వృత్తి, దృష్టి, మాట మరియు నడవడికలో సత్యత ఒకటే ఉంటుంది. వృత్తిలో ఒక విషయం మరియు మాటలో మరొక కృత్రిమభావం ఉండదు.

- రాయల్ ఆత్మలను సభ్యతాదేవి అంటారు. వారు మాట్లాడటం, చూడటం, నడవటం, తినటం, త్రాగటం, లేవటం, కూర్చోవటం, ప్రతి కర్మలో సభ్యత, సత్యత స్వతహాగా కనిపిస్తాయి.
- సత్యం సదా సత్యమే. సత్యతాశక్తి అన్నింటికంటే గొప్పది. సత్యం రుజువు చేయటం ద్వారా రుజువు అవ్వదు. సత్యతాశక్తి స్వతహాగానే రుజువు అయ్యే శక్తి కలిగి ఉంటుంది.
- నిజాయితీయే తపస్వీల విశేషత. నిజాయితి అంటే విశ్వాసపాత్రులు మరియు నమ్మకదారులు. నిజాయితి ఆత్మ స్వతహాగానే ప్రతి అడుగు శ్రీమతం యొక్క సైగ ప్రమాణంగా వేస్తుంది.
- సంగమయుగమే నవీన యుగం. క్రొత్తప్రపంచాన్ని కూడా ఈ సమయంలోనే తయారుచేస్తున్నారు. క్రొత్తప్రపంచం యొక్క జ్ఞానం ఈ సమయంలోనే మీకు ఉంటుంది.
- యదార్ధ తపస్సుకి గుర్తు – కర్మ, సంబంధం మరియు సంస్కారం మూడింటిలో నవీనత యొక్క విశేషత స్వయం మరియు ఇతరులకు కూడా అనుభవం అవ్వాలి.
- ఏ వ్యక్తి లేదా ప్రకృతి, మాయ విరాఠరూపం, జ్వాలారూపం ధరించి ఎదురుగా వచ్చినా కానీ ఆ విరాఠ జ్వాలా రూపాన్ని సదా స్నేహమనే శీతలత ద్వారా పరివర్తన చేసుకుంటూ ఉండాలి.
- విశ్వంలో కోటానుకోట్లకు అధిపతులైనవారు చాలామంది ఉన్నారు కానీ పరమాత్మ యొక్క సత్యమైన ప్రేమ కోసం దాహంతో ఉన్నారు ఎందుకు? కోట్లతో ఈ ప్రేమ లభించదు.
- ఈ సమయంలోని పరమాత్మ ప్రేమ అనేక జన్మలు ప్రేమసంపన్న జీవితం యొక్క ప్రాలబ్దాన్ని తయారుచేస్తుంది. కానీ ప్రాప్తిని పొందే సమయం ఇదే, బీజం వేసే సమయం ఇప్పుడే.
- తనువుతో బ్రహ్మచారి అంటే దేహం యొక్క తగుల్పాటుతో అతీతం. మనస్సుతో కూడా బ్రహ్మచారి అవ్వాలి అంటే మనస్సు కూడా ఒక బాబాతో తప్ప ఎవరి తగుల్పాటులోకి రాకూడదు.
- విశ్వపరివర్తన కొరకు చాలా సూక్ష్మ శక్తిశాలిస్థితి కలిగిన ఆత్మలు కావాలి. వారు తమ వృత్తి ద్వారా, శ్రేష్టసంకల్పం ద్వారా అనేకాత్మలను పరివర్తన చేయగలగాలి.
- అలౌకిక పాలనా స్వరూపం – స్వయానికి బాబా ద్వారా లభించిన సర్వశక్తులను ఇతరాత్మలలో నింపాలి. ఏ ఆత్మకి ఏ శక్తి అవసరమో వారిని ఆ సమయంలో ఆ శక్తి ద్వారా పాలన చేయాలి.
- సంగమయుగం యొక్క విశేష వరదానం – అసంభవాన్ని సంభవం చేయటం. ఎలా అనే మాట రాకూడదు. ఇది జరగటం కష్టం అనకూడదు.
- మహానతకు గుర్తు – నిర్మాణత. ఎంత నిర్మాణంగా ఉంటారో అంతగా స్వతహాగానే అందరి హృదయాలలో మహాన్‌గా ఉంటారు.
- మధ్యమధ్యలో మాయా రాజ్యాధికారి, స్వరాజ్యాధికారి రాజులైన మిమ్మల్ని లేదా మీ కర్మేంద్రియాల రూపి కార్య వ్యవహారకులను పరవశం చేసుకోవటంలేదు కదా?
- అఖండశాంతి అంటే ఏ రకమైన అశాంతి పరిస్థితి అఖండ శాంతిని ఖండితం చేయటంలేదు కదా?

- అనేకత, అధర్మం, తమోప్రధానం ప్రతి క్షేత్రంలో తీవ్రంగా పెరిగిపోతున్నాయి. ఇటువంటి సమయంలో మీ యోగవిధి యొక్క వృద్ధి లేదా విధి యొక్క సిద్ధి పొందటంలో తీవ్రవేగం ఉండాలి.
- 1. మనస్సు ద్వారా శక్తుల దానం. 2. మాట ద్వారా జ్ఞానదానం 3. కర్మ ద్వారా గుణాల దానం. ఈ మూడు రకాల దానాలను ఇచ్చేవారు సహజంగా మహాదానిగా కాగలరు.
- పరవశం అయిన ఆత్మకు గుర్తు – ఆ ఆత్మకు పరవశం అయినంత సమయం సుఖము, శాంతి, ఆనందం యొక్క అనుభూతి చేసుకుందాము అనుకున్నా అనుభవం అవ్వదు.
- యోగ ప్రయోగంలో ప్రతి రోజూ ఏదొక క్రొత్త అనుభవాన్ని చేయండి. యోగ ప్రయోగికి గుర్తు – ప్రగతి (ఉన్నతి). ఒకవేళ ప్రగతి జరగటంలేదు అంటే ప్రయోగిగా అవ్వలేనట్లే.
- పరమాత్మ ఛత్రఛాయలో ఉంటే ఆ ఛాయలోకే కాదు, దూరానికి కూడా మాయా ఛాయ పడలేదు. కనుక పిల్లలుగా అవ్వటం అంటే మాయ నుండి రక్షించుకోవటం.
- ఎంత వరకు సంకల్పంలో ధృఢత ఉండదో అంత వరకు సఫలత ఉండదు, సంకల్పం ఉంటుంది కానీ ధృఢంగా ఉండటం లేదు కనుక బలహీనత వస్తుంది.
- ఈ సంగమయుగంలో బాప్‌దాదా యొక్క విశేష బహుమతి – సంతుష్టత. సంతుష్టత అనే ఒక విశేషత మిగిలిన విశేషతలన్నింటినీ సహజంగానే మీ సమీపంగా తీసుకువస్తుంది.
- విజ్ఞానసాధనాల యొక్క వేగాన్ని విజ్ఞానం ద్వారా తగ్గించవచ్చు మరియు పట్టుకోవచ్చు కానీ ఆత్మ యొక్క వేగాన్ని ఇప్పటి వరకు ఎవరు పట్టుకోలేకపోయారు మరియు పట్టుకోలేరు.
- సమయం, ప్రకృతి మరియు మాయ వీడ్కోలు తీసుకోవటానికి ఎదురు చూస్తున్నాయి. మీరు సంపూర్ణతను ఆహ్వానించండి, అప్పుడు అవి వీడ్కోలు తీసుకుని వెళ్ళిపోతాయి.
- ఆలోచించండి లేదా పరిశీలించండి – ఈ ఘడియలో మహా వినాశనం అయిపోతే జ్ఞానమనే దర్పణంలో నేను ఏవిధంగా అవుతాను అని మీ చిత్రాన్ని చూసుకోండి.
- ఫరిస్తాగా అవ్వాలంటే మొదటి మెట్టు దేహభ్రాంతి వదలాలి మరియు రెండవ మెట్టు సూక్ష్మ దేహాభిమానాన్ని వదలాలి.
- స్వయంతోఇదే ప్రతిజ్ఞ చేయండి – ఎప్పుడు కూడా ఎవరి బలహీనత లేదా లోపం చూడను, వినను, మాట్లాడను అని.
- బ్రాహ్మణ పరివారం అయినా లేక ఇతర్మాతలు అయినా కానీ ఎవరు. ఎప్పుడు వచ్చినా కానీ మధురవాక్కు అనే బహుమతి ఇవ్వండి. స్నేహంతో కూడిన మాట యొక్క బహుమతి ఇవ్వండి.
- డ్రామాపై అంచంచల నిశ్చయం, నాలెడ్జ్‌ఫుల్‌గా (జ్ఞానస్వరూపంగా), పవర్‌ఫుల్‌గా (శక్తిశాలిగా) ఉంటే మిమ్మల్ని కదపడానికి వ్యర్థ సంకల్పాలకు ధైర్యం చాలదు.
- ఏ సమయంలో అయినా సాధనాలు లేకపోయినా సాధనలో విఘ్నం రాకూడదు. ఏది లభిస్తే అది మంచిది. కుర్చీ దొరికినా మంచిదే, నేల లభించినా మంచిదే.

- సాక్షిగా అయ్యి చూస్తే మీ విషయాలు దృష్టిలోకి వస్తాయి, ఇతరుల విషయాలు కూడా దృష్టిలోకి వస్తాయి. అప్పుడు నిర్ణయం యదార్ధంగా ఉంటుంది. లేకుంటే యదార్ధంగా ఉండదు.
- . త్యాగాన్ని కూడా త్యాగం చేయండి. నేను త్యాగిని అనే అభిమానాన్ని కూడా త్యాగం చేయండి. దీనినే త్యాగాన్ని కూడా త్యాగం చేయడం అంటారు.
- ధర్మశక్తి అంటే సత్యత, పవిత్రత యొక్క ధారణా స్వరూపం మరియు స్వరాజ్యశక్తి అంటే అధికారి అయ్యి సర్వకర్మేంద్రియాలను మీ అధికారంతో ఆజ్ఞానుసారం నడిపించాలి.
- మీరు ప్రతి ఒక్క ఆత్మకి సందేశం ఇవ్వటం మీ కర్తవ్యం. సందేశం అందింది కానీ ఆ ఆత్మ విని కూడా తన భాగ్యం తయారుచేసుకోకపోతే అప్పుడు మీకు నింద రాదు, ఆ ఆత్మకే నిందవస్తుంది.
- సదా సంతుష్టంగా ఉండటానికి అన్నింటికంటే సహజమైన విధి – సదా ఏదోక విశేష ప్రాప్తిని మీ ఎదురుగా ఉంచుకోండి.
- నీడ వెనుక పడితే నీడ దొరుకుతుందా ఇంకా ముందుకి వెళ్ళిపోతుంది? అలాగే ఈ హద్దులోని గౌరవం, పేరు అనేవి నీడలాంటివి. ఇవి మాయ యొక్క ఎండలోనే కనిపిస్తాయి.
- అభిమానం ఉన్నవారు తొందరగా అవమానాన్ని అనుభవం చేసుకుంటారు. కొద్దిగా ఎవరైనా నవ్వుతూ ఏదైనా అన్నా కూడా అవమానంగా అనిపిస్తుంది. ఇది అభిమానానికి గుర్తు.
- అమృతవేళ ప్రతి రోజు బాప్‌దాదా “సదా ఆరోగ్యభవ” అనే వరదానం ఇస్తారు. శరీరానికి కర్మలఖాతా ఉండవచ్చు కానీ ఆత్మ సదా ఆరోగ్యం ఉంది కదా!
- పశ్చాత్తాపం పడటం మంచిదే ఎందుకంటే పశ్చాత్తాపం పరివర్తన చేయిస్తుంది కానీ ఎక్కువ సమయం దానిలో ఉపయోగించకండి.
- మాటలలోకి ఎక్కువగా రాకండి. ఏకాంతవాసిగా అవ్వండి. ఎవరైతే రోజంతా మాట్లాడుతూ ఉంటారో వారి సంకల్పం, సమయం అన్ని ఖజానాలు ఎక్కువగా వ్యర్ధం అవుతాయి.
- మనస్సులో ఇతర ఆకర్షణలకి కారణం – ఏదోక వ్యక్తి లేదా వైభవం వైపు స్నేహం వెళ్ళిపోతుంది, అందువలన అది ఆకర్షిస్తుంది. హృదయంలో పూర్తిగా పరమాత్మ స్నేహం నిండి ఉండటంలేదు.
- స్వచింతన అంటే మీలో ఉన్న సూక్ష్మ బలహీనతలను, చిన్న చిన్న పొరపాట్లను చింతన చేసి తొలగించుకోవాలి. పరివర్తన చేసుకోవాలి.
- జ్ఞానం అంటే తెలివి. తెలివైనవారు ఎటువంటి సమయమో ఆ సమయానుసారంగా తెలివిని ఉపయోగించి సదా సఫలత పొందుతారు.
- గొడవలు పెట్టుకోకూడదు. ప్రతి రోజు పరిశీలించుకోండి, ఈ వ్యర్ధ సంకల్పాలు కూడా గొడవే. ఇది ఇతరులతో జరిగే గొడవ కాదు మీ మనస్సులో జరిగే గొడవ.
- సంగమయుగంలో ఒక్క సెకను వ్యర్ధంగా వెళ్ళింది అంటే ఒక్క సెకను కాదు, ఒక సంవత్సరం పోగొట్టుకున్నట్లే.

- ఆది నుండి ఇప్పటివరకూ బ్రాహ్మణులకి ఉన్న నియమం ఏమిటంటే పూర్తిగా సాధారణంగా ఉండకూడదు. పూర్తిగా రాయల్‌గా ఉండకూడదు. మధ్యస్తంగా ఉండాలి.
- ఎవరైనా నిందిస్తున్నా కానీ మీ ముఖంలో దు:ఖం యొక్క అల రాకూడదు. ప్రసన్నచిత్తంగా ఉండాలి. అప్పుడు నిందించేవారే అలసిపోతారు.
- అజ్ఞాని పిల్లలు బయటికి షోగా చాలా టిప్‌టాప్‌గా ఉన్నారు కానీ లోపల చాలా చాలా దు:ఖం ఉంది. మీరు చాలా మంచి సమయానికి బాబాకి పిల్లలు అయ్యారు అంటే రక్షించబడ్డారు.
- శివబాబా యొక్క పాలన, దినచర్య, మర్యాదలు అందరికీ ఒక్కటే. విదేశీయులకి ఒకవిధమైన మర్యాదలు, భారతవాసీయులకి ఒకవిధమైన మర్యాదలు అలా లేవు.
- మొత్తం కల్పానికి జమ చేసుకునే బ్యాంక్ ఇప్పుడే తెరిచి ఉంటుంది. సత్యయుగంలో జమ బ్యాంక్ మూసేస్తారు.
- సదా మీ రాజ్యాధికారి స్వరూపం మరియు పూజ్య స్వరూపం అంటే నేను పూజ్య ఆత్మను, ఇతరులకి ఇచ్చే దాతను తీసుకునేవాడిని కాదు, దేవతను అని స్మృతి ఉంచుకోండి.
- సత్యం ఋజువు అవ్వడానికి ఋజువు చేయవలసిన పని లేదు. ఒకవేళ మీరు మొండిగా సత్యాన్ని ఋజువు చేస్తే అది దివ్యతగా కనిపించదు.
- సాకార కర్మలో బ్రహ్మాబాబాని ఎదురుగా ఉంచుకుని అనుసరించండి మరియు అశరీరీగా అవ్వటంలో నిరాకారి శివబాబాను అనుసరించండి.
- ఒక్కొక్కసారి మనస్సు మిమ్మల్ని నడిపిస్తుంది, ఒక్కొక్కసారి మీరు మనసుని నడిపిస్తారు. అందువలన సదా సహజంగా మన్మనాభవ యొక్క స్థితి ఉండటం లేదు.
- సైన్స్ యొక్క మందులు శరీరానికి శక్తి ఇస్తున్నాయి అయితే బాబా యొక్క స్మృతితో ఆత్మలో శక్తి రాలేదా? ఆత్మకి శక్తి వస్తే అది స్వతహాగానే తనువుపై ప్రభావం వేస్తుంది.
- ఆలోచించగానే అయిపోవాలి. ఆలోచించడం మరియు అవ్వటం ఒక్క సెకను పని. దానినే విల్ పవర్ (ఆత్మ యొక్క శక్తి) అంటారు.
- ఇప్పుడు కారణాలు అనే మాటను సమాప్తి చేసి నివారణా స్వరూపంగా అవ్వండి. ఆ నివారణా స్వరూపం ద్వారా విశ్వాత్మల సమస్యలన్నీ నివారణ చేసి నిర్వాణధామానికి పంపగలరు.
- మీ యొక్క బిరుదు – విశ్వ కళ్యాణకారి. కనుక మీ యొక్క బిరుదుని మరియు కర్తవ్యాన్ని స్మృతి ఉంచుకోవటం ద్వారా సర్వశక్తులు ప్రత్యక్షం అవుతాయి.
- సదా శివబాబా స్నేహసాగరంలో ఇమిడి ఉండండి. స్నేహం అనేది ఛత్రఛాయ ఈ ఛత్రచ్ఛాయలో మాయ యొక్క ఏ నీడ కూడా పడదు. సహజంగా మాయాజీత్‌గా అవుతారు.
- విశేషతలను పరమాత్మ ఇచ్చిన కానుకగా భావిస్తే దానిలో పరమాత్మ యొక్క శక్తులు నిండుతాయి. నాది అనుకుంటే అభిమానం, అవమానం అనుభవం అవుతాయి.

-  సంకల్పం, మాట, కర్మలో, స్వయంలో, సేవలో మరియు సంబంధంలో నిరంతరం ధృడతతో ఉండటం ద్వారా 100% సఫలత లభిస్తుంది.
-  సహనశీలత గుణం ద్వారా నిందించేవారు కూడా మనకి దగ్గర అవుతారు. సహనశీలతలో అంత శక్తి ఉంది. కనుక నేను " సహనశీలతా దేవతను " అనే స్మృతి ఉంచుకోండి.
-  ఎవరైతే ఇప్పుడు సదా బాబా యొక్క హృదయసింహాసనంలో ఉంటారో వారు సూర్యవంశంలో రాజ్యవంశంలో జన్మ తీసుకుంటారు.
-  బ్రహ్మాబాబా ఎప్పుడు " నేను సేవాధారిని " అనే స్మృతిలో ఉండేవారు, సంతకం కూడా ఇట్లు, విశ్వ సేవాధారి అని చేసేవారు.
-  బ్రహ్మాబాబా ఏది చెప్పేవారో అది చేసేవారు. ఏది ఆలోచించేవారో అది వెంటనే చేసేవారు. తక్షణమే దానం చేసి మహాపుణ్యం సంపాదించుకున్నారు.
-  దాత స్థితి అంటే వారు ఇస్తే మేము ఇస్తాం, వారు చేస్తే మేము చేస్తాం అనేది సంకల్పంలో కూడా రాదు. నిరంతరం తెరిచి ఉన్న బండారాగా ఉంటారు.
-  యోగాన్ని జ్వాలారూపంగా చేసుకుంటే ఆ జ్వాల వెనుక ఆత్మలు స్వతహాగానే వచ్చేస్తారు ఎందుకంటే జ్వాల అంటే వారికి వెలుగు లభించడం ద్వారా మార్గం కనిపిస్తుంది.
-  బాబా విశ్వానికి తండ్రి కనుక బాబాకి విశ్వంలో అందరు కావాలి. బాబా సేవాకేంద్రంలో పిల్లలు, మాతలు, పాండవులు అందరు ఉండాలి.
-  బ్రాహ్మణాత్మలందరికీ అంతిమపరీక్ష– " నష్టోమోహ స్మృతి స్వరూప " వస్తు, వ్యక్తి, వైభవాలపై మోహాన్ని జయించి ఒకే బాబా స్మృతిలో శరీరాన్ని వదిలేయాలి.
-  సదా బాబా యొక్క హృదయసింహాసనంపై ఉండండి. దేహాభిమానం అనే మట్టిలో కాలు పెట్టకండి. సుఖం, శాంతి, సంతోషం, ఆనందమనే ఊయలలో ఊగుతూ ఉండండి.
-  బాబా విశ్వానికి తండ్రి కనుక బాబాకి విశ్వంలో అందరు కావాలి. బాబా సేవాకేంద్రంలో పిల్లలు, మాతలు, పాండవులు అందరు ఉండాలి.
-  స్వ ఉన్నతిలో మరియు సేవా ఉన్నతిలో ఒకరు ఒకటి చెప్తే రెండవవారు దానిని " అలాగే " అంటూ " ఏకత " మరియు " ధృడత " ద్వారా ముందుకి వెళ్ళాలి.
-  ఆత్మ, ఆత్మను చూస్తుంది, ఆత్మ ఆత్మతో మాట్లాడుతుంది..... ఇలా ఆత్మికదృష్టి, ఆత్మికవృత్తి తయారు చేసుకోండి. నయనాలలో బిందువుని ఇముడ్చుకోండి.
-  మూడు విషయాలను పరివర్తన చేసుకోవాలి. 1. పరచింతన 2. పరదర్శనం 3. పరమతం. ఈ మూడు విషయాలను తొలగించుకుని పరోపకారి అవ్వండి.
-  బాబా యొక్క సేవాకేంద్రాన్ని నడిపించేవారు అంటే పుణ్యఖాతాను పెంచుకునేవారు. ఎవరు వచ్చిన వారికి బాబా పరిచయం చెప్పి బాబా వారిగా చేస్తే పుణ్యం జమ అయిపోతుంది.

- ఎవరు ఎలా ఉన్నా కానీ అందరికీ గౌరవం ఇవ్వాలి మరియు స్వమానంలో ఉండాలి. వారు గౌరవం ఇస్తే నేను ఇస్తాను అనుకోకూడదు. దాత అయ్యి ఇస్తూ ఉండాలి.
- కంటిలో కనుగ్రుడ్డు ఎలా ఉంటుందో అలాగే మీ దృష్టిలో సదా ఆత్మరూపం మరియు బాబా యొక్క బిందురూపం నిండి ఉండాలి.
- బాబా సేవలో సఫలత పొందాలంటే విశేష ఆధారం – " చేయించే బాబా చేసే ఆత్మనైన నా ద్వారా చేయిస్తున్నారు " అనే స్మృతిలో ఉండాలి.
- ఈశ్వరీయ సందేశవాహకులుగా అయ్యి మీ సోదరీ, సోదరులకు ఈశ్వరీయ సందేశం ఇచ్చే సేవ చేయాలి. దీని ద్వారా మీకు చాలా ఆశీర్వాదాలు లభిస్తాయి.
- శివబాబాతో సదా కంబైండ్‌గా ఉండండి. అప్పుడు ఇక బలహీనం అవ్వరు. ఎందుకంటే శివబాబా పరంధామం నుండి వచ్చిందే పిల్లలకు సహయోగి అయ్యేటందుకు.
- ఎవరైనా దు:ఖం ఇచ్చిన సమయంలో నా బాబా, పరమాత్మ బాబా అనగానే బాబా హాజరై సహయోగి అయిపోతారు. అధికారి పిల్లలకు సహయోగం లభించకపోవటం ఉండదు.
- ఇంటిని ఆశ్రమంగా చేసుకోవాలి. ఆశ్రమం యొక్క కార్యం – " ఆశీర్వాదాలు ఇవ్వటం మరియు తీసుకోవటం " దీని ద్వారా మీ ఇల్లు ఆశ్రమం అయిపోతుంది.
- కొన్ని పరిస్థితులలో కొన్ని విషయాలు మనం సహించవలసి ఉంటుంది. కానీ ఆ సహనశక్తికి ఫలం చాలా మధురంగా ఉంటుంది.
- బాబా యొక్క సంస్కారాలు – విశ్వకళ్యాణము, శుభభావన, శుభకామన. బాబా సంస్కారాలే నా సంస్కారాలు అనుకుని ఈ సంస్కారాలను ధారణ చేయాలి.
- ఎంతగా మనస్సు ద్వారా సర్వశక్తులు ఇతరులకి ఇచ్చే మనసాసేవలో బిజీగా ఉంటారో అంతగా సమస్యల నుండి ముక్తి అవుతారు.
- బాబాపై ప్రేమ విషయంలో మాయ ఎన్ని తుఫానులు తీసుకువచ్చినా కానీ మాస్టర్ సర్వశక్తివంతులై ఆ తుఫానుని కానుకగా చేసుకోండి.
- క్రొత్త పిల్లలకు బాబా ఇచ్చే వరదానం ఏమిటంటే – చివర వచ్చినా తీవ్రపురుషార్ధం చేసి మొదటి డివిజన్‌లోకి రావచ్చు.
- బ్రహ్మాబాబా యొక్క ఒక విశేషత – బాబాకి మురళి అంటే చాలా ఇష్టం. రెండవ విశేషత – సదా సంసిద్ధంగా ఉండేవారు. సోమరితనం ఉండేది కాదు.
- శివపరమాత్మ ఇచ్చే స్నేహం నిస్వార్ధమైనది, అవినాశి, మనస్పూర్వకమైన స్నేహం మరియు సత్యమైన స్నేహం.
- జ్ఞానమనేది – బీజం, స్నేహమనేది – నీరు. జ్ఞానమనే బీజానికి పరమాత్మ స్నేహమనే నీరు లభించడం ద్వారా శివబాబా నుండి సర్వప్రాప్తులు అనే ఫలం లభిస్తుంది.

- జ్ఞానం కేవలం చెవుల ద్వారా వినటం, అర్ధం చేసుకోవటమే కాకుండా అనుభవీగా అవ్వాలి. అనుభవీమూర్తిగా అయినప్పుడు ఏ పరిస్థితి వచ్చినా చలించకుండా, స్థిరంగా ఉండగలరు.
- నేను అనే మాట మాట్లాడేటప్పుడు " నేను ఆత్మను " అనే స్మృతి రావాలి. నాది అనే మాట మాట్లాడేటప్పుడు "నా బాబా" అనే స్మృతి రావాలి.
- ఇప్పుడు అనేక రకాలైన మాయా ఆటలు జరుగుతూ ఉంటాయి కనుక ఆ మాయకు కనపడకుండా ఉండాలంటే మీరు బాబా స్నేహంలో లీనమైపోండి.
- సంగమయుగంలో మనం ఎంతగా భగవంతుని సేవలో సమయాన్ని సఫలం చేసుకుంటామో అంతగా రాబోయే సత్యయుగంలో 21 జన్మల వరకు పూర్తి రాజ్యభాగ్యాన్ని పొందుతాము.
- ఎటువంటి పరిస్థితిలోనైనా మనస్సుతో, అధికారంతో " నా బాబా " అని అంటే ఎటువంటి శక్తి అయినా మీ ముందు హాజరైపోతుంది.
- మనస్సు ద్వారా శక్తుల యొక్క బహుమతి ఇవ్వండి, నోటి ద్వారా జ్ఞానం యొక్క బహుమతి ఇవ్వండి మరియు కర్మ ద్వారా గుణాల బహుమతి ఇవ్వండి.
- ఇది కలియుగ అంతిమ సమయం కనుక తుఫానులనేవి వస్తాయి కానీ ఆ పరిస్థితి రూపి తుఫానులు మీకు కానుక ఎందుకంటే బాబా యొక్క వరదానిహస్తం మీ తలపై ఉంది.
- అకస్మాత్తుగా చాలా పరిస్థితులు రానున్నాయి అని బాబా ముందుగానే సైగ చేస్తున్నారు. ఇక శివబాబా మాకు చెప్పలేదు అని నిందించవద్దు.
- శివబాబాని బంధించే త్రాడు – " హృదయపూర్వకమైన ప్రేమ " బాబాని ప్రేమ అనే త్రాడుతో మరలా కదలకుండా ఉండేలా బంధించేయండి.
- ఎటువంటి విషయాలు వచ్చినా ఉత్సాహ, ఉల్లాసాలు తక్కువ అవ్వకూడదు. ఆ వచ్చిన విషయాలు వెళ్ళిపోతాయి కానీ సంతోషం పోకూడదు. ఉత్సాహంతో ఎగురుతూ ఉండాలి.
- బాప్‌దాదా ప్రతీ ఒక్కరినీ చూసినప్పుడు మస్తకంలో మెరిసే మణిని చూస్తారు. 1. ప్రతి ఒక్కరి మెరిసే మణిని అంటే శ్రేష్ట ఆత్మని చూస్తారు. 2. ప్రతి ఒక్కరి భాగ్యం యొక్క శ్రేష్టరేఖ చూస్తారు.
- శివబాబా 3 మాటలను స్మృతి ఇప్పిస్తున్నారు – 1. అకస్మాత్తుగా ఏదైనా జరగవచ్చు 2. ఎవరెడీగా ఉండాలి 3. చాలాకాలం యొక్క అభ్యాసం ఉండాలి.
- ఏదైనా పొరపాటు చేస్తే అది పశ్చాత్తాప మనస్సుతో బాబాకి చెప్పి సమాప్తి చేసుకోండి అప్పుడు క్షమించబడతారు. పైపైకి చెప్పటం వలన కాదు.
- బాబా పిల్లలైన మనం పవిత్రకర్మ చేయాలి. పవిత్రకర్మ అంటే ప్రతి ఆత్మకి సుఖం ఇవ్వాలి, సుఖం తీసుకోవాలి. దు:ఖం ఇవ్వకూడదు, దు:ఖం తీసుకోకూడదు.
- భగవంతుని సేవను నిస్వార్ధంగా మరియు బేహద్ భావనతో అంటే అనంతమైన విశ్వానికి కళ్యాణం జరగాలనే శుభభావనతో చేస్తే అది పుణ్యఖాతాగా జమ అవుతుంది.

- విదేశీయులు నలువైపుల సేవ చేసి బాబా పిల్లలను వెతికి తీసి అదృష్టం యొక్క చిత్రాన్ని తయారుచేసారు. కనుకనే బాబా యొక్క విశ్వకళ్యాణకారి కర్తవ్యం ప్రసిద్ధం అయ్యింది.
- ఇప్పుడు అకస్మాత్తుగా ఏదైనా జరగవచ్చు కనుక బాబా సందేశం ఇవ్వటంలో అయినా స్వ ఉన్నతి చేసుకోవటంలో అయినా "ఇప్పుడే" అనండి. ఎప్పుడో అనవద్దు.
- శివబాబా మనందరికీ క్రొత్త ప్రపంచాన్ని బహుమతిగా ఇస్తున్నారు. ఆ ప్రపంచంలో ఏ అప్రాప్తి ఉండదు. ఇటువంటి బహుమతిని ఎవరు ఇవ్వలేరు.
- మాతలు వంట చేసే సమయంలో కూడా బాబా ఇచ్చిన స్వమానాలలో ఏదోక స్వమానాన్ని స్మృతి చేసుకుంటూ వంట తయారు చేయండి.
- జ్ఞానం, యోగం, ధారణ, సేవ 4 సబ్జక్టులలో అనుభవీ స్వరూపులుగా అవ్వాలి. అనుభవీ స్వరూపులను ఏ మాయా కదపలేదు.
- శివునిపై జిల్లేడు పూలు వేస్తారు కదా అలాగే శివరాత్రికి శివబాబాకి క్రోధమనే జిల్లేడుపూవుని అర్పణ చేయండి.
- ఒక్కసారి మనస్సుతో, సత్యమైన హృదయంతో మిమ్మల్ని మీరు బాబా బిడ్డగా నిశ్చయం చేసుకున్న ఆ సెకను యొక్క మహిమ మరియు ప్రాప్తి చాలా గొప్పది.
- నిరంతర సేవాధారిగా అవ్వాలి. నిద్రపోతున్నా కానీ సేవ చేయాలి. నిద్రపోతున్నప్పుడు కూడా ఎవరైనా మిమ్మల్ని చూస్తే శాంతి, ఆనందం యొక్క తరంగాలు అనుభవం అవ్వాలి.
- ఎంతెంతగా స్థితిలో, కర్తవ్యంలో, గుణాలలో బాబా సమానంగా అంటే సంపన్నంగా ఉంటారో అంత బాబాకి సమీపాత్మగా అవుతారు.
- విశ్వకళ్యాణకారి ఆత్మల ప్రతి సంకల్పం ప్రతి ఆత్మ పట్ల, ప్రకృతి పట్ల శుభభావనతో ఉంటుంది.
- సదా సంతోషం అంటే దు:ఖం ఉత్పన్నం చేసే వాతావరణంలోనైనా, నీరస వాతావరణంలో అయినా, అప్రాప్తి అనుభవం చేసే వాతావరణంలో అయినా ఎల్లప్పుడు సంతోషంగా ఉండాలి.
- అష్టరత్నాలలోకి రావాలంటే ప్రతి సమయం అష్టశక్తులు సమానంగా ఉండాలి. రెండు,నాలుగు శక్తులు ఉండి ఏ ఒక్క శక్తి లోపంగా ఉన్నా అష్టరత్నాలలోకి రాలేరు.
- శుభభావన పుణ్యఖాతాను పెంచుతుంది, వ్యర్థభావన ఈర్ష్య, అసూయ యొక్క భావన పాపఖాతాను పెంచుతుంది. పుణ్యంతో పాటు పాపానికి కూడా 100 రెట్లు శిక్ష ఉంటుంది.
- ఎవరి అవగుణాలు ఒకరి ముందు ఒకరు వర్ణన చేయకూడదు ఎందుకంటే అవగుణాలు వర్ణన చేయటం అంటే రోగం యొక్క కీటాణువులను వ్యాపింపచేయటం.
- ఎవరైనా పొరపాటు చేస్తున్నా కానీ మనం మాత్రం సరిగ్గా ఉండాలి. వారి సాంగత్యం యొక్క ప్రభావంలోకి రాకూడదు.

- జగదంబ సరస్వతి యొక్క విశేషత – యజమాని ఆజ్ఞానుసారం నేను నడుస్తున్నాను అని అనుకునేవారు అందువలనే మొదటి నెంబర్ తీసుకున్నారు.
- ఎవరైనా స్నేహితులు ఉంటే వారు తమ స్నేహితులకు ఏది ఇష్టమో అదే చేస్తారు అలాగే మీరు కూడా బాబాకి స్నేహిగా కావాలంటే బాబాకి ఏది ఇష్టమో అదే చేయాలి.
- శారీరకంగా భోజనం కోసం ఎలాగైతే ఆకలి ఉంటుందో అలాగే మనస్సుకి ఆకలి – పేరు, గౌరవం, సాధనాలు, సౌకర్యాలు కావాలనుకోవటం.
- సత్యతా శక్తి యొక్క అధికారం ఉన్నవారు నిరహంకారిగా ఉంటారు. అధికారిగా కూడా ఉంటారు, నషా కూడా ఉంటుంది మరియు నిరంహకారి కూడా ఉంటారు.
- స్నేహమనేది మొదట సహయోగిగా చేస్తుంది. సహయోగి అవుతూ ఉంటే స్వతహాగానే సమయానికి సహజయోగిగా అయిపోతారు.
- బాబా అనే మాటయే దిల్‌ఖుష్ (మనస్సుని సంతోషం చేసే)మిఠాయి. ఈ మిఠాయి అయితే సదా తింటూ ఉంటారు, ఇది సహజమైన మిఠాయి, తయారు చేయటంలో కూడా కష్టం ఉండదు.
- మనస్పూర్వకమైన స్నేహంలో లెక్కలఖాతా ఉండదు. మనస్ఫూర్వక స్నేహం వెనుకటి లెక్కలఖాతాను పూర్తి చేస్తుంది.
- మననశక్తిని పెంచుకునేటందుకు అవ్యక్తమురళీలో ఏదొక విశేష వాక్యాన్ని రోజూ బుద్ధిలో స్మరణ చేయండి.
- సహనశీలశక్తి ఉన్నవారు ఏమిటి ఇలా కూడా జరుగుతుందా! అని ఎప్పుడూ భయపడరు. సదా సంపన్నంగా ఉన్న కారణంగా జ్ఞానం యొక్క, స్మృతి యొక్క లోతులకి వెళ్తారు.
- జీవిస్తూ చనిపోవటం అంటే పాత సంస్కారాలతో చనిపోవటం. పాతసంస్కారం, పాత ప్రపంచం యొక్క ఆకర్షణతో చనిపోవాలి.
- ఎటువంటి సమయమో అలా స్వయాన్ని సర్దుకోండి. ఈ అభ్యాసం మున్ముందు మీకు చాలా ఉపయోగపడుతుంది. ఎందుకంటే పరిస్థితులు ఎప్పుడు ఒకేవిధంగా ఉండవు.
- సేవకి వెళ్ళాము కనుక స్థితి కొద్దిగా బలహీనం అయ్యింది కనుక ఇప్పుడు యోగంలోనే కూర్చుంటాము, సేవ చేయము అని కూడా అనకూడదు. యోగం మరియు సేవ కలిసి ఉండాలి.
- ఎంత సహించవలసి వచ్చినా, పరివర్తన చేసుకోవలసి వచ్చినా కానీ ప్రతిజ్ఞను వదలకండి.దీనినే ధృడ సంకల్పం అంటారు.
- బ్రహ్మాబాబాకి ఏది ఇష్టం? ఏ బహుమతి బాబాకి ఇష్టం అనిపిస్తుంది? నడుస్తూ, తిరుగుతూ ఫరిస్తా స్వరూపంగా ఉండటమే బాబాకి ఇష్టమైన బహుమతి. అందువలన ఫరిస్తాగా అవ్వండి.
- బాప్‌దాదా ద్వారా చాలా ప్రాప్తులు లభించాయి వాటిని వర్ణన చేస్తే చాలా ఉంటాయి. అంత పెద్ద జాబితాను ఒక్క మాటలో చెప్పాలంటే " బ్రాహ్మణుల ఖజానాలో అప్రాప్తి వస్తువు ఏదీ లేదు "

- ఎవరైనా మీకు శాపం ఇచ్చినప్పుడు ఆ శాపం యొక్క ప్రభావం మీపై పడినా కానీ ఇంకా పది రెట్లు ఆ ఆత్మకి ఆశీర్వాదాలు ఇచ్చి ఆ శాపం యొక్క ప్రభావాన్ని తొలగించుకోవాలి.
- బాబా సమానంగా అవ్వాలంటే ఒక సూక్తి జ్ఞాపకం ఉంచుకోండి – " దు:ఖం తీసుకోకూడదు, దు:ఖం ఇవ్వకూడదు ".
- శివబాబా పిల్లలైన మీరు ప్రతి ఒక్కరు విశేషాత్మలే. ఎందుకంటే గుప్తరూపంలో వచ్చిన బాబాని గ్రహించారు, నా బాబా అన్నారు అంటే విశ్వంలో ఆత్మలందరి కంటే విశేషాత్మలు.
- ఎవరైతే భగవంతుడు తెలియచేసే శ్రీమతాన్ని ప్రతి అడుగులో ఆచరణలోకి తీసుకువస్తారో వారికి ప్రతి పనిలో భగవంతుడు హాజరై సహయోగి అవుతారు.
- గ్రామ, గ్రామంలో ఉన్న చిన్న సేవాకేంద్రం యొక్క వాతావరణం అయినా, పెద్ద సేవాకేంద్రం యొక్క వాతావరణం అయినా స్నేహం, శక్తితో నిండిన చైతన్య మందిరంలా ఉండాలి.
- శివబాబా కళ్యాణకారి మరియు మీది కళ్యాణకారి జీవితం కనుక ప్రతి విషయంలో కళ్యాణం నిండి ఉంటుంది కనుక ఎటువంటి విషయాలు వచ్చినా మీ నిశ్చయమనే పునాదిని కదుపుకోవద్దు.
- శివబాబా అంతిమ సమయం యొక్క తారీఖు చెప్పరు ఎందుకంటే ఆ సమయంలో మీరు ఆత్మాభిమాని అవ్వడానికి బదులు తారీఖుఅభిమానిగా అయిపోతారు.
- పాత ప్రపంచంలో ఉన్న కారణంగా ఇటుకలతో కట్టిన ఇంటిని మీరు ఇచ్చారు దానికి ఫలితంగా బాబా సింహాసనం ఇచ్చారు; ఆ సింహాసనంలో సదా నిశ్చింతాచక్రవర్తిగా కూర్చుంటారు.
- ఎవరు మీ దగ్గరికి వచ్చినా మాస్టర్ సుఖదాత అయిన మీ ద్వారా ప్రతి అడుగులో సుఖాన్ని అనుభవం చేస్కోవాలి. దానినే దివ్యత లేదా అలౌకికత అని అంటారు.
- స్వచ్ఛమైన బుద్ధి అంటే సేవ చేస్తున్నప్పుడు నిమిత్తభావం మరియు నిర్మాన భావం తప్ప మరే ఇతర విషయం బుద్ధిని టచ్ చేయకూడదు.
- మీ మనస్సులో ఏ ఆత్మ పట్ల అయినా వ్యర్థ, అశుద్ధ తరంగాలు ఉంటే మీరు విశ్వపరివర్తన చేయలేరు.
- భక్తిలో మేకను బలి ఇస్తారు అంటే మేక మే, మే అంటుంది. మై, మై అంటే ' నేను ' ' నేను ' అనే దానిని భగవంతుని అర్పణ చేయాలి. దానికి గుర్తుగా స్థూలంగా మేకను బలి ఇస్తారు.
- విజ్ఞానసాధనాలు బేహద్‌సేవ చేయటంలో మీకు చాలా సహాయం ఇస్తాయి మరియు సహజంగా సేవ చేస్తాయి. ఈ సైన్స్ యొక్క తీవ్రత కూడా మీ యొక్క స్థాపనతో సంబంధం ఉంది.
- ఎటువంటి పరిస్థితిలోనైనా ఒక్క సెకనులో బిందువు పెట్టాలి. దీని కొరకు మనస్సుని మనసాసేవలో బిజీగా చేసుకోండి. ఖాళీగా ఉంచకండి. అప్పుడిక బిందువు పెట్టే అవసరమే ఉండదు.
- భక్తిలో మేకను బలి ఇస్తారు అంటే మేక మే, మే అంటుంది. మై, మై అంటే ' నేను ' ' నేను ' అనే దానిని భగవంతుని అర్పణ చేయాలి. దానికి గుర్తుగా స్థూలంగా మేకను బలి ఇస్తారు.

# 3

# మూడు మాటల్లో శివపరమాత్మ మహావాక్యాలు

- ఈ మాయ లేదా ప్రకృతి ఇది కూడా ఒక ఆట. ఈ ఆటని సదా సాక్షిస్థితిలో, సదా సంతుష్టతా స్వరూపంలో చూస్తూ ఉండండి. నేను సంతుష్టమణిని, సంతోష ఆత్మను - అని మీ గౌరవంలో ఉంటూ చూడండి.
- నిర్మాణంగా అవ్వటమే స్వమానం మరియు సర్వుల ద్వారా గౌరవం పొందడానికి సహజ సాధనం. నిర్మాణంగా అవ్వటం అంటే వంగటం కాదు కానీ మీ విశేషత మరియు ప్రేమతో సర్వులని వంగింప చేయటం.
- జ్ఞానం అంటే పాయింట్‌ని రిపీట్ చేయటం లేదా బుద్ధిలో పెట్టుకోవటం కాదు. జ్ఞానం అంటే తెలివి. త్రికాలదర్శిగా అయ్యే తెలివి, సత్యా అసత్యాల తెలివి, సమయానుసారం కర్మ చేసే తెలివి - దీనినే జ్ఞానం అంటారు.
- పరిశీలించడం, నిర్ణయించడం మరియు గ్రహించడం అంటే ధారణ చేయడం ఈ మూడు శక్తుల యొక్క విశేషత హంసకు ఉంటుంది దీని కారణంగానే సంగమయుగి సరస్వతి మాతకు వాహనంగా హంసను చూపించారు.
- సంతుష్టతకు గుర్తు - మనస్సుతో స్వయం కూడా తేలికగా మరియు సంతోషంగా ఉంటారు మరియు ఇతరులు కూడా సంతోష పడతారు. అసంతుష్టతకు గుర్తు - స్వయం కూడా మనస్సుతో బరువుగా ఉంటారు.
- ఎలా అయితే శరీరం యొక్క నరనరంలో రక్తం ఎలా అయితే ఉంటుందో అదేవిధంగా ఆత్మలో అడుగడుగు స్మృతి ఇమిడి ఉండాలి దీనినే మనస్ఫూర్వకమైన స్నేహ సంపన్న నిరంతర స్మృతి అని అంటారు.
- సేవలో తనువు-మనస్సు-ధనాలను ఉపయోగించే అవకాశం ఇతరులకు ఇవ్వండి. వారు తనువు ఉపయోగించినా, మనస్సు ఉపయోగించినా, ధనాన్ని ఉపయోగించినా కానీ ఏదైనా ఉపయోగించినప్పుడే సత్యయుగీ ప్రజల్లోకి వస్తారు.
- ఎవరో ఒక ఆత్మ యొక్క నడవడిక లేక సంస్కారం, చరిత్ర మీ పట్ల లేక ఇతరుల పట్ల మీ మనస్సుకి ఇష్టం లేనట్లుగా ఉంటే ప్రేమ యొక్క శాతం తక్కువ అయిపోతుంది. కానీ శ్రేష్ఠఆత్మ యొక్క భావంతో కూడిన ఆత్మిక ప్రేమలో శాతం ఉండదు.

- ఏ ఆత్మ యొక్క ఏ విషయమైనా మీకు నచ్చకపోతేనే ప్రేమలో శాతం వస్తుంది; అటువంటి సమయంలో బుద్ధిలో ఏమి ఉంచుకోవాలంటే ఈ ఆత్మని బాబా ఇష్టపడ్డారు అంటే తప్పకుండా ఏదోక విశేషత ఉంటుంది.
- నా కుటుంబం, నా సెంటర్ అనకూడదు. కుటుంబంలో ఉంటున్నా నిమిత్తులు, బాబా శ్రీమతానుసారం నిమిత్తమయ్యారు, మరియు సెంటర్‌లో ఉంటున్నా కానీ అది బాబా సెంటర్, నాది కాదు. అనుకోవాలి.
- మీతో మీరు, ఇతరులతో, సేవతో నిరాశ అవ్వకండి, మనస్సుని బలహీనం చేసుకోకండి, విశాల హృదయులు అవ్వండి, సదా పెద్ద హృదయం పెట్టుకోండి. ఏ బలహీన సంస్కారాన్ని ధారణ చేయకండి.
- విశాలహృదయం ఉన్న వారికి ప్రతి కార్యంలో తనువు,మనస్సు, ధనం, సంబంధంలో సఫలత అన్నింటిలో వృద్ధి ఉంటుంది. చిన్న హృదయం ఉన్నవారికి శ్రమ ఎక్కువ, సఫలత తక్కువ ఉంటుంది.
- ధ్యాసను ఒత్తిడిలోకి మార్చుకోకూడదు. కొన్నిసార్లు ధ్యాసను ఒత్తిడిగా చేసేసుకుంటున్నారు ఇలా చేయకూడదు. సహజ మరియు స్వతహా ధ్యాస ఉండాలి. డబల్ లైట్ స్థితిలో సహజ ధ్యాస ఉండనే ఉంటుంది.
- సర్వశక్తులను, సర్వగుణాలను లేదా జ్ఞానాన్ని స్వయం పట్ల లేదా సర్వుల పట్ల కార్యంలో ఉపయోగించకపోతే దానిని కూడా వ్యర్ధం అని అంటారు. దాత అయితే ఇచ్చారు కానీ తీసుకునేవారు ధారణ చేయలేదు అంటే వ్యర్ధం అయిపోయినట్లే కదా!
- తపస్సు అంటే మనస్సు, బుద్ధిని ఏకాగ్రం చేయటం, తపస్సు అంటే ఏకాంత ప్రియులుగా ఉండటం, తపస్సు అంటే స్థితిని ఏకీరసంగా ఉంచుకోవటం, తపస్సు అంటే ప్రాప్తించిన సర్వ ఖజానాలను వ్యర్ధం నుండి రక్షించుకోవటం.
- ఎప్పుడైనా ఎవరైనా అబద్దం చెప్తుంటే చాలా కోపం వస్తుంది అంటున్నారు. వారు అసత్యం మాట్లాడారు సరే, వారిది తప్పు, మీరు కోప్పడుతున్నారు అది ఒప్పా? తప్పు కదా! కనుక మనం ఆవేశంలోకి, కోపంలోకి రాకూడదు.
- ఏ కర్మ అయినా కానీ త్రికాలదర్శిస్థితిలో స్థితులై చేయండి. వీరు ఇలా చేసారు కనుకనే చెప్పాను అని కేవలం వర్తమానాన్నే చూడకండి దాని యొక్క భవిష్య పరిణామం ఏవిధంగా ఉంటుందో కూడా చూడండి.
- జ్ఞానయుక్తం కాని దయ అప్పుడప్పుడు నష్టం చేస్తుంది. జ్ఞానయుక్తమైన దయతో పాటు ఆత్మీయత యొక్క సారం కూడా ఉండాలి కేవలం దయ ఒక్కటే కాదు. దయ మరియు ఆత్మీయత రెండింటి సమానత ఉండాలి.

-  ఎన్ని సెంటర్స్ తెరిస్తే లేక ఎంత ఎక్కువ సేవ చేస్తే అంత పెద్ద రాజుగా అవుతాము అని అనుకోకండి. దీనితో స్వర్గం యొక్క బహుమతి లభించదు. సేవ కూడా చేయాలి, సెంటర్స్ తెరవాలి కానీ హద్దు యొక్క గుర్తులు ఉండకూడదు.
-  సదా ప్రతి ఆత్మ పట్ల కళ్యాణభావన ఉండాలి. వారు మీ స్థితిని కదిలించడానికి ప్రయత్నించినా కానీ ఆకళ్యాణం చేసేవారిపై కూడా కళ్యాణభావన, కళ్యాణదృష్టి, కళ్యాణవృత్తి మరియు కళ్యాణమయి కృతి ఉండాలి; అటువంటి వారినే కళ్యాణకారి ఆత్మ అంటారు.
-  సత్యమైన మరియు ఉన్నతమైన ప్రేమకు గుర్తు – వారు ఎంత ప్రియంగా ఉంటారో అంత అతీతంగా కూడా ఉంటారు. అందువలన వారు స్వయం ఎగ్రస్టా తగుల్పాటులోకి రారు, ఇతరులు వారి తగుల్పాటులోకి రారు. దీనినే సత్యమైన ప్రేమ, సంపూర్ణప్రేమ అంటారు.
-  బలి అవ్వటం అంటే మహాబలవంతులుగా అవ్వటం. వేటిని బలి ఇస్తున్నారు? బలహీనతలను బలి చేస్తున్నారు. బలహీనతలను బలి ఇచ్చేస్తే ఏవిధంగా అయిపోతారు? మహాబలవంతులు అయిపోతారు. అన్నింటికంటే పెద్ద బలహీనత – దేహాభిమానం.
-  మీలో సత్యతాశక్తి ఉంటే సభ్యతను ఎప్పుడూ వదలరు. సత్యతను రుజువు చేయండి కానీ సభ్యతాపూర్వకంగా. సభ్యతను వదిలేసి అసభ్యతలోకి వచ్చి సత్యాన్ని రుజువు చేయాలనుకుంటే ఆ సత్యం రుజువు అవ్వదు.
-  అసత్యం మరియు సత్యానికి ఉన్న విశేష తేడా ఏమిటి? అసత్యం యొక్క విజయం అల్పకాలికంగా ఉంటుంది ఎందుకంటే అసత్య రాజ్యమే అల్పకాలికమైనది. కానీ సత్యత యొక్క ఓటమి అల్పకాలికం మరియు గెలుపు సదాకాలికం.
-  కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు – "అసత్య బలం ద్వారా అసత్య రాజ్యంలో విజయం యొక్క సంతోషం లేదా మజా ఈ సమయంలోనే పొందాలి, భవిష్యత్తు ఎవరు చూసారు, మనమూ మర్చిపోతాము, అందరు మర్చిపోతారు" అని. కానీ ఇది అసత్య నిర్ణయం.
-  మీకు ఒక జన్మలోనే జన్మజన్మలకు శ్రేష్టపదవి పొందటం పరమాత్మ యొక్క గ్యారంటీ ఉంది. కానీ వారి చదువు అయితే ఒక్క జన్మలో చదువుకుంటే ఆ జన్మలో కూడా పదవి పొందుతాము అనే గ్యారంటీ లేదు.
-  గులాబీపుష్పం చెడువాసనతో ఉన్న ఎరువు ద్వారా కూడా సువాసన ధారణ చేసి సువాసన కలిగిన గులాబిపుష్పంగా అవుతుంది. శ్రేష్టాత్మలైన మీరు అశుభ, వ్యర్థ, సాధారణ భావన మరియు భావాన్ని శ్రేష్టతలోకి మార్చుకోలేరా!
-  ఎక్కడ సదా వెలుగు ఉంటుందో అక్కడ అంధకారం అనే ప్రశ్నే ఉండదు, అంధకారం ఉండనే ఉండదు. సంపూర్ణ పవిత్రత అనగా వెలుగు. అంధకారం తొలగించే ఆత్మలకు అంధకారం ఉండదు.

- సమస్య ఏదీ లేనప్పుడు ప్రతిజ్ఞను బాగా ఉంచుకోవటం, ఏదైనా సమస్య వస్తే ఆ సమస్య శక్తిశాలి అయిపోయి ప్రతిజ్ఞ బలహీనం అయిపోకూడదు. దీనిని ప్రతిజ్ఞ అని అనరు. మాట అంటే మాటే. ఇలా మనస్సుతో ప్రతిజ్ఞ చేయాలి, నోటి ద్వారా కాదు.
- నా సంస్కారాలు విశేషమైనవి, బుద్ధి విశేషమైనది, నాలో విశేష గుణాలు ఉన్నాయి, విశేష కళలు, విశేష శక్తులు ఉన్నాయి అని వాటి యొక్క అభిమానం అంటే అహంకారం, నషా, గర్వం ఉండటం సూక్ష్మ దేహాభిమానం.
- యోగంలో కూడా కూర్చుంటున్నారు, కూర్చోవటం అయితే అందరు చాలా ఆసక్తిగా కూర్చుంటున్నారు కానీ ఎంత సమయం ఏ స్థితిలో స్థితులవ్వాలో, అంత సమయం స్థితి ఏకాగ్రంగా ఉండాలి; ఇప్పుడిది అవసరం.
- మాయ ఎంత వికారరూపంతో, సూక్ష్మరూపంలో ఎదుర్కున్నా సెకనులో స్నేహసాగరంలో ఇమిడిపోండి అప్పుడు ఎదుర్కునే మాయాశక్తి కూడా సమాప్తి అయిపోతుంది. మీ ఇముడ్చుకునేశక్తి ఛూ మంత్రంగా కాదు కానీ శివమంత్రం అయిపోతుంది.
- మధురమైన బాబా! ప్రియమైన బాబా! అని కొద్ది సమయం స్మృతిలో ఉంటున్నారు అంటే మునకలు వేసి మరలా తిరిగి వచ్చేస్తున్నారు అప్పుడు మాయా దృష్టి పడుతుంది. లీనం అయిపోతే మాయా దృష్టి నుండి దూరం అవుతారు.
- విషయాలను చూడకండి, ఇతరులను చూడకండి, ఇతరుల వ్యర్థాన్ని వినకండి. సంకల్పం, మాట, కర్మ అన్నింటిలో అలౌకికత, దివ్యత యొక్క మెరుపు ఉండాలి. అటువంటి వారినే అర్జునులు అనగా అలౌకిక జనులు అని అంటారు.
- ఏదోక విషయంలో ఇది సరైనది కాదు, దీని ద్వారా నష్టం అని అర్థం చేసుకుంటున్నారు కూడా, ఆలోచిస్తున్నారు కూడా అయినా కానీ ఆ ప్రవాహంలో కొట్టుకుపోతున్నారు, ఎందువలన? దానికి కారణం ఏమిటి? పరివర్తనాశక్తి యొక్క లోపం.
- ఏ మాటలో ఆత్మిక భావం మరియు శుభభావన ఉండదో ఆ మాట వ్యర్థఖాతాలో జమ అవుతుంది. సమర్థమాట అంటే – ఆ మాటలలో ఏ ఆత్మకి అయినా ప్రాప్తి యొక్క భావం లేదా సారం ఉండాలి.
- ఇప్పుడు మధువనం వచ్చే పదివేల మందికి టెంట్ అయినా లభిస్తుంది కదా? చివరిలో అయితే ఈ సాధనాలు అన్నీ సమాప్తం అయిపోతాయి. ఆబూలో ఉన్న పర్వతాలన్నింటినీ నిద్రపోయే స్థానాలుగా అయిపోతాయి.
- సేవ యొక్క మంచి సంకల్పాలు నిద్రపోనివ్వవు. శుద్ధసంకల్పాల ద్వారా నిద్ర తక్కువ అయిన దాని యొక్క ప్రభావం కూడా పడదు. మామూలుగా అయితే నిద్ర తక్కువ అయితే బలహీనత వస్తుంది.

-  ఒకవైపు నేను మాస్టర్ సర్వశక్తివాన్‌ని,విశ్వకళ్యాణకారిని అని ఆలోచిస్తున్నారు మరలా రెండవ వైపు చిన్న పరిస్థితులపై కూడా విజయం పొందలేకపోతున్నారు. మాస్టర్ సర్వశక్తివంతులే కానీ ఈ పరిస్థితి ఇంత పెద్దది, ఈ విషయం ఇలాంటిది అంటున్నారంటే మీపై మీకు నిశ్చయం లేనట్లే.
-  ఆఫీస్‌కి వెళ్ళినప్పుడు, వ్యాపారంలోకి వెళ్ళినపుడు, నౌకర్లు ఎలా ఉన్నా, వాయుమండలం ఎలా ఉన్నా కానీ వ్యర్థంతో నిశ్చింతా చక్రవర్తిగా ఉండాలి. సమర్థంలో నిశ్చింతగా కాకూడదు. వ్యర్థంతో నిశ్చింతా చక్రవర్తిగా కావాలి.
-  బ్రహ్మాబాబా యొక్క మొదటి అడుగు – ఆజ్ఞాకారి మరియు రెండవ అడుగు – సర్వస్వత్యాగి. మొదట ఆజ్ఞాకారిగా అయిన కారణంగా ఆశీర్వాదాలు లభించాయి, ఆ ఆశీర్వాదాల ఆధారంతో సర్వస్వత్యాగిగా అయ్యారు.
-  ఏదైనా సహించారు అంటే సహనాన్ని శక్తి అని అంటారు కదా! కనుక సహనం అంటే కేవలం సహించటం కాదు, సహించటం అంటే శక్తిని ధారణ చేయటం. అందువలన సహనశక్తి అంటారు. సహించటం అంటే శక్తి రూపం యొక్క ప్రత్యక్ష రూపాన్ని చూపించడం.
-  మీరు ఏదైనా విషయంలో సహించారు అంటే బాబా యొక్క ఆజ్ఞాకారిగా అయ్యేటందుకు సహించారు, ఇతరుల కోసం సహించలేదు. బాబా యొక్క ఆజ్ఞను పాటించారు కనుక ఆశీర్వాదాలు లభిస్తాయి.
-  మీరు ఇప్పుడు రెండు ఫైల్స్ సమాప్తి చేసుకోవాలి. 1.కారణాల యొక్క ఫైల్ 2. ఏడుపు యొక్క ఫైల్. ఆవేశంలోకి రావటం కూడా ఏడవటమే. ఆవేశంలోకి రావటమనేది మనస్సు యొక్క ఏడుపు. మేము ఎక్కువ ఏడవలేదు కదా అని అనుకుంటారు కానీ మనస్సుతో చాలా ఏడుస్తున్నారు.
-  ఉత్సాహ, ఉల్లాసాలు ఎందుకు తక్కువ అవుతున్నాయి? బాప్‌దాదా సదా ఓహో,ఓహో అనండి అంటే ఎందుకు, ఎందుకు అంటున్నారు. ఒకవేళ ఏ పరిస్థితిలో అయినా ఎందుకు అనే మాట వస్తే ఉత్సాహ,ఉల్లాసాల యొక్క ప్రెషర్ తక్కువ అయిపోతుంది.
-  జీవించాలంటే మజాగా జీవించాలి, ఆలోచిస్తూ, ఆలోచిస్తూ జీవిస్తే దానిని జీవితం అనరు. ఇతరులకు రాజయోగం అంటే జీవించే కళ అని చెప్తారు కదా! మీరందరు రాజయోగి జీవితం కలిగినవారు.
-  ఏదైనా విషయం తప్పు అయితే దానిని నాట్ చేయండి అంటే చేయకండి. ఆలోచించకూడదు, చేయకూడదు, మాట్లాడకూడదు మరియు జరిగిన దానికి డాట్ అంటే బిందువు పెట్టేయండి అప్పుడది నాట్ అయిపోతుంది.
-  ఇక్కడి చాలా సమయం యొక్క అభ్యాసమే అక్కడ చాలా సమయం యొక్క రాజ్యాభాగ్యాన్ని పొందేలా చేస్తుంది. ఒకవేళ అల్పకాలికంగా అభ్యాసం ఉంటే ప్రాప్తి కూడా అల్పకాలికంగానే ఉంటుంది.

-  సేవ నేను చేస్తున్నాను పేరు ఇంకొకరికి వస్తుంది ఇలా హద్దులోని పేరు వెనుక వెళ్ళకండి. బాబా హృదయంలో సదా మీ పేరు శ్రేష్ఠంగానే ఉంటుంది. బాబా హృదయంలో ఉన్నప్పుడు ఇక ఏ సేవలోనైనా, కార్యక్రమంలోనైనా, ఏవిషయంలోనైనా మీ పేరు లేకపోయినా పర్వాలేదు.
-  నేను ఫలానా దేశంలోని వాడిని, నేను ఫలానా జోన్ ఇలా హద్దుగా భావిస్తే హద్దు ఉంటుంది. వీరు ఫలానా జోన్, ఫలానా స్థానం అని కేవలం గుర్తు కోసం నిమిత్తమాత్రంగా అంటారు అంతే. కానీ మిమ్మల్ని మీరు బేహద్‌గా భావించాలి.
-  బాబా పిల్లలపై దయాహృదయులుగా అయ్యి మాయ నుండి ఏదోకరకంగా వేరుచేస్తున్నారు. మాయ మూర్ఛితంగా చేస్తుంది. బాబా మరలా మీరు నా వారు అంటూ తెలివిలోకి తీసుకువస్తున్నారు. మూసుకుపోయిన నేత్రాన్ని స్మృతి యొక్క గారడీతో తెరుస్తున్నారు.
-  ఎప్పుడు కూడా వ్యర్థ విషయాలు వర్ణన చేసుకుంటూ, చేసుకుంటూ నిద్రపోకూడదు. ఇది సోమరితనం. ఇది బాబా యొక్క ఆజ్ఞని ఉల్లంఘించటం. ఎవరైతే సోమరితనంగా నిద్రపోతారో వారు అమృతవేళ కూడా సోమరితనంగానే ఉంటారు.
-  నాకు పేరు వస్తుంది, పత్రికలలో నా ఫోటో వేస్తారు, నా ఫోటో టి.వి.లో వస్తుంది, బ్రాహ్మణ పరివారంలో పేరు వస్తుంది, అక్కయ్య నన్ను ముందు పెడతారు, అడుగుతారు....ఈ భావాలన్నీ స్వార్ధసేవ యొక్క భావాలు.
-  మీరు సత్యమైన సేవాధారులు మీకు ఏ సేవా లభించలేదు అనుకోండి బాప్‌దాదా చెప్తున్నారు, మీ ముఖం ద్వారా, నడవడిక ద్వారా సేవ చేయండి. మీ ముఖం బాప్‌దాదా యొక్క సాక్షాత్కారం చేయించాలి. మీ నడవడిక, మీ ముఖం బాబా స్మృతిని ఇప్పించాలి. ఈ సేవ నెంబర్‌వన్ సేవ.
-  ఇంకా ఏ సీట్స్ నిర్ణయించబడలేదు. బ్రహ్మాబాబా, మరియు జగదంబ సరస్వతి యొక్క సీట్లు తప్ప మిగిలిన అన్ని సీట్లు ఖాళీయే. ఎవరైనా తీసుకోవచ్చు. ఒక సంవత్సరం నుండి జ్ఞానం తెలుసుకున్నవారైనా తీసుకోవచ్చు.
-  అంతిమ నెంబర్‌లో–వీరు ఇన్ని ఉపన్యాసాలు చెప్పారు లేదా వీరు ఇంతమంది విద్యార్థులను, ఇన్ని సెంటర్స్‌ని తయారుచేశారు అని చూడరు కానీ ఎంతమందిని యోగ్యంగా తయారుచేశారు? అనేది చూస్తారు.
-  ఈరోజు మనస్సు అంటే స్వయం యొక్క సంకల్ప శక్తిలో విశేషంగా ఏ విశేషతను తీసుకువచ్చాను? మరియు ఇతరాత్మల కొరకు మనసాసేవ అంటే శుభభావన, శుభకామన యొక్క విధి ద్వారా ఎంత వృద్ధిని పొందాను? అనేది ప్రతి రోజు పరిశీలన చేసుకుంటూ ఉండండి.
-  ఏదైనా కర్మలఖాతా వచ్చినా కానీ మనస్సుని చంచలం చేసుకోకండి. స్థితిని పైకి, క్రిందికి చేసుకోకండి. అది వచ్చింది, వెంటనే దూరం నుండే సమాప్తి చేసేయండి. యుద్ధం చేసే వీరునిగా అవ్వకండి.

- గొడవ అనేది పర్వతంతో సమానం. పర్వతానికి తలకొట్టుకుంటే పర్వతం కదులుతుందా? స్వయం వేరు అవ్వండి లేదా ఎగిరేకళతో గొడవ అనే పర్వతం పై నుండి వెళ్ళిపోండి అప్పుడు పర్వతం కూడా మీకు ఒక్కసారిగా సహజం అనిపిస్తుంది.
- వేళాకోళం చేసుకోండి కానీ జ్ఞానయుక్తంగా, యోగయుక్తంగా ఉండాలి కానీ వ్యర్ధంగా వేళాకోళం చేసుకోవటం మీరు వేళాకోళం అనుకుంటున్నారు, కానీ దాని వలన ఇతరుల స్థితి అలజడి అవుతుంది, అలాంటిది వేళాకోళం అవ్వదు, దు:ఖం ఇవ్వటం అవుతుంది.
- శత్రువు రాకుండా నేను విజయీని అని అంటే ఎవరైనా అంగీకరిస్తారా? అంగీకరించరు. అందువలన ప్రకృతి ద్వారా, ఆత్మల ద్వారా అయినా, అనేకరకాల పరిస్థితులు విఘ్నాలుగా వస్తాయి మనం వాటిపై విజయం పొందాలి.
- ఏదైతే బాబా సంస్కారం ఉందో అదే మన సంస్కారం – బాబా యొక్క సంస్కారాలు విశేషంగా విశ్వకళ్యాణకారి, శుభచింతనధారి అందరిపట్ల శుభభావన, శుభకామనదారి.అలాగే మన అసలైన సంస్కారాలు కూడా ఇవే, మిగిలినవి కావు.
- బ్రహ్మాబాబా సంపూర్ణ నష్టోమోహ స్మృతి స్వరూపంగా అయ్యారు. గీతలో 18 అధ్యాయాల సారం – భగవంతుడు అర్జునుడిని నష్టోమోహ స్మృతి స్వరూపంగా తయారు చేసాడు. ఇది జనవరి 18 యొక్క స్మృతి చిహ్నం.
- ఎప్పుడైనా శారీరకంగా అనారోగ్యం వచ్చినా, మనస్సులో తుఫాను వచ్చినా, తనువులో అలజడి వచ్చినా, కుటుంబంలో అలజడి వచ్చినా, సేవలో కూడా అలజడి వచ్చినా ఏ రకమైన అలజడిలో కూడా బలహీనం కాకూడదు.
- మనస్సులో ఏదైనా అలజడి వస్తుంది కానీ ఆ సమయంలో కూడా నిర్ణయశక్తి కావాలి. మీ మనస్సు బాబా వైపు ఉన్నప్పుడే ఆ నిర్ణయశక్తి కూడా వస్తుంది. ఆ అలజడితోనే ఉంటే అవునా – కాదా? అవునా – కాదా? అని అలజడిలోనే ఉండిపోతారు.
- సత్య స్వరూపం అంటే మొదట స్వస్వరూపం మరియు బాబా యొక్క సత్య పరిచయాన్ని తెలుసుకున్నారు. మీ సత్య స్వరూపం మరియు బాబా యొక్క సత్యపరిచయాన్ని బాగా తెలుసుకున్నారు.మూడవవిషయం – సృష్టిచక్రాన్ని కూడా సత్యంగా తెలుసుకున్నారు.
- సత్యతా శక్తి ధారణ చేయడంలో సహనశక్తి కూడా అవసరం. సహించవలసి వస్తుంది, ఒంగవలసి వస్తుంది, ఓటమి అంగీకరించవలసి వస్తుంది. కానీ అది ఓటమి కాదు. ఆ సమయానికి ఓటమిలా అనిపిస్తుంది కానీ అది సదాకాలిక విజయం.
- చేయించేవారి స్మృతి డబల్‌రూపంలో ఉండాలి. 1. బాబా చేయించేవారు 2. నేను ఆత్మను ఈ కర్మేంద్రియాల ద్వారా చేయించేవాడిని. దీని ద్వారా కర్మ చేస్తూ కూడా కర్మ యొక్క మంచి లేదా చెడు యొక్క ప్రభావంలోకి రారు. దీనినే కర్మాతీత స్థితి అంటారు.

-  సేవలో చాలా బిజీగా ఉన్నాం కనుక స్వపురుషార్థం తక్కువ అయిపోయింది అని అనకండి. సేవలో, స్వపురుషార్థం యొక్క  ధ్యాస మరింత ఉండాలి. ఎందుకంటే సేవలో చాలా రకాలుగా మాయ వచ్చే అవకాశం ఎక్కువ ఉంటుంది.
-  అతిగా సేవలోకి వెళ్ళకండి. నేనే చేయాలి, నేనే చేయగలను అని అనుకోకూడదు. చేయించేవారు చేయిస్తున్నారు. నేను కేవలం నిమిత్తంగా చేసేవాడిని అనుకోండి అప్పుడు బాధ్యత ఉన్నా కానీ అలసట  తగ్గుతుంది.
-  కొందరికి శరీరంతో తగుల్పాటు ఉంటుంది. కొందరికి గుణాలతో, విశేషతలతో ఉంటుంది. కానీ విశేషత లేదా గుణాలు ఇచ్చేవారు ఎవరు? ఆత్మ ఎంత గొప్పది అయినా బాబా నుండి తీసుకోవలసిందే. అది మీ స్వంతం కాదు. బాబా ఇచ్చారు కనుక బాబా నుండే ప్రత్యక్షంగా తీసుకోవాలి.
-  కొంతమంది పిల్లలు పొగడ్త ఆధారంగా ప్రసన్నంగా ఉంటున్నారు. కానీ ఆ ప్రసన్నత అల్పకాలికం. ఈరోజు ఉంటుంది, కొంచెం సమయం తరువాత సమాప్తి అయిపోతుంది. ఇది కూడా పరిశీ లించుకోండి - నా ప్రసన్నత పొగడ్త ఆధారంగా లేదు కదా?
-  మాయ మీ ద్వారానే బలహీన సంకల్పాలు అనే జాలాన్ని పరిపిస్తుంది, మిమ్మల్నే జాలంలో ఇరికిస్తుంది. మేమే విజయీలం ఈ స్మృతిలో బలహీన సంకల్పాల యొక్క జాలాన్ని సమాప్తి చేయండి, దానిలో చిక్కుకోకండి, సమాప్తి చేయండి.
-  సేవలో సంతోషం కూడా వస్తుంది, శక్తి కూడా లభిస్తుంది మరియు ప్రత్యక్షఫలం కూడా లభిస్తుంది. కానీ సేవలోనే బేహద్ వైరాగ్య వృత్తి కూడా సమాప్తి అయిపోతుంది. అందువలన ఇప్పుడు మీలో వైరాగ్య వృత్తిని మేల్కొల్పండి.
-  ఎప్పుడైతే మనుష్యాత్మలు ప్రకృతిని తమోప్రధానం చేసారో అప్పటి నుండి అది కూడా తన యొక్క పని చేస్తుంది. కానీ ప్రతీది ఆట. ఆటలో కూడా ఆటని చూస్తూ మీ స్థితిని అలజడి చేసుకోకూడదు. పర - స్థితి మాస్టర్‌సర్వశక్తివాన్ ఆత్మ యొక్క స్వస్థితిపై ప్రభావం వేయకూడదు.
-  సదా ప్రతి పిల్లవాని ముఖంలో 1. సదా ఆత్మీయత యొక్క చిరునవ్వు కనిపించాలి 2. నోటి ద్వారా వచ్చే మాటలు మధురంగా ఉండాలి. 3. మనస్సు, బుద్ధిలో సదా శుభభావన, దయాహృదయ భావన, దాత యొక్క స్థితి కనిపించాలి.
-  కేవలం యోగంలో కూర్చున్నప్పుడే నిరాకారిస్థితిలో ఉండటం కాదు. కానీ మధ్యమధ్యలో సమయం తీసి ఈ దేహాభిమానానికి అతీతంగా, నిరాకారి ఆత్మ స్వరూపంలో స్థితులయ్యే అభ్యాసం చేయండి. నిరాకారఆత్మ స్థితి ద్వారా నిరాకారబాబా స్వతహాగానే స్మృతి వస్తారు.
-  త్వరత్వరగా బాబా ప్రత్యక్షం అవ్వాలంటే - మీ కొరకు మరియు ఇతరుల కొరకు మీ వృత్తిని శుద్ధంగా తయారుచేసుకోండి. జ్ఞానవంతంగా అయితే అవ్వండి కానీ మీ మనస్సులో వ్యతిరేకతను ధారణ చేయకండి.

- ఏ సమయంలో బాబా ఏ శ్రీమతాన్ని ఇచ్చారో దానికి తప్పకుండా గౌరవం ఇచ్చి దానిని ఆచరించాలి. శ్రీమతానికి గౌరవం ఇవ్వకపోతే మార్కులు కట్ అయిపోతాయి. అంతిమంలో మన మనస్సు అనే టి.విలో అన్నీ చూపిస్తారు.
- ఇప్పుడు సమయం అనేది అన్నిరకాలుగా అతిలోకి వెళ్తుంది. మాయ, ప్రకృతి కూడా తన యొక్క “అతి” పాత్రను అభినయిస్తుంది కనుక బ్రాహ్మణపిల్లలైన మీరు కూడా మనసా, వాచా, కర్మణాలో అతిగా పురుషార్థం చేయాలి. సాధారణ పురుషార్థం కాదు.
- బ్రాహ్మణజీవితంలో వచ్చే పరిస్థితులనేవి మార్గమధ్య దృశ్యాలు. మార్గమధ్య దృశ్యాలు ఎప్పుడు ఒకేవిధంగా ఉండవు. కొన్ని సుందరదృశ్యాలు ఉంటాయి, కొన్ని చెడుదృశ్యాలు కూడా ఉంటాయి. కానీ దాటి వెళ్ళిపోవటమే బాటసారి యొక్క పని కానీ దృశ్యం మారదు.
- మాతలు బాబా ప్రత్యక్షతా జెండా ఎగురవేయాలి. మాతలు కూడా తక్కువైనవారు కాదు. మీ పిల్లలు కుంభకర్ణులుగా నిద్రపోతున్నారు కనుక వారిని మేల్కొల్పండి. మాతలు అద్భుతం చేసి చూపించాలి.
- ఏ సేవాకేంద్రంలో మాతలు ఎక్కువగా ఉంటారో ఆ సేవాకేంద్రం సదా ఫలీభూతంగా ఉంటుంది. వారు సంపాదించకపోయినా హృదయం చాలా విశాలంగా ఉంటుంది. భావన ఎక్కువ ఉంటుంది. బాబా కూడా భావన మరియు సత్యమైన హృదయాన్ని ఇష్టపడతారు.
- ఆదిలో బ్రహ్మాబాబా మొదటిపాఠం అయిన ఆత్మ యొక్క అభ్యాసాన్ని ఎక్కువగా చేసేవారు అలాగే మనం కూడా “ నేను ఆత్మను ” చేయించేవానిగా అయ్యి కర్మ చేస్తున్నాను అని అనుభవం చేసుకోవాలి.
- ఆదిలో బ్రహ్మాబాబా ఈ కర్మేంద్రియాల యొక్క కచేరీని రోజూ రాత్రి పెట్టుకుని పరిశీలన చేసుకునేవారు. అలాగే మనం కూడా ప్రతి రోజు రాత్రి ఈ కర్మేంద్రియాల ద్వారా జరిగిన కర్మల కచేరీని పెట్టుకుని పరిశీలన చేసుకుని పరివర్తన అవ్వాలి.
- కర్మేంద్రియాలు మీ ఆర్డర్‌లో ఉంటే ప్రతి శక్తి మీ ఆర్డర్‌లోఉంటుంది. ఎందుకంటే ప్రతి శక్తి పరమాత్మ ఇచ్చిన కానుక పరమాత్మ కానుక మీదిగా అయిపోతుంది. సొంత వస్తువుని ఎప్పుడైనా, ఎలా అయినా వాడుకోవచ్చు కనుక సర్వశక్తులు మీ ఆర్డర్‌లో ఉంటాయి.
- సదా అదృష్టవంతులుగా, సంతోషవంతమైన ముఖంతో ఉండాలి. మీ ముఖం చూడగానే మీకు ఏమి లభించింది ఇంత సంతోషంగా ఉన్నారు అని అడగాలి ఎలాగైతే చిత్రాలు బాబా పరిచయాన్ని ఇస్తున్నాయో అలాగే మీ ముఖం బాబా పరిచయాన్నివ్వాలి.
- మనసా పవిత్రత అంటే సర్వుల పట్ల శుభభావన, శుభకామన సదా ఉండాలి. ఆ ఆత్మ ఎలా ఉన్నా కానీ శుభభావన, శుభకామన, కళ్యాణం యొక్క భావన, దయాభావన, దాత భావన ఉండాలి.

- దృష్టిలో పవిత్రతను ధారణ చేయటం అంటే ప్రతి ఒక్కరిలో ఆత్మిక స్వరూపం లేదా ఫరిస్తారూపం చూడాలి. వారు ఫరిస్తా అవ్వకపోయినా కానీ మన దృష్టిలో ఫరిస్తా స్వరూపం, ఆత్మిక స్వరూపమే కనిపించాలి.
- ఏదైనా విషయం వస్తే మీరు మనస్సుతో బాబా, నా బాబా అనండి. బాబా హాజరైపోతారు, సమస్యను పరిష్కరిస్తారు. బాబా ఈ విషయం ఇది, బాబా ఇది చేయండి అని మనస్సుతో చెప్తే బాబా బంధీ అయ్యి ఉంటారు అంతే కానీ అవసర సమయంలో స్మృతి చేసి తర్వాత మర్చిపోకండి.
- భగవంతుడైన బాబా ద్వారా ఏదైతే విషయం విన్నారో ఆ విన్నటువంటి ప్రతి విషయం యొక్క అనుభవీమూర్తిగా అవ్వండి. అనుభవం అయిన విషయాన్ని వేల మంది కలిసి తొలగించాలని చూసినా తొలగించలేరు.
- ఈ రోజుల్లో విశ్వాత్మలందరు ఏదోక ఆధ్యాత్మికశక్తి కావాలి అని అనుకుంటున్నారు. ఆ ఆధ్యాత్మికశక్తి నిచ్చే దాతలు శివబాబా పిల్లలైన మీరే ఎందుకంటే మీరు ఉన్నతోన్నమైన వారు, పవిత్రమైనవారు మరియు శివబాబా ఇచ్చే ఖజానాలతో ధనవంతులు.
- ప్రతి ఘడియ అంతిమఘడియగా భావించాలి. ఎందుకంటే అకస్మాత్తుగా ఏదైనా జరగవచ్చు. విశ్వం యొక్క వినాశనానికి, మీ అంతిమ సమయానికి తారీఖు అనేది ఉండదు. ఇవి అకస్మాత్తుగా జరిగే ఆటలు.
- బ్రహ్మాబాబా కర్మ చేస్తూ కర్మబంధనకి అతీతంగా ఉండేవారు. జీవితంలో ఉంటూ కమలపుష్ప సమానంగా అతీతంగా మరియు అతిప్రియంగా ఉండేవారు అందువలనే భక్తిమార్గంలో బ్రహ్మాకి కమలపుష్పాన్ని ఆసనంగా చూపించారు.
- మనస్సులో సదా ఆత్మికస్వరూపం అంటే అందరూ సోదరులు అనే స్మృతి ఆధారంగానే మనసా పవిత్రతలో మార్కులు వస్తాయి. వాచాలో సదా సత్యత మరియు మధురత ఉండాలి. దీని ఆధారంగానే వాణీకి మార్కులు వస్తాయి. కర్మలో సదా నమ్రత మరియు సంతుష్టత ఉండాలి
- అన్ని కార్యాలు చేస్తూ ఆ కార్యాల నుండి ముక్తిగా, సాధనాలకు వశం కాకుండా, పదవి, గౌరవానికి వశం కాకుండా ఉండాలి. ఇవన్నీ లభించినా అవి పొజిషన్ కాదు, మాయ యొక్క అపొజిషన్ కనుక వీటికి అతీతంగా, బాబాకి ప్రియంగా ఉండాలి.
- భక్తులు ఒక రోజు కొరకు భోజనం యొక్క వ్రతం పెట్టుకుంటారు అంటే ఉపవాసం చేస్తారు కానీ శివబాబా పిల్లలైన మీరు మనస్సు యొక్క భోజనానికి అనగా వ్యర్థసంకల్పాలు, వ్యతిరేక సంకల్పాలు, అపవిత్ర సంకల్పాల వ్రతం పెట్టుకోవాలి.
- మీ స్వమానమనే ఆసనంపై కూర్చోండి. క్రిందికి దిగిపోయి బలహీనం అవ్వకండి. లేకపోతే చాలా వ్యతిరేకత వస్తుంది. వ్యక్తికి వ్యక్తికి మధ్య వ్యతిరేకత వస్తుంది. స్వభావ, సంస్కారాలలో వ్యతిరేకత వస్తుంది, ఆలోచనలలో వ్యతిరేకత వస్తుంది.

- మీ సోదరీ, సోదరులందరికీ ఈ సమయంలోనే సందేశం అందించండి. అంతిమంలో చేసేస్తాం అని అనుకుంటున్నారు కానీ మాకు ముందుగా చెప్తే మేము కూడా తయారయ్యేవారము కదా అని అంటారు కనుక ముందుగానే సందేశం అందించండి.
- స్వయాన్ని స్మృతి మరియు సేవలో బిజీగా చేసుకోండి. ఖాళీగా ఉంటే మాయ వచ్చే అవకాశం ఉంటుంది. ఎంత బిజీగా ఉండాలంటే మాయ దూరం నుండే వెళ్ళిపోవాలి. వచ్చేటందుకు సాహసించకూడదు. అప్పుడే బాబా సమానంగా అవుతారు.
- అన్నింటికంటే సహజ పురుషార్ధం – ఎవరు మీ సంపర్కంలోకి వచ్చినా వారికి ఆశీర్వాదాలు ఇవ్వండి మరియు ఆశీర్వాదాలు తీసుకోండి. ఈ పురుషార్ధం మాతలు, వృద్ధులు, యువకులు, పిల్లలు అందరు చేయగలరు.
- మీలో ఏదైనా లోపం లేదా బలహీనత ఉన్నా అది బాబాకి ఇచ్చేయండి. ఎలా అయితే ఏదైనా వస్తువుని జాగ్రత్త చేయలేకపోయినా, ఇష్టమనిపించకపోయినా అమ్మానాన్నలకు ఇచ్చేస్తారు కదా, ఏదైనా బరువు లేదా బంధన కష్టంగా అనిపిస్తే బాబాకి ఇచ్చేయండి
- పవిత్రఆత్మ అంటే వారి నడవడికలో, ముఖంలో దివ్యత కనిపిస్తుంది. వారి నయనాలలో ఆత్మిక మెరుపు, ముఖంలో సదా హర్షితముఖత మరియు నడవడికలో, ప్రతి అడుగులో బాబా సమానంగా కర్మయోగిగా ఉంటారు.
- ఈ వర్తమాన సమయంలో అన్నింటికంటే అమూల్యమైన శ్రేష్ఠ ఖజానా – పురుషోత్తమ సంగమయుగీ సమయం. ఈ సమయంలో ఒక్క సెకను ఒక్క సంవత్సరంతో సమానం. సత్యయుగం బంగారుయుగం కానీ ఈ సమయం వజ్రతుల్యం.
- భోళానాధుడైన బాబా సత్యమైన మనస్సుకి చాలా సహజంగా రాజీ అయిపోతారు. భోళానాధుడైన బాబాని రాజీ చేసుకుంటే అంతిమ సమయంలో ధర్మరాజు కన్నెత్తి కూడా చూడలేడు. ఆయన కూడా బాబా పిల్లలైన మీకు వంగి నమస్కరిస్తాడు.
- ఎవరైతే బలహీనంగా ఉన్నారో వారికి శక్తిని, సహయోగాన్ని ఇచ్చి మంచిగా తయారుచేయాలి. ఇది చాలా పెద్ద పుణ్యం. వీరింతే, వీరు మారరు అని వారిని శపించకూడదు. మారాల్సిందే అని వారి ఆశలను పెంచి వారికి తోడు, శక్తినిచ్చే పుణ్యకార్యాన్ని చేయండి.
- ఇప్పుడు మనస్సు ద్వారా ఆత్మలకు సుఖం, శాంతినిచ్చే మనసాసేవను పెంచండి. ఎందుకంటే అంతిమ సమయంలో మీ ఉపన్యాసం, కోర్స్ ఎవరు వినరు. పరిస్థితులు చాలా భయంకరంగా ఉంటాయి కనుక ఈ సేవ చాలా అవసరం.
- మనసాసేవ అనేది కేవలం అమృతవేళ సమయంలోనే కాదు. కర్మ చేసున్నా కానీ మధ్యమధ్యలో 5 నిమిషాలు తీసి మనస్సుని ఏకాగ్రం చేసి మనస్సు ద్వారా శక్తి నిచ్చే సేవ చేయండి. అలాగే రాత్రి మెలకువ వచ్చినప్పుడు కూడా ఈ సేవ చేసి మరలా పడుకోండి.

 ఈ సంగమయుగంలో ప్రతి శ్వాసలో శివబాబాను స్మృతి చేస్తూ శ్వాస, శ్వాసను సఫలం చేసుకోవటం ద్వారా రాబోయే సత్యయుగంలో 21 జన్మలు సదా ఆరోగ్యంగా ఉంటాము. ఎప్పుడు అనారోగ్యమనేది ఉండదు.

 శివబాబా మీ తోడుగా ఉన్నారు ఎప్పుడైనా కష్టం వస్తే హృదయపూర్వకంగా బాబా, నా బాబా, నా సహయోగి బాబా రండి, సహయోగం చేయండి అనండి అంతే. బాబా కూడా సహయోగం చేయడానికి బంధీ అయిపోతారు నా బాబా అని హృదయపూర్వకంగా అనాలి.

 సదా శుభచింతనలో ఉండాలి. మనస్సులో వ్యర్థసంకల్పాలు రాకూడదు. సదా శుభచింతనలో ఉండటం అంటే – ప్రతి రోజు బాబా మురళీలో చెప్పిన ఒక స్వమానాన్ని తీసుకుని దానిని రోజంతటిలో 12 – 13 సార్లు రివైజ్ చేసుకుంటూ ఉండాలి.

 ఏ ఆత్మపట్ల అయినా ఈర్ష్య, ఆవేశతకి వశం అయ్యి కర్మ జరుగుతుంది లేదా మాటలు వస్తున్నాయి అంటే ఇలా క్రోధం అనేది అంశరూపంలో అయినా వ్యవహారంలోకి వస్తే పవిత్రత ఖండితం అయినట్లే.

 ఆరోగ్యాభిమానం ఆత్మికశక్తిని నెమ్మదినెమ్మదిగా బలహీనం చేసేస్తుంది. అందువలన ఎప్పుడూ కూడా వ్యాధిని ఎక్కువగా వర్ణన చేయకండి. యోగి జీవితం అంటే కర్మభోగాన్ని కర్మయోగంలోకి పరివర్తన చేసుకోవటం.

 రెండు మాటలు గుర్తు పెట్టుకోండి 1. మాయకు గెట్ అవుట్ సూచన ఇవ్వండి. 2. మిమ్మల్ని మీరు అతిధిగృహంలో (గెస్ట్‌హౌస్)లో ఉన్నట్లు అనుభవం చేసుకోండి. ఈ ప్రపంచం మీది కాదు అతిధిగృహం. ఇప్పుడు ఇంటికి వెళ్ళవలసిందే. ఇంటి దృశ్యాలు మనస్సు, బుద్ధిలో కనిపించాలి.

 మీ దగ్గరికి ఎవరు వచ్చినా ప్రతి ఆత్మకి శక్తులు, గుణాలు అనే బహుమతిని ఇచ్చి పంపించాలి. ఎవరు ఖాళీగా వెళ్ళకూడదు. ఎంతగా ఇతరులకి ఇస్తూ ఉంటారో అంతగా పెరుగుతాయి. ఇది శివమంత్రం.

 వృద్ధిని పొందే విధి – సత్యత. సత్యతాశక్తి ద్వారా సత్యయుగాన్ని తయారుచేస్తున్నారు. స్వయం కూడా సత్యమైన లక్ష్మీ,నారాయణులుగా అవుతున్నారు. ఈ సత్యజ్ఞానం సత్య తండ్రి యొక్క జ్ఞానం. అందువలనే ఇది ప్రపంచానికి అతీతమైనది మరియు ప్రియమైనది.

 మాయ పరాయిది, మీది కాదు; బాబా మీవారు. కనుక నా స్వభావం అంటే బాబా స్వభావమే. మాయా స్వభావాన్ని నా స్వభావం అని అనటం కూడా తప్పే. నాది అనే మాటే వలయంలోకి తీసుకువస్తుంది.

 ప్రతి రోజు ఉదయం శివబాబాకి గుడ్‌మార్నింగ్ (శుభోదయం) మరియు రాత్రి గుడ్‌నైట్ (శుభరాత్రి) తప్పకుండా చెప్పాలి. ఎందుకంటే మొట్టమొదట కళ్ళు తెరుస్తూనే బాబాని చూస్తే మొత్తం రోజంతా బావుంటుంది.

- సంతోషమనే ఆహారం మీకు లభించింది. సంతోషాన్ని మించిన ఖజానా వేరొకటి లేదు. సంతోషాన్ని మించిన ఆహారం లేదు. 36 రకాల పదార్థాల భోజనం ఉన్నా కానీ సంతోషం లేకపోతే అది నిస్సారం. సంతోషం ఉంటే ఎండిన రొట్టెలు కూడా సుఖాన్నిస్తాయి.
- సదా బాబా వెంట ఉండండి, ఒంటరిగా అవ్వకండి ఎందుకంటే సంగమయుగంలో ఎంతగా బాబా వెంట ఉంటారో అంతగా అంతిమసమయంలో బాబా వెంట ఇంటికి అంటే పరంధామం వెళ్ళగలరు.
- మన స్థితిని క్రిందికి తీసుకువచ్చే మాట – " కారణం ". ప్రతి విషయంలో ఏదోక కారణం చెప్పటం. కారణం చెప్పటం అంటే స్వయాన్ని కారాగారంలో బంధించుకోవటం. కనుక ఇప్పుడు కారణం అనే మాటను నివారణలోకి మార్చుకోండి.
- శివబాబా పిల్లలైన మనం పవిత్రదృష్టి కలిగి ఉండాలి. పవిత్రదృష్టి అంటే ప్రతి ఒక్కరిని ఆత్మికదృష్టితో చూడాలి. ఈ శరీరమనేది మన కంటికి కనిపిస్తుంది కానీ ఈ శరీరం లోపల ఉండే సూక్ష్మ శక్తి అయిన ఆత్మను చూడాలి.
- ఇప్పుడు మనుష్యుల మనస్సులో చింత ఉంది కానీ బాబా పిల్లలైన మీ మనస్సులో చింత లేదు కానీ ప్రభు చింతన ఉంది. ఎందుకంటే " చేసి చేయించేవారు బాబా " మేము నిమిత్తం అనే స్మృతిలో ఉంటే ఏ చింత ఉండదు.
- సంగమయుగీ సమయం చాలా విలువైనవి. రెండు, నాలుగు నిమిషాలే కదా సంకల్పాలు నడిచాయి అని మనం అనుకుంటున్నాము కానీ సంగమయుగంలో ఒక సెకను ఒక గంటతో సమానం.
- బ్రహ్మాబాబా అనేక బాధ్యతలను నిర్వర్తిస్తూ కూడా సదా నవ్వుతూ ఉండే ముఖంతో, సంతోషవంతమైన ముఖంతో ఉండేవారు. అలాగే మీరు కూడా ఈ విషయంలో బ్రహ్మాబాబాని అనుసరించండి. ఎందుకంటే మీకు బ్రహ్మాబాబా కంటే ఎక్కువ బాధ్యతలు లేవు.
- ఈ శరీరము విశ్వసేవ కోసం ఉంది, మీది కాదు, మీకు బాబా సేవ కోసం ఇచ్చారు. అని గుర్తుంచుకోండి. ఇలా భావించటం ద్వారా దేహాభిమానం, దేహాభిమానం యొక్క సంస్కారాలు రావు.
- బాబా యొక్క ప్రత్యక్షతలో విఘ్నాలు వేసేవి – స్వభావ, సంస్కారాలే కనుక ఈ స్వభావ, సంస్కారాలను పరివర్తన చేసుకుని బాబాని ప్రత్యక్షం చేయండి. ఇది భగవంతుడు ఉవాచ, బ్రహ్మాకుమారీల ఉవాచ కాదు అనేది ప్రత్యక్షం అవ్వాలి.
- ఏ ఆత్మ పట్ల అయినా శుభభావన, శుభకామన లేకపోతేనే స్వభావ, సంస్కారాలు ఎదురుగా వస్తాయి కనుక అమృతవేళ నుండి నేను ప్రతి ఆత్మ పట్ల శుభభావన, శుభకామన ఉంచుకోవాల్సిందే అనే సంకల్పం చేసుకోండి.

- స్మృతి యొక్క సబ్జెక్టులో అనేక జన్మల వికర్మలను వినాశనం చేసుకోవటంలో మరింత ధ్యాస పెట్టండి. ఎందుకంటే వికర్మలు వినాశనం అయితేనే బాబా వెంట ఇంటికి వెళ్ళగలరు. లేకపోతే వెనుక వెళ్తారు.
- మనం ఎప్పటినుంచి జ్ఞానంలోకి వచ్చామో అప్పటినుండి అంతిమం వరకు బాబా హృదయసింహాసనంలో ఉండాలి, మట్టిలో పాదం పెట్టకూడదు అప్పుడే భవిష్యత్తులో ఉన్నత కుటుంబంలో జన్మ తీసుకుంటాము.
- సదా భగవంతుని తెలుసుకున్నాము అంటే పొందవలసినదంతా పొందాము అనే పాట పాడుతూ సంతోషంలో ఉండండి ఈ సంతోషంలో ఉంటే ఏవిధమైన అలజడి, ఉదాశీనత రాదు, మాయాప్రూఫ్‌గా కూడా అవుతారు.
- ఇప్పుడు సేవలో బాబాకి కుడిభుజంగా అవ్వండి. ఏదైనా ఇవ్వాలంటే చేతుల ద్వారానే జరుగుతుంది కదా! అలాగే బాబా మీ ద్వారానే ఇస్తారు. కనుక దు:ఖంలో ఉన్నవారికి సుఖం, వ్యాకులతలో ఉన్నవారికి శక్తినిచ్చే పుణ్యం చేయండి.
- ప్రతి సెకను, ప్రతి సంకల్పం సేవార్ధం ఉపయోగిస్తే ఏ పరిక్షలు వచ్చినా అవి పరిక్షలుగా అనుభవం అవ్వవు. స్వయం సేవలో సమర్పితం అయిపోతే మాయ మీకు సమర్పణ అయిపోతుంది. మిమ్మల్ని ఎదుర్కోలేదు.
- ఎక్కడ బ్రాహ్మణుల సంఘటన ఉంటుందో అదే మధువనం. ప్రతి స్థానాన్ని మధువనంలా తయారుచేసుకోండి. మధువనం తయారుచేస్తే బాప్‌దాదా కూడా వస్తారు. ఎందుకంటే బాప్‌దాదా యొక్క ప్రతిజ్ఞ – మధువనంలోనే రావటం. ఇక మున్ముందు చాలా అద్భుతాలు జరుగుతాయి.
- ఇప్పుడు సమర్ధఖాతా 100శాతం ఉండాలి, వ్యర్ధం అనేది కేవలం నామమాత్రంగా అంటే పిండిలో ఉప్పంత ఉండాలి అప్పుడే భవిష్యత్తులో వచ్చే 100శాతం సత్వప్రధానమైన క్రొత్త ప్రపంచానికి యజమాని అవుతారు.
- అజ్ఞాని ఆత్మల సూక్తి – చెడు వినకండి, చెడు చూడకండి మరియు చెడు మాట్లాడకండి అని. శివబాబా తెలియచేసే సూక్తి – వ్యర్ధం ఆలోచించకండి, వ్యర్ధం వినకండి మరియు వ్యర్ధం చూడకండి, వ్యర్ధం మాట్లాడకండి.
- రొట్టెలు తయారుచేసే సేవ చేస్తున్నా మనస్సు ద్వారా విశ్వసేవ చేయండి. విశ్వసేవాధారులు ఒక పని కాదు, రెండు పనులు చేయాలి. స్థూలంగా చేతులు పని చేస్తున్నా మనస్సు ద్వారా శక్తుల దానం చేయాలి.
- ఎవరు మిమ్మల్ని నిందించినా, అగౌరవపరిచినా మీరు సాధువుగా అయిపోండి. వారిపై కూడా పూలవర్షం కురిపించండి. ఎవరైనా మిమ్మల్ని 10మాటలు అంటే మీరు ఒక్క మాటైనా అన్నారంటే కమలపుష్ప సమానం కాదు.

-  ఎవరైనా పొరపాటు చేస్తుంటే వారిని పరవశ ఆత్మగా భావించి వారిని దయాదృష్టితో పరివర్తన చేయండి. వాదన చేయకండి. మార్గంలో రాయి అడ్డు వస్తే దానిని దాటి వెళ్ళిపోవాలి మరియు వారిని కూడా దాటించాలి.
-  బాబా యొక్క హృదయసింహాసనం ఎంత పవిత్రమైనదంటే సదా పవిత్రంగా ఉన్నవారే ఈ సింహాసనంపై కూర్చోగలరు.సంకల్పంలో అయినా అపవిత్రత లేదా అమర్యాద వచ్చిందంటే సింహాసనం నుండి క్రిందికి దిగిపోతారు.
- శివబాబాని తెలుసుకున్న ప్రతి ఆత్మ చాలా అమూల్యమైనది. విశ్వంలో కోట్ల ఆత్మలను ఒకవైపు,మీ ఒక్కరిని ఒకవైపు ఉంచినా మీ ఒక్కొక్కరి వర్తమానం మరియు భవిష్యత్తు చాలా శ్రేష్ఠమైనది. బాబా మిమ్మల్ని ఆవిధంగా వజ్రసమానంగా తయారుచేస్తున్నారు.
- శంకరుని క్రోధం గురించి మహిమ ఉంది కదా! శంకరుడు మూడవనేత్రం తెరుచుకుంటే వినాశనం అయిపోతుంది అని అంటే ఈ మహిమ శివవంశీయులు ప్రపంచజ్యోతులైన మీకే. ప్రపంచజ్యోతులైన మీ సంపూర్ణత అనే కన్ను తెరవగానే విశ్వం పరివర్తన అయిపోతుంది.
- సత్యమైన గీతాపాఠశాల యొక్క విధి ఏమిటంటే – మొదట స్వయం చదువుకోవటం అంటే తయారవ్వటం మరియు ఇతరులకు నిమిత్తంగా అయ్యి చదివించటం. గీతా పాఠశాలకు గుర్తు – కమలపుష్పం.
- సత్యతకి ప్రాప్తి – సంతోషం మరియు నిర్భయత. సత్యం మాట్లాడేవారు సదా నిర్భయంగా ఉంటారు, వారికి ఎప్పుడూ భయం ఉండదు.ఎవరైతే సత్యంగా ఉండరో వారికి  భయం తప్పకుండా ఉంటుంది.
- స్థానం, నాడి, సమయం చూసి జ్ఞానం చెప్పాలి, ఇది జ్ఞానస్వరూప ఆత్మకి గుర్తు. ఆత్మ యొక్క కోరిక చూడండి, నాడి చూడండి, స్థానం తయారు చేయండి కానీ లోపల సత్యత యొక్క నిర్భయతాశక్తిని తప్పకుండా ఉంచుకోండి.
-  ప్రవృతిలో ఉంటున్నా, సేవాకేంద్రంలో ఉంటున్నా కానీ ఎవరైతే మనస్సుతో నా బాబా అంటారో వారిని బాబా తన వారిగా చేసుకున్నారు. ఇది మనస్సుతో చేసే వ్యాపారం.నోటితో చేసే స్థూల వ్యాపారం కాదు.
-  ఏ ఆత్మలలో అయితే ఈశ్వరీయ స్నేహం యొక్క అనుభూతి అనే బీజం పడుతుందో సమయానికి ఆ బీజం సహయోగి అయ్యే వృక్షాన్ని ఇస్తుంది మరియు సమయప్రమాణంగా సహజయోగి అయ్యే ఫలం కనిపిస్తుంది.
-  వాక్కు శక్తి  యొక్క సాధనాలు –  చిత్రాలు, ప్రొజెక్టర్ లేదా వీడియో మొదలైనవి తయారు చేస్తున్నారో అదేవిధంగా శాంతిశక్తికి సాధనాలు – శుభసంకల్పాలు, శుభభావన మరియు నయనాల భాష.

-  నిర్భయత అంటే సేవాక్షేత్రంలో అనేకాత్మల అల్పకాలిక సిద్ధాంతాల పరిపక్వత మనపై ప్రభావం వేయకూడదు. సర్వజ్ఞుడైన బాబా యొక్క శ్రేష్టమతాన్ని లేదా అనాది, ఆది సత్యాన్ని ప్రత్యక్షం చేయటంలో భయపడకూడదు.
- బ్రహ్మాబాబా యొక్క విశేష అద్భుత విషయం ఏమిటంటే, మీ అందరి ఎదురుగా సాకార రూపంలో బ్రహ్మాబాబా ఉదాహరణగా ఉన్నారు కానీ బ్రహ్మాబాబా ఎదురుగా ఏ సాకార ఉదాహరణ లేదు. కేవలం స్థిరమైన నిశ్చయం మరియు బాబా శ్రీమతమే ఆధారం.
- మస్తకంలో మెరిసే ఆత్మను లేదా మణిని చూడాలి. సర్పానికి ఉన్న మణిని చూసినప్పుడు సర్పం వైపు ఎవరికీ ధ్యాస వెళ్ళదు,మణి వైపుకి వెళ్తుంది అదేవిధంగా అవినాశి మెరిసే మణిని చూడటం ద్వారా దేహాభిమానం యొక్క స్మృతి  రాదు,  ధ్యాస స్వతహాగానే ఆత్మ వైపు వెళ్తుంది.
- స్వచ్ఛమైన మనస్సు లేదా స్వచ్ఛమైన హృదయానికి యజమాని రాజీ అవుతారు. స్వచ్ఛమైన మనస్సు గల వారి అన్ని అభిప్రాయాలు అంటే కోరికలు పూర్తి అవుతాయి. హంస యొక్క విశేషత – స్వచ్ఛత అంటే శుభ్రత అందువలనే బ్రాహ్మణాత్మలైన మిమ్మల్ని పవిత్రహంసలు అంటారు.
- తనువు యొక్క స్వచ్ఛత అంటే తనువుని ఆత్మకి మందిరంగా భావించి స్వచ్ఛంగా ఉంచుకోవాలి. దేహాభిమానంలో స్వచ్ఛత ఉండదు, ఈ మందిరాన్ని సంభాళించడానికి మరియు నడిపించడానికి బాబా మీకు ఇచ్చారు, ఈ మందిరానికి మిమ్మల్ని నిమిత్తుల్ని చేసారు.
- ఒకవైపు ఉపన్యాసం చెప్పాలి మరియు రెండవవైపు సామానులు కూడా తోమాలి. రెండుపనులలో యోగయుక్తంగా,యుక్తీయుక్తంగా ఉండాలి. పని ఎటువంటిది అయినా కానీ స్థితి సదా యోగయుక్తంగా,  యుక్తీయుక్తంగా  ఉండాలి.
- శివబాబాపై హృదయపూర్వకమైన స్నేహం పెట్టుకోవటం ద్వారా అసంభవం సంభవం అవుతుంది. ఈ స్నేహం ద్వారా బాబాకి సమీపంగా వెళ్ళగలము మరియు సమానంగా కాగలము. భగవంతుని ఆశీర్వాదాలు కూడా పొందగలము.
- మనస్సు కొరకు బాప్‌దాదా యొక్క ఆజ్ఞ – మనస్సుని నాపై ఉంచండి లేక విశ్వసేవ పట్ల ఉంచండి. మన్మనాభవ అనే మంత్రం సదా స్మృతిలో ఉండాలి. దీనినే మనస్సు యొక్క స్వచ్ఛత లేదా పవిత్రత అంటారు. మరే ఇతరవైపు అయినా మనస్సు భ్రమిస్తుంది అంటే అస్వచ్ఛత.
- ఏ పరిక్ష వచ్చినా దానిని పరీక్షగా భావించి దాటండి. విషయాన్ని విషయంగా భావించకండి, పరిక్షగా భావించండి. ఇది ఎందుకు వచ్చింది, ఎలా వచ్చింది, ఎవరు చేసారు?... ఇలా పరిక్షలో ప్రశ్న యొక్క విస్తారంలోకి వెళ్ళకండి, పాస్ అయ్యే విధానం ఆలోచించి పరిక్షను దాటాలి.
- చనిపోవడానికి ప్రజలు భయపడతారు కానీ మీరయితే ఎప్పుడో చనిపోయారు. పాతప్రపంచంతో చనిపోయారు కదా! క్రొత్త ప్రపంచంలో జీవిస్తున్నారు, పాత ప్రపంచంతో చనిపోయారు. చనిపోయిన వారికి చనిపోవటం అంటే భయం ఉంటుందా?

- ఒకవేళ ఏ కర్మేంద్రియం ద్వారా అయినా లేదా కర్మచారి ద్వారా అయినా మాటిమాటి పొరపాటు జరుగుతుంటే, ఆ పొరపాటు కార్యం చేస్తూ చేస్తూ అది సంస్కారంగా పక్కాగా అయిపోతుంది. ఆ తర్వాత మార్చుకోవటంలో సమయం పడుతుంది మరియు శ్రమ కూడా అనిపిస్తుంది.
- ప్రకృతికి అయిదుగురు ఆటగాళ్ళు ఉన్నారు, మాయకు కూడా అయిదుగురు ఆటగాళ్ళు ఉన్నారు. ఈ పది ఆటగాళ్ళ గురించి బాగా తెలుసు కదా? ఆటగాళ్ళు ఆట లేకుండా ఉంటారా ఏమిటి? అప్పుడప్పుడు ఒక ఆటగాడు ఎదురుగా వస్తాడు, అప్పుడప్పుడు మరొకడు వస్తాడు.
- సంకల్పంలోనైనా ఒక బాబా తప్ప మరే ఆత్మను అయినా లేదా ప్రకృతి సాధనాన్ని అయినా నా తోడు అని స్వీకరిస్తే స్వత:సిద్ధమైన ఈశ్వరీయయంత్రం చాలా వేగంగా పనిచేస్తుంది. ఏ సెకనులో ఇతరులను తోడుగా చేసుకున్నారో, ఆ సెకనులోనే మనస్సు, బుద్ధి బాబా నుండి వేరు అయిపోతాయి.
- ఏదైనా పొరపాటు జరిగితే, నీతిప్రమాణంగా లేనిది, ఇది చేయకూడదు, ఇది సత్యం కాదు, యదార్ధం కాదు, అయదార్ధం, వ్యర్థం అని అర్ధం చేసుకుంటున్నారు అయినప్పటికీ చేస్తూ ఉన్నారు మరియు చేస్తున్నారు కూడా. దీనిని ఏమంటారు? ఏ శక్తి యొక్క లోపం? నియంత్రణా శక్తి లేదు.
- బిందు (పాయింట్) స్వరూపాన్ని అనుభవం చేసుకోవాలి 2. ఏ సంకల్పం, మాట లేదా కర్మ అయినా వ్యర్థం అయితే దానికి బిందువు (పాయింట్) పెట్టాలి 3. జ్ఞానంలో ధారణ యొక్క అనేక పాయింట్స్‌ను మననం చేసి స్వయం పట్ల లేదా సేవ పట్ల కార్యంలో ఉపయోగించాలి.
- సంగమయుగంలో శ్రేష్ట ఆరోగ్యం – ఆత్మ యొక్క ఆరోగ్యం. ఈ సమయంలోని ఆత్మ యొక్క ఆరోగ్యం జన్మజన్మలకు శారీరక ఆరోగ్యాన్ని కూడా ఇప్పిస్తుంది. కానీ ఈ సమయంలో ప్రకృతి కూడా కొంచెం తన రూపం చూపిస్తుంది. ఇదేమీ గొప్ప విషయం కాదు. ఇది కూడా కార్టూన్ షో.
- శివబాబాపై స్నేహం వందశాతం ఉందా? లేదా? మిమ్మల్ని మీరు పరివర్తన చేసుకోవడానికి తయారేనా? భక్తులైతే తల తీసి ఇచ్చేయడానికి తయారుగా ఉన్నారు కానీ మీరు రావణుని తల తీసి ఇవ్వడానికి తయారేనా? శరీరం యొక్క తల తీసేయకండి, రావణుని తల తీసేయండి.
- ఒకవేళ ఎవరైనా మీకు స్నేహం ఇవ్వకపోయినా వారి నుండి మీరు తీసుకోండి. తీసుకోవటం వస్తుంది కదా? లేక ఎలా తీసుకోవాలి అని సిగ్గు పడతారా? ఇది తీసుకోవటం ఏమీ పర్వాలేదు. వారు మీ పై క్రోధం చూపిస్తే మీరు స్నేహరూపంలో తీసుకోవాలి. పరివర్తకులు కదా!
- అప్పుడప్పుడు మాయ సింహం రూపంలో వస్తుంది. సింహం ఏం చేస్తుంది? నిర్భయంగా ఉన్న వారిలో కూడా భయాన్ని పుట్టిస్తుంది. అలాగే మాయ కూడా అప్పుడప్పుడు సర్వశక్తివంతుని పిల్లలను కూడా బలహీనం చేస్తుంది. కానీ మీరు భయపడకూడదు.
- ధారణా స్వరూపంగా ఉండేవారు స్వతహాగానే యోగిగా ఉంటారు. సేవకి 1 మార్కు వస్తే ధారణకి 10 మార్కులు వస్తాయి. ఒకవేళ మీరు జ్ఞానం చెప్పలేరు కానీ మీ ధారణతో ప్రభావం వేస్తే అది కూడా మీ యొక్క సేవాఖాతాలో మార్కులు జమ అవుతాయి.

- బాబా అనే మాట రెండు రకాలుగా అనేవారు ఉంటారు 1. మనస్సుతో బాబా అనేవారు 2.జ్ఞానం యొక్క బుద్ధితో బాబా అనేవారు. ఎవరైతే మనస్పూర్వకంగా బాబా అంటారో వారికి బాబా ద్వారా ప్రత్యక్షఫలంగా సదా మనస్సుకి సంతోషం మరియు శక్తి లభిస్తాయి.
- సమస్యలు లేదా విఘ్నాలు రావడానికి విశేష ఆధారం – మనస్సు. మనస్సే అలజడిలోకి వస్తుంది. అందుకే బాబా మనస్సుకే " మన్మనాభవ " అనే మంత్రం ఇచ్చారు. మన్మనాభవ అంటే మనస్సులో ఒక్క శివబాబానే స్మృతి చేయటం ద్వారా సమస్యలు సమాప్తి అవుతాయి.
- శివబాబా మనల్ని 3 సింహాసనాలకు యజమానిగా చేసారు. 1. స్వరాజ్యం యొక్క సింహాసనం అంటే భృకిటి సింహాసనం 2. బాబా యొక్క హృదయసింహాసనం, 3. విశ్వరాజ్యాధికారం యొక్క సింహాసనం
- దివ్యగుణాలు సంగమయుగం యొక్క దేవతాజీవితానికి శృంగారం. ఈ సమయంలో దివ్యగుణాలతో అలంకరించబడి ఉంటే భవిష్యత్తులో స్థూల అలంకరణతో అలంకరించబడి ఉంటారు. దేవత అంటే దివ్యగుణాలతో అలంకరించబడి ఉండేవారు, దేవత అంటే ఇచ్చేవారు, తీసుకునేవారు కాదు.
- ప్రకృతి మరియు మాయ యొక్క ఆటలను నిశ్చింతాచక్రవర్తులుగా, సాక్షిగా అయ్యి చూడండి. ప్రపంచంలో వారు ఏమౌతుందో అని భయపడతారు. కానీ శివబాబా పిల్లలైన మీరు భయపడకూడదు. ఏది జరుగుతుందో అది మంచే జరుగుతుంది అనే నిశ్చయంతో నిశ్చింతగా ఉండాలి.
- ఏ ఆత్మ అయినా శాపం ఇచ్చినా ఇచ్చినా ఆ ఆత్మ అపవిత్రతకు వశమై ఉంది అని భావించి ఆ ఆత్మకి కూడా ఆశీర్వాదాలు ఇవ్వండి. ఆ శాపాన్ని స్వీకరించకండి. ఆ శాపాన్ని స్వీకరించటం అంటే సుఖం ఇవ్వండి, సుఖం తీసుకోండి అనే బాబా శ్రీమతాన్ని ఉల్లంఘన చేసినవారు అవుతారు.
- ఎప్పుడు ఎవరితో మాట్లాడుతున్నా నవ్వుతూ ఉండండి. నవ్వుతూ ఉంటే ముఖంతో ఆత్మికగులాబీలా ఉండాలి. సీరియస్‌గా మాట్లాడకండి, నవ్వుతూ మాట్లాడండి. ఆవేశంతో ఉండేవారి ముఖం చూస్తేనే అందరు అక్కడినుండి వెళ్ళిపోవాలనుకుంటారు. నవ్వుతూ ఉండేవారి దగ్గరికి అందరు వస్తారు.
- లౌకికగురువులు ఆయుష్మాన్‌భవ అనే వరదానం ఇస్తారు. శరీరం యొక్క ఆయువు అయితే ఎంత ఉంటే అంత ఉంటుంది. కనుక బాబా శరీరం యొక్క ఆయువు యొక్క లెక్కతో ఆయుష్మాన్‌భవ అనే వరదానం ఇవ్వటంలేదు. ఈ బ్రాహ్మణజీవితంలో సదా ఆయుష్మాన్‌భవ అనే వరదానం ఇస్తున్నారు.
- మనమందరం ప్రభు పరివారం, పరమాత్మ పరివారం. ఈ పరివారంలో ఏ కారణంగా అయినా ప్రేమ తగ్గకూడదు. ప్రేమ అంటే శుభభావన ఉండాలి. ఎవరు ఎలా ఉన్నా కానీ పరమాత్మ పరివారం. పరివారం అంటేనే ప్రేమ. పరివారంలో ప్రేమ లేకపోతే అది పరివారం కాదు.

- నలువైపుల పరిస్థితులు ఎలా ఉన్నా ఒక్క సెకనులో మీ మనస్సు, బుద్ధిని ఏకాగ్రం చేసే అభ్యాసం చేయండి. ఏదో సమయంలో కారణంగా అయినా లేదా అకారణంగా అయినా మీకు వ్యర్థసంకల్పాల తుఫాను వచ్చినా ఆ సమయంలో కూడా మనస్సు, బుద్ధిని ఏకాగ్రం చేయగలగాలి.
- ఇప్పుడు ఎటువంటి పరిస్థితులు వస్తాయంటే మీరు సెకనులో ఫుల్‌స్టాప్ పెట్టవలసి ఉంటుంది. ఆ సమయంలో ప్రశ్నార్ధకాలు, ఆశ్చర్యార్ధకాలు పెడుతూ సరి చేస్తూ కూర్చునే సమయం ఉండదు. సెకనులో ఫుల్‌స్టాప్ పెట్టాలి. దీనికి చాలా కాలం అభ్యాసం కావాలి అప్పుడే విజయీలుగా కాగలరు.
- కల్పవృక్షంలో మీరందరు మొదటి ఆకులు. ఈ చైతన్య ఆకులను స్వయం బాబాయే కదుపుతున్నారు. అంటే ఈ సమయంలో ఆకులైన మీ అందరినీ బాబా శ్రీమతం ఆధారంగా నడిపిస్తున్నారు. అందువలనే భక్తిమార్గంలో ఆకు కదులుతుంది అంటే ఆకుని కదిపినవాడు భగవంతుడు అనే మహిమ చేస్తారు.
- ఇప్పుడు ప్రజలు స్వప్రాప్తి యొక్క కోరికతో ఉన్నారు. వినాలనుకుంటున్నారు కానీ తయారయ్యే ధైర్యం లేదు. అటువంటి ఆత్మలను పరివర్తన చేయడానికి ముందుగా ఆ ఆత్మలకు ధైర్యమనే రెక్కలు ఇవ్వండి. ధైర్యమనే రెక్కలకు ఆధారం – " అనుభవం ". కనుక అనుభవం చేయించండి.
- సత్యమైన సేవను పెంచటమే సేవను పెంచటం. నేను చాలా మంచి సేవ చేస్తున్నాను అని కేవలం మీ మనస్సుని సంతోషపరుచుకోకండి. బాబా మనస్సుని సంతోషపరచండి మరియు బ్రాహ్మణ పరివారం యొక్క మనస్పూర్వక ఆశీర్వాదాలు తీసుకోండి. దీనినే సత్యమైన సేవ అని అంటారు.
- నిరాకార తండ్రి సమానంగా నిరాకారస్థితిని అభ్యాసం చేయండి మరియు బ్రహ్మాబాబా సమానంగా ఫరిస్తాస్థితిని అభ్యాసం చేయండి. ఇలా రోజంతటిలో 10 నిమిషాలు చొప్పున 12 సార్లు ఫరిస్తా 12 సార్లు నిరాకారస్థితిలో స్థితులవ్వండి. ఇలా 24 సార్లు చేస్తే నిరంతరం అయిపోతుంది.
- సత్యత్రేతా యుగాల్లో రాజ్యం మరియు ధర్మం కలిసి ఉంటాయి. ద్వాపరయుగంలో రెండూ వేరు అయిపోతాయి. అందువలనే ధర్మపితలు రావలసి వస్తుంది. రాజ్యం మరియు ధర్మం కలిసి ఉంటే ఆ రాజ్యం అఖండంగా, నిర్విఘ్నంగా ఉంటుంది.
- ఏ విషయం అయినా తప్పు అయితే దానిని చేయకండి (నాట్). ఒకవేళ గతంలో తప్పు జరిగి ఉంటే దానికి బిందువు (డాట్) పెట్టేయండి. ఏదైనా విషయం వస్తే ఎందుకు వచ్చింది (వై) అనకండి దానిని ఎగిరేకళతో దాటేయండి (ఫ్లై).

444444

# నాలుగు మాటల్లో శివపరమాత్మ మహావాక్యాలు

-  సదా మీ మస్తకంపై బాబా చేయి ఉన్నట్లు అనుభవం చేసుకుంటూ నడవండి. ఎవరి శిరస్సుపై బాబా చేయి ఉంటుందో వారు సదా ఈ వరదానం యొక్క అనుభవం ద్వారా అన్ని విషయాలలో రక్షణగా ఉంటారు. ఈ వరదానిహస్తం ప్రతి విషయంలో మీకు రక్షణాసాధనం. అన్నింటికంటే పెద్ద రక్షణ ఇదే.
-  జ్ఞానసహిత దయాహృదయం గల ఆత్మ ఎప్పుడు ఎవరిపై, ఎవరి గుణాలపై, సేవపై ఏదోక సహయోగం ప్రాప్తించిన కారణంగా ఏ ఆత్మకి ప్రభావితం అవ్వదు ఎందుకంటే బేహద్ వైరాగి కనుక ఒకే బాబా యొక్క స్నేహము, సహయోగము, తోడు తప్ప మరేదీ కనిపించదు, బుద్ధిలోకి రాదు.
-  డ్రామా యొక్క ప్రతి దృశ్యాన్ని ప్రేమతో చూస్తూ నడవండి, ప్రతి దృశ్యం ప్రియమైనది. ప్రపంచంవారికి అప్రియమైన దృశ్యం కూడా మీకు ప్రియమైనది. ఏది జరిగినా దానిలో ఏదోక రహస్యం ఇమిడి ఉంటుంది. రహస్యాన్ని తెలుసుకోవటం ద్వారా ఎప్పుడు ఏ విషయంలో, ఏ దృశ్యంలోను కోపంలోకి రారు. రహస్యాన్ని తెలుసుకోనివారు కోపంలోకి వస్తారు.
-  నాది చాలా మంచి ప్లానింగ్ బుద్ధి, నా జ్ఞానం చాలా స్పష్టం, నాలా మరెవ్వరు సేవ చేయలేరు, నాది క్రొత్త ఆవిష్కరణలు చేసే బుద్ధి, నేను గుణవంతుడిని ఇలా మీపై మీరు కూడా ప్రభావితం అవ్వకూడదు, మీలో విశేషత ఉంది, మీది ప్లానింగ్ బుద్ధియే కానీ సేవకి నిమిత్తం చేసింది శివబాబా అనేది మర్చిపోకూడదు.
-  ఆత్మిక ఆకర్షణ సేవను మరియు సేవాకేంద్రాన్ని స్వతహాగా పెంచుతూ ఉంటుంది. జిజ్ఞాసువులు ఎందుకు పెరగటంలేదు, ఎందుకు వెళ్ళిపోతున్నారు, ఎందుకు నిలవటంలేదు... ఇలా ఎక్కువ ఆలోచించకండి, ఇలా ఆలోచించటం వలన జిజ్ఞాసువులు నిలబడరు. యోగయుక్తంగా అయ్యి ఆత్మీయతతో ఆహ్వానిస్తే జిజ్ఞాసువులు స్వతహాగానే పెరుగుతారు.
-  సేవాక్షేత్రంలో ఒకవేళ ఆత్మల యొక్క అవసరం మరియు కోరిక పరిశీలించకుండా ఎంత మంచి జ్ఞానం ఇచ్చినా, ఎంత శ్రమ చేసినా కానీ సఫలత రాదు. మంచిది, మంచిది అంటారు ఎందుకంటే మీరేమి చెడు విషయాలు చెప్పటంలేదు కదా! కానీ సఫలత యొక్క లక్ష్యానికి సమీపంగా అనుభవం చేసుకునేటందుకు పరిశీలనాశక్తి చాలా అవసరం.

- మాటలు ఎలా ఉండాలంటే వీరు ఏదైనా మాట్లాడితే బావుండును వినాలి అని మీ మాట కోసం ఛాత్రకులుగా ఉండాలి, అటువంటి వాటినే అమూల్య మహావాక్యాలు అంటారు. మహావాక్యాలు ఎక్కువగా ఉండవు. ఎప్పుడు పడితే అప్పుడు మాట్లాడే వాటిని మహావాక్యాలు అనరు. సద్గురువు యొక్క పిల్లలు - మాస్టర్ సద్గురువులు కనుక మాటలు మహావాక్యాల్లా ఉండాలి.
- విజ్ఞానమనేది బుద్ధిబలమే కానీ దివ్యబుద్ధిబలం కాదు, ప్రాపంచిక బుద్ధి బలం. అందువలనే ఈ ప్రపంచం గురించి మరియు ప్రకృతి గురించి ఆలోచించగలరు మరియు చేయగలరు. దివ్యబుద్ధిబలం మాష్టర్ సర్వశక్తివంతులుగా చేస్తుంది. పరమాత్మ యొక్క గుర్తింపు, పరమాత్మ కలయిక, పరమాత్మ ప్రాప్తి యొక్క అనుభూతి చేయిస్తుంది.
- ద్వాపరయుగీ రజోగుణి ఋషి-ముని ఆత్మలు సింహాన్ని కూడా తమ శక్తితో శాంతి చేసేసేవారు కదా! ఆ సింహం వారికి తోడు అయిపోయేది, వాహనం అయిపోయేది, ఆటబొమ్మగా పరివర్తన అయిపోయేది కానీ మీరు సతోప్రధానులు, మాష్టర్ సర్వశక్తివంతులు, దివ్యబుద్ధి వరదానీలు అటువంటి వారి ముందు మాయా శత్రువు పరివర్తన అయిపోతుంది.
- మార్గంలో వెళ్తున్నప్పుడు ఎక్కడైనా ఏవైనా కనిపిస్తే మీకు అవసరం లేని వాటిని చూస్తూ కూడా చూడనట్లు ఉంటారు కదా! మార్గమధ్య దృశ్యాలుగా భావించి దాటేస్తారు కదా? అలాగే ఏ విషయాలైతే వింటున్నారో లేదా చూస్తున్నారో అవి మీకు అవసరం లేకపోతే వింటూ కూడా వినకండి మరియు చూస్తూ కూడా చూడకండి.
- 1. బాహ్య నిండుతనం అంటే స్థూలవస్తువులతో, స్థూలసాధనాలతో నిండుగా ఉండటం.
  2. మనస్సు యొక్క నిండుతనం. ఎవరైతే మనస్సుతో నిండుగా ఉంటారో వారి దగ్గర స్థూలవస్తువులు, సాధనాలు లేనప్పటికీ మనస్సు నిండుగా ఉన్న కారణంగా వారు ఎప్పుడు స్వయంలో లోటుని అనుభవం చేసుకోరు.
- ఒకవేళ అన్ని రకాలైన నిజాయితి మీలో ఉంటే ఆ నిజాయితి అనేది మీపై నమ్మకం లేనివారిని కూడా ఈరోజు కాకపోతే రేపైనా విశ్వాసంలోకి తీసుకువస్తుంది. అంటారు కదా - సత్యమైన నావ కదులుతుంది కానీ మునగదు. అలాగే విశ్వాసమనే నావ సత్యంగా, నిజాయితిగా ఉంటే కదులుతుంది కానీ అవిశ్వాసపాత్రంగా అవ్వదు అంటే మునగదు.
- స్మృతియాత్ర సహజంగా కూడా ఉండాలి మరియు శక్తిశాలిగా కూడా ఉండాలి. శక్తిశాలి స్మృతి ఒకే సమయంలో డబల్ అనుభవం చేయిస్తుంది - ఒకవైపు స్మృతి అగ్ని అయ్యి భస్మం చేసే కార్యం చేస్తుంది, పరివర్తన చేసే పని చేస్తుంది మరియు రెండవవైపు సంతోషం మరియు తేలికతనాన్ని అనుభవం చేయిస్తుంది. ఇటువంటి విధిపూర్వక శక్తిశాలి స్మృతినే యదార్థస్మృతి అని అంటారు.

- ఎలా అయితే మీ అందరికీ బాబా అనే మాట ప్రియమైనదో అదేవిధంగా బాబాకి పిల్లలంటే ఇష్టం. బాబా ఎప్పుడు ఏ బిడ్డ గురించి నిరాశ చెందరు, సదా శుభ ఆశలు పెట్టుకుంటారు. ఒకవేళ ఎవరైనా బాబాని వదిలేసినా కానీ వారిపై కూడా బాబా ఆశ పెట్టుకుంటారు – ఈరోజు కాకపోతే రేపు వస్తారు, ఎక్కడికి వెళ్తారు? అని.
- సాకార మాధ్యమంగా బ్రహ్మాబాబా నిమిత్తంగా అయినా కానీ మీరు బ్రహ్మాతో యోగం జోడించడంలేదు, బాబాతోనే యోగం జోడిస్తున్నారు. బ్రహ్మాబాబా కూడా చెప్తారు – బాబాని జ్ఞాపకం చేయండి అని, నన్ను జ్ఞాపకం చేయండి అని అనరు. ఎప్పుడైనా కానీ తండ్రి యొక్క పూర్తి వారసత్వం ఇతర ఏ సంబంధం నుండి లభించదు.
- ఒకవేళ ఎవరైనా తమ పొరపాటు వలన మాటిమాటికి రోగిగా అవుతుంటే బాప్‌దాదా అటువంటి వారిని జ్ఞాని యోగి అనరు. జ్ఞానం అంటే తెలివి కనుక మీ స్థితి గురించి కూడా అర్థం చేసుకోండి మరియు మీ శరీరం గురించి కూడా అర్థం చేసుకోండి. ఆత్మ యొక్క స్థితి, శరీరం యొక్క స్థితి, వాయుమండలం యొక్క జ్ఞానం అంతా బుద్ధిలో ఉంటే మీరు జ్ఞానసాగరులు.
- ఇలా ఎందుకు అవుతుందో తెలియటంలేదు, నాకు భాగ్యం ఉందో, లేదో తెలియటం లేదు, బాబా సహాయం లభిస్తుందో, లేదో తెలియదు, సఫలత లభిస్తుందో, లేదో తెలియటం లేదు అని అంటూంటారు. మాస్టర్‌సర్వశక్తివంతులైన మీకు ఈ నిశ్చయంలో లోపం ఉంది కనుకే తెలియదు, తెలియదు అనే పాట పాడుతున్నారు.
- ఎంత నియమంలో ఉంటారో అంత మీకు లాభం. ఎవరైతే నియమపూర్వకంగా నడుస్తారో వారికి లోలోపల చాలా లాభం ఉంటుంది. బాహ్యంగా వచ్చే లాభం ఉన్నా లేకపోయినా కానీ లోలోపల తేలికతనం మరియు సంతోషం అనే లాభం చాలా ఎక్కువ ఉంటుంది. ఎవరైనా మంచివారు అనినా, అనకపోయినా కానీ స్వయంలో మంచిగా తయారయ్యే శక్తి వస్తుంది.
- ఏమి జరుగుతుందో, ఎలా జరుగుతుందో అని ప్రశ్నార్థకం పెట్టవలసిన అవసరం లేదు. జరగాల్సిందే. నిశ్చితం అయిపోయింది కదా! నిశ్చితం అయిపోయిన నిర్ణయాన్ని ఎవరూ మార్చలేరు. నావ మరియు నావికుడు గట్టిగా ఉంటే ఏ తుఫాను అయినా కానీ నావను ముందుకి తీసుకువెళ్ళే సాధనమే అవుతుంది. తుఫాను కూడా కానుక అయిపోతుంది.
- 1.సర్వుల పట్ల కళ్యాణ భావన 2.ఎవరు, ఎలా ఉన్నా కానీ సదా స్నేహం మరియు సహయోగాన్నిచ్చే భావన 3. సదా ధైర్యం–ఉల్లాసాన్ని పెంచే భావన 4. ఎవరు ఎలా ఉన్నా కానీ సదా నావారు అనే భావన మరియు 5. వీటన్నింటికీ పునాది – ఆత్మిక స్వరూపం యొక్క భావన. వీటినే సద్భావనలు లేదా శుభభావనలు అంటారు.
- ఎవరూ ఎప్పుడూ బలహీనం అవ్వకండి, మనస్సుని బలహీనం చేసుకోకండి, సాధారణ పురుషార్థిగా కాకండి. బాబా మీతో కంబైండ్‌గా ఉన్నారు, ఉత్సాహ ఉల్లాసాలతో ముందుకి వెళ్తూ ఉండండి.

బలహీనతను, మనస్సుని బలహీనం చేసుకోవడాన్ని బాబాకి అర్పించేయండి, మీ దగ్గర ఉంచుకోకండి. మీ దగ్గర కేవలం ఉత్సాహ ఉల్లాసాలను మాత్రమే ఉంచుకోండి.

- ఏదోక అల్పకాలిక ప్రాప్తి యొక్క అవసరం కారణంగానే వేరొకరిని తోడుగా చేసుకుంటారు అంటే సంపూర్ణస్నేహంలో తేడా వస్తుంది. స్నేహంలో లీనమైన ఆత్మలు సదా సర్వప్రాప్తులతో సంపన్నంగా ఉన్న కారణంగా సహజంగానే ఒక బాబా తప్ప మరెవ్వరు లేరు అనే అనుభూతిలో ఉంటారు.
- బలహీన సంస్కారాన్ని కూడా నాది అని భావిస్తున్న కారణంగానే అవి వదలటం లేదు. ఎందుకంటే నియమమేమిటంటే – ఎక్కడ నాది అనే ఉంటుందో అక్కడ సొంతం అనే భావం ఉంటుంది, ఎక్కడ సొంతం అనుకుంటారో అక్కడ అధికారం ఉంటుంది. అదేవిధంగా బలహీన సంస్కారాలను మీవిగా చేసుకున్నారు కనుక అవి తమ అధికారాన్ని వదలటంలేదు.
- ఒకవేళ క్రోధి ఎదురుగా మీరు పైకి క్రోధం చూపించలేదు, నోటి మాటలు లేకుండా శాంతిగా ఉన్నారు, కానీ నయనాల ద్వారా, ముఖం ద్వారా క్రోధ భావన పెట్టుకున్నారంటే నూనె చుక్కలు వేసినట్లే. క్రోధి ఆత్మ అనగా పరవశ ఆత్మ అటువంటి వారికి దయ అనే శీతల జలం ద్వారా వరదానాన్ని ఇవ్వండి.
- బాబా పాయింట్స్‌తో కూడిన పుస్తకం తయారుచేశారు మంచిది. ఎవరి చేతులలోకి పుస్తకం వెళ్తుందో వారి ఆశీర్వాదాలన్నీ ఎవరి ఖాతాలో జమ అవుతాయి? నిమిత్తం అయినవారికే జమ అవుతాయి కదా! పుస్తకాన్ని ఇచ్చే సేవ చేసినా, తయారుచేసే సేవ చేసినా, సలహా ఇచ్చే సేవ చేసినా, వ్రాసే సేవ చేసినా – అందరికీ ఆశీర్వాదాలు లభిస్తాయి.
- ఏది ఏమైనా, ఎవరు ఎంతగా సంతోషాన్ని దొంగలించడానికి ప్రయత్నించినా, ఎందుకంటే మాయ ఎవరోకరి ద్వారానే చేయిస్తుంది కదా కనుక ఏది ఏమైపోయినా, ఎవరు ఎంతగా ఏరకంగా సంతోషం తక్కువ చేయడానికి లేదా సంతోషం మాయం చేయడానికి ప్రయత్నించినా కానీ ఎప్పటి వరకు జీవించి ఉంటామో అప్పటి వరకు సంతోషంగా ఉండాలి.
- వ్యర్థం యొక్క ఆవేశం – సత్యత యొక్క స్మృహను, యదార్థత యొక్క తెలివిని సమాప్తి చేసేస్తుంది మరియు కొంచెం సమయం తర్వాత తెలివి వచ్చి – చేయాలనుకోలేదు, యదార్థం కాదు కానీ అని ఆలోచిస్తున్నారు. కానీ ఆ సమయంలో ఆ ఆవేశంలో యదార్థాన్ని గ్రహించకుండా అయదార్థాన్ని యదార్థంగా అనుభవం చేసుకుంటున్నారు.
- జ్ఞానంలో ముందుకి వెళ్ళేసరికి మాయ వస్తుందేమో, మాయ చాలా చతురమైనది... ఇటువంటి వ్యర్థ సంకల్పాలు ఎప్పుడూ చేయకూడదు. సర్వశక్తివంతుడు తోడుగా ఉన్నప్పుడు, ఆ తోడు ముందు మాయ కాగితం పులివంటిది; అందువలన భయపడవద్దు. సత్యయుగంలోకి వస్తానో, రానో తెలీదు అనే సంకల్పాలు ఎప్పుడూ చేయరాదు. మాస్టర్ నాలెడ్జ్‌ఫుల్ అయ్యి ప్రతీ కర్మ చేసుకుంటూ వెళ్ళండి.

- అభిమానం అనేది అనేక రకాలుగా వస్తుంది, మీ బుద్ధి యొక్క అభిమానం, శ్రేష్ఠ సంస్కారాల అభిమానం, మంచి స్వభావం యొక్క అభిమానం. విశేషతల అభిమానం, మీలో ఉన్న ఏదో ఒక విశేష కళ యొక్క అభిమానం, సేవా సఫలత అభిమానం. ఈ సూక్ష్మ అభిమానం దేహభ్రాంతి కంటే చాలా లోతైనది. అభిమానానికి ద్వారం – నేను మరియు నాది అనే భావం.
- బాబాని కలుసుకున్నాం, దృష్టి తీసుకున్నాం, తిరిగి అక్కడికి వెళ్ళిన తర్వాత బలహీనత వచ్చేసింది, శక్తి లభించింది మరియు కార్యంలో ఉపయోగించాము, ఒకటి, రెండుసార్లు విజయీ అయ్యాము మరలా బలహీనం అయిపోయాము అనటం అంటే ఇది మీ విధానం ప్రకారం కలుసుకోవటం. కానీ యదార్ధప్రేమ, యదార్ధకలయిక దీని కంటే చాలా ఉన్నతమైనది.
- అంతిమంలో నేను బాబాని తప్ప ఇంకేమీ జ్ఞాపకం చేయను అని చాలామంది ఆలోచిస్తున్నారు కానీ అలా జరుగదు. చాలా కాలం యొక్క అభ్యాసం కావాలి. లేకపోతే ఒక్క సెకను శివబాబా, శివబాబా అనుకుంటారు మరలా ఇంకొక సెకను మాయ అంటుంది, అది కాదు నీలో శక్తి లేదు, నువ్వు బలహీనుడివి అని ఇలా యుద్ధం నడుస్తూ ఉంటుంది అప్పుడు ఫెయిల్ అయిపోతారు.
- డ్రామాలో ఏ విషయాలు అయితే వస్తున్నాయో ఆ విషయాలలో చాలా మంచి తెలివి ఉంటుంది కానీ అప్పుడప్పుడు బ్రాహ్మణ పిల్లలలో కొంచెం తెలివి తక్కువ అయిపోతుంది. ఏదైనా విషయం వస్తే ఆగిపోతున్నారు. విషయాన్ని పట్టుకుని కూర్చుంటున్నారు. ఆ విషయం ఆగటంలేదు, అది వెళ్ళిపోతుంది కానీ స్వయం విషయం వదలటంలేదు.
- ప్రతి సమయం బాప్‌దాదా తప్పక సహయోగాన్ని ఇస్తారు కానీ యోగం యదార్ధంగా లేని కారణంగా సహయోగం లభిస్తున్నా కానీ అనుభవం చేసుకోవటం లేదు. యోగం ద్వారానే సహయోగం అనుభవం అవుతుంది.శక్తిశాలి సమాన పిల్లలు సదా యోగయుక్తంగా ఉంటారు అందువలన సహయోగం యొక్క అనుభవం చేసుకుంటూ సహజంగా విజయీగా అయిపోతారు.
- వరదానం ఎలాంటిదంటే ఎటువంటి పరిస్థితి అయినా కానీ వరదానం యొక్క శక్తి పరిస్థితిని అగ్ని నుండి నీరుగా చేసేస్తుంది. అంత శీతలంగా చేసేస్తుంది. కేవలం ఉపయోగించుకునే విధి రావాలి. ఎంతగా కార్యంలో ఉపయోగిస్తూ ఉంటారో అంతగా వరదానాలు ఇంకా పెరుగుతూ ఉంటాయి.
- ఇతరులని అలజడి చేసే మాటలు, వ్యర్ధ మాటలు మాట్లాడకండి. ఎవరినీ శాపితులుగా చేయవద్దు, సుఖం ఇవ్వండి. యుక్తీయుక్త మాటలు మాట్లాడండి, ఉపయోగపడే మాటలు మాట్లాడండి, వ్యర్ధమాటలు మాట్లాడకండి. మీకు మీ మాట యొక్క విలువ తెలియదు. అందువలన మాట యొక్క విలువని అర్ధం చేసుకోండి. అపశబ్దాలు మాట్లాడకండి, శుభమాటలు మాట్లాడండి.
- స్వయాన్ని మరియు ఇతరులని అలజడి చేసే సేవ, సేవ కాదు. అది స్వార్ధం అవుతుంది. ఎంతో కొంత స్వార్ధం ఉంటుంది, అందువలన స్థితి అలజడి అవుతుంది. మీ యొక్క లేదా ఇతరుల

యొక్క స్వార్ధం పూర్తి అవ్వనప్పుడే సేవలో అలజడి వస్తుంది. అందువలన స్వార్థానికి అతీతంగా మరియు సంబంధంలో సర్వులకి ప్రియంగా అయ్యే సేవ చేయండి.

-  కొందరు అంటున్నారు ఆత్మని చూసే ప్రయత్నం చేస్తున్నాం కానీ ఆత్మ చిన్న బిందువు కదా అందువలన శరీరం కనిపిస్తుంది. చిన్న బిందువు అందువలన ఆత్మ కనిపించటంలేదు. అయితే ఫరిస్తారూపాన్ని చూడండి. ఫరిస్తారూపం అయితే పెద్ద శరీరం ఉంటుంది కదా! బరువు కాదు కదా! ఫరిస్తా అంటే ప్రకాశరూపం.
-  జ్ఞాని ఆత్మలలో తమ గుణం యొక్క, విశేషత  యొక్క అభిమానం వస్తుంది పేరు, గౌరవం, మర్యాద అడగటంలో, ముందుకి రావటంలో, సెంటర్‌కి  ఇన్‌చార్జి చేయటంలో, సేవలో, విశేషపాత్ర ఇవ్వటంలో లోపాలను చూస్తున్నారు, ఈ వ్యర్ధ సంకల్పాలు కూడా విశేషంగా జ్ఞాని ఆత్మలకు చాలా నష్టం చేస్తాయి.
-  మీతో మీరు పోటీపడండి, ఇతరులతో కాదు. ఈరోజు 8 గంటలు జమ అయితే రేపు 10 గంటలు జమ చేసుకుంటాను అని మీతో మీరు పోటీ పడండి అంతే కానీ బలహీనులుగా అవ్వకూడదు. ఎందుకంటే ఇప్పుడు కూడా జమ చేసుకునే సమయం మిగిలి ఉంది. బాగా ఆలస్యం అయిపోయింది అనే బోర్డు ఇంకా పెట్టలేదు.
-  స్వార్ధపూరితమైన దయ ఉండకూడదు సత్యమైన దయ ఉండాలి. స్వార్ధంతో కూడిన దయ కూడా ఉంటుంది. ఏదోక ఆత్మపై లోపల తగుల్పాటు ఉంటుంది కానీ వారిపై దయాభావన ఉంచుకుంటున్నాను అని అనుకుంటారు; అది స్వార్ధపూరితమైన దయ. సత్యమైన దయ కాదు. సత్యమైన దయలో ఏ తగుల్పాటు ఉండదు, దేహాభిమానం ఉండదు.
-  ఆధర్‌కుమారులు (కుటుంబంలో ఉండే అన్నయ్యలు) విశ్వంలో ఆత్మలందరికీ ఒక భ్రాంతిని పోగొట్టారు. అది ఏమిటంటే ప్రజలు బాబా పిల్లలుగా అవ్వటం అంటేనే ఇంటిని, గృహస్థాన్ని వదిలేయాలి అని అనుకుంటున్నారు కానీ కుటుంబంలో ఉండే అన్నయ్యలను, మాతలను చూసి మేము కూడా కుటుంబంలో ఉంటూ బాబా పిల్లలుగా కాగలము అని అనుకుంటున్నారు.
-  పిల్లలు స్వయంలో ఉన్నవాటినే వదలడానికి ప్రయత్నిస్తున్నారు కానీ ఆ లోపాలను ఇతరులలో మాత్రం చూసే అలవాటు అయిపోతుంది. కానీ దీనిలో సమయం చాలా వ్యర్థం అయిపోతుంది. ఇతరుల విషయాలు చూడటం, ఇతరుల విషయాలు వర్ణన ఎక్కువగా చేస్తున్నారు. ఈ లోపాన్ని తొలగించుకోండి.
-  ప్రేమను ఇవ్వండి మరియు నియమం చెప్పండి. కేవలం నియమమే చెప్పటం ద్వారా అక్కడక్కడ బలహీనంగా ఉన్న ఆత్మలు ఇంకా బలహీనం అయిపోతారు. ఆత్మిక ప్రేమనివ్వటం అంటే వారి సమస్య యొక్క పరిష్కారంలో సహయోగి అవ్వటం. ఇలా కేవలం శిక్షణ ఇవ్వటమే కాదు. శిక్షణ, సహయోగం రెండు  వెనువెంట ఇవ్వాలి.

- మీరు ఏ కర్మ చేస్తున్నా అంటే మీరు చేసే కర్మ సాధారణమైనదే అంటే వ్యాపారం చేస్తున్నా, వైద్యం చేస్తున్నా, ఉద్యోగం చేస్తున్నా ఏది చేస్తున్నా కానీ మీరు ఏ స్థానంలో ఉంటున్నారో అక్కడ మీ సంబంధ, సంప్రదింపుల్లోకి వచ్చినవారు మీ నడవడిక ద్వారా వీరు అతీతమైనవారు మరియు ప్రియమైనవారు అని అనుభవం చేసుకోవాలి.
- ఏ పిల్లవాడు ఎలా వచ్చినా, బలహీనంగా అయ్యి వచ్చినా, సంస్కారాలకు వశం అయ్యి వచ్చినా, పాపాల బరువుతో వచ్చినా, కఠిన సంస్కారాలతో వచ్చినా బాబా ప్రతి ఒక పిల్లవాడిని నా యొక్క గారాభమైన, ప్రియమైన బిడ్డ అనే దృష్టితో చూస్తారు. కనుక శివబాబా పిల్లలైన మనం కూడా ఈ విషయంలో బాబాని అనుసరించి అదే దృష్టితో చూడాలి.
- చాలామంది పిల్లలకు స్మృతిపై ధ్యాస తక్కువగా, సేవపై ఎక్కువగా ఉంటుంది. కానీ రెండు సమానంగా ఉండాలి. ఎందుకంటే స్మృతి లేకుండా సేవ చేయటం వలన దానిలో హద్దు వచ్చేస్తుంది. అతీతవృత్తి ఉండదు. పేరు, పదవి, గౌరవం ఈ భావాలన్నీ కలిసిపోతాయి. బేహద్‌వృత్తి కూడా తక్కువ అయిపోతుంది.
- శివబాబా పిల్లలైన మీరు ఎవరైనా పొరపాటు చేసినా వారికి దయ మరియు క్షమాభావంతో శిక్షణ ఇవ్వాలి. లేకపోతే ఒక చెవితో విని మరొక చెవితో వదిలేస్తారు. శిక్షణను ధారణ చేయరు. దయాభావన అంటే శుభభావన మరియు శుభకామన. ఇలా శిక్షణ ఇవ్వటం ద్వారా వారి కఠినహృదయం కూడా పరివర్తన అయిపోతుంది.
- ఎవరైనా దు:ఖం ఇచ్చినా తీసుకోకూడదు ఆశీర్వాదాలు ఇవ్వాలి మరియు దయాహృదయులు అవ్వాలి.ఇది ముందుగా మీ ఇంటిలో వారిపై ప్రయోగం చేయండి. అప్పుడు మీ ఇంటి యొక్క ప్రభావం మీ వీధిపై పడుతుంది, మీ వీధి యొక్క ప్రభావం పట్టణంపై పడుతుంది, పట్టణం యొక్క ప్రభావం దేశంపై పడుతుంది, దేశం యొక్క ప్రభావం ప్రపంచంపై పడుతుంది.
- ఇప్పుడు ప్రకృతి యొక్క అకస్మాత్తు విషయాల యొక్క ఆట ప్రారంభమయ్యింది. అకస్మాత్తుగా ఇప్పుడు భూకంపం వచ్చింది, లక్షల ఆత్మలు వెళ్ళిపోయాయి. అలాగే వేర్వేరు స్థానాలలో యాక్సిడెంట్‌లు అవ్వటం కూడా ప్రారంభమైపోయింది. గుంపులు గుంపులుగా ఒకే సమయంలో అనేకుల టికెట్ కట్ అవుతూ ఉంటుంది. కనుక మీరందరు కూడా ఎవరెడీగా ఉండాలి.
- పెద్ద పెద్ద సేవా ప్రోగ్రామ్స్ చేసి బాబా సందేశమైతే ఇస్తున్నారు. ఆ సందేశంలో బ్రహ్మాకుమారీలు మంచి కార్యం చేస్తున్నారు, బ్రహ్మాకుమారీలు మంచి జ్ఞానం ఇస్తున్నారు అనేంత వరకు తీసుకువచ్చారు కానీ ఇది పరమాత్మ జ్ఞానం, పరమాత్మ మాట్లాడుతున్నారు, పరమాత్మ నుండి వారసత్వం తీసుకోవాలి అని శివపరమాత్మను ప్రత్యక్షం చేయాలి.
- మీలో ఎప్పుడైనా బలహీనత వచ్చినా కానీ రానివ్వకండి. బలహీనత అనే ద్వారాన్ని రెండు తాళాలు వేసి గట్టిగా మూసేయండి. 1. స్మృతి అనే తాళం 2. మనస్సుని సేవలో బిజీగా

ఉంచుకునే తాళం. ఈ రెండు సర్వశక్తివంతమైన తాళాలు వేస్తే ఏ మాయ బలహీనత రూపంలో మీ దగ్గరకి రాదు.

- పరమాత్ముని సాంగత్యమనే రంగు చాలా గొప్పది. దీనికి గుర్తుగానే భక్తిలో సత్సంగానికి మహిమ జరుగుతుంది. సత్సాంగత్యం అంటేనే పరమాత్ముని సాంగత్యం. ఈ సాంగత్యంలో ఉండటం ద్వారా పరమాత్మ ఎలా అయితే ఉన్నతోన్నతమైనవారో అలాగే మీరు కూడా ఉన్నతోన్నతమైన పవిత్ర మహానాత్ములుగా, పూజ్యాత్ములుగా అవుతారు.
- ధైర్యాన్ని ఎప్పుడు వదలకూడదు. ధైర్యంతో ఒక అడుగు మీది. వేల అడుగుల సహాయం బాబాది. సర్వశక్తివంతుడైన బాబా మీకు సహాయకారి, బాబా కంబైండ్‌గా ఉన్నారు, సదా హాజరై ఉంటారు కనుక ఎటువంటి కఠిన సంస్కారాన్ని తొలగించుకోవటంలోనైనా ధైర్యాన్ని వదలకండి. ధైర్యమే మీ శ్వాస.
- ఇతరుల బలహీన స్వభావాలు, సంస్కారాల ప్రభావం మనపై పడకూడదు. " నేను మాస్టర్ సర్వశక్తివాన్ " ఆత్మను కనుక ఈ బలహీన సంస్కారాల ప్రభావం నాపై పడకూడదు అనుకోవాలి. వీటి నుండి రక్షించుకునే సాధనం – శివబాబా యొక్క ఛత్రఛాయలో బాబాతో కంబైండ్‌గా ఉండటం. బాబా ఇచ్చే శ్రేష్ఠ సలహాయే బాబా యొక్క ఛత్రఛాయ.
- శివబాబా సేవలో ప్రత్యక్షఫలం రావాలంటే మనం ఏ సేవ చేస్తున్నా, ఉపన్యాసం చెప్తున్నా, కోర్స్ చెప్తున్నా మనం చెప్పే జ్ఞానం ద్వారా వినే వారి నోటి ద్వారా కూడా బాబా, బాబా అనే మాట రావాలి. ఒక శక్తి అని కూడా కాదు, బావుంది అని కూడా కాదు కానీ బాబా నా వారు అని అనుభవం చేసుకోవాలి.
- కొంతమంది మాతలు కఠినమైన బంధనాలలో ఉంటూ కూడా గుప్తంగా బాబాని జ్ఞాపకం చేసుకుంటూ తమ సంపాదన చేసుకుంటున్నారు. ఇంట్లో మిగతావారు నిద్రపోతున్నా వీరు లేచి బాబాని జ్ఞాపకం చేస్తున్నారు ఇటువంటి వారి చరిత్ర చాలా విచిత్రంగా ఉంటుంది. ఇటువంటి పిల్లలకు ప్రత్యేకమైన సమయంలో బాబా శక్తి కిరణాలు ఇస్తారు.
- సదా అదృష్టవంతమైన, సంతోషవంతమైన ముఖం కలిగినవారిగా ఉండాలి. ఆవేశపూరితమైన ముఖం కలిగినవారిగా ఉండకూడదు. మీరు ఎంత పనిలో బిజీగా ఉన్నా, ఎవరి పొరపాటు అయినా సరి చేస్తున్నా ఆ సమయంలో కూడా మీ ముఖం ఆవేశపూరితంగా, మీ మాట ఆవేశపూరితంగా ఉండకూడదు.
- శివబాబా స్నేహమనేది ఒక ఛత్రఛాయ. ఈ ఛత్రఛాయలో ఉండటం ద్వారా సదా రక్షణగా ఉంటారు. స్నేహం ఎటువంటి పర్వతంవంటి పరిస్థితినైనా రాయిగా చేస్తుంది. భగవంతుడిని స్నేహితునిగా చేసుకుంటే స్నేహితుని సంబంధం ద్వారా ఏ సమస్యని అయినా సహజంగా చేసుకోగలరు.

- పరమాత్మ పిల్లలంటే మాయకు కూడా చాలా ప్రేమ కనుక అది వస్తూ ఉంటుంది. కానీ మాయ పని రావటం. మీ పని - దూరం నుండే తరిమేయటం. కానీ మీరు మాయా ప్రభావంలోకి వచ్చేసి బాబా ఇంకా బాగా ఆలశ్యం అనే బోర్డ్ పెట్టలేదు కదా సమయానికి మేము తయారైపోతాం అని ఆలోచిస్తూ మాయకు మర్యాద చేస్తున్నారు అందువలనే అది మిమ్మల్ని వదలటం లేదు.
- సత్యమైన మనస్సు, స్వచ్ఛమైన మనస్సు, విశాలమైన మనస్సుతో ఉంటే ఏ సమయంలోనైనా, ప్రపంచ పరిస్థితులు ఏవిధంగా ఉన్నా కానీ మీ అందరికి బాబా పప్పు - రొట్టె పెడతారు. నాలుగు రకాల కూరలైతే పెట్టరు. ఆ సమయంలో ఆ పప్పు, రొట్టె తినండి, భగవంతుని పాటలు పాడుకుంటూ ఉండండి.
- విఘ్నాన్ని విఘ్నంగా భావించండి మరియు విఘ్నానికి నిమిత్తమైన ఆత్మని విఘ్నకారి ఆత్మగా చూడకండి.వారిని సదా పాఠం చదివించే మరియు ముందుకి తీసుకువెళ్ళే నిమిత్త ఆత్మగా భావించండి. ఎలా అయితే నిందించేవారే మిత్రులు అని అంటారు కదా అలాగే విఘ్నాలను దాటించి అనుభవీగా చేసేవారు శిక్షకులు అవుతారు కదా! పాఠం చదివించారు కదా!
- శివబాబా ఇచ్చే అన్నింటికంటే గొప్ప ఖజానా - " జ్ఞానధనం ". దీని ద్వారా ముక్తి, జీవన్ముక్తి ప్రాప్తి లభిస్తుంది. యోగఖజానా ద్వారా సర్వశక్తులు ప్రాప్తిస్తాయి. ధారణ యొక్క ఖజానా ద్వారా సర్వగుణాలు ప్రాప్తిస్తాయి. సేవ యొక్క ఖజానా ద్వారా సర్వుల నుండి ఆశీర్వాదాలు మరియు సంతోషం ప్రాప్తిస్తాయి.
- బ్రహ్మాబాబా అంతిమంలో పిల్లలందరికీ 3 మాటలు కానుకగా ఇచ్చారు. 1. నిరాకారి 2. నిరహంకారి 3. నిర్వికారి. మనస్సులో నిరాకారి అంటే ఆత్మికస్థితిలో ఉండాలి. మాటలో నిరహంకారి అంటే ఏ విధమైన అహంకారం ఉండకూడదు. కర్మలో నిర్వికారి అంటే ఏ విధమైన వికారీ గుణాలు ఉండకూడదు.
- ఇప్పుడు చాలా ప్రమాదకరమైన సమయం రానున్నది. ఆ సమయంలో శాంతిశక్తి ద్వారా బాబా యొక్క ప్రేరణను గ్రహించేశక్తి చాలా అవసరం. ఆ సమయంలో స్థూల సాధనాలు అంటే టెలిఫోన్, వైర్‌లెస్, కంప్యూటర్ ..... మొ॥వి పనిచేయవు. కనుక ఆ సమయంలో భగవంతుని ప్రేరణ అందుకోవాలంటే మనస్సు చాలా స్వచ్ఛంగా మరియు స్పష్టంగా ఉండాలి.
- ఏ పనిలో అయినా మనం ధృడమైన సంకల్పం పెట్టుకోవటం ద్వారా ఆ పనిలో సఫలతను పొందగలము. ఆ సంకల్పంలో కొద్దిగా కూడా బలహీనత రానివ్వకూడదు. ఎందుకంటే మాయ పని - మిమ్మల్ని ఓడింపచేయటం కానీ మీ పని - మాయపై విజయం సాధించి బాబాకి కంఠహారంగా అవ్వటం.
- క్రొత్తగా వచ్చిన పిల్లలకు బాబా చెప్తున్నారు - ఇప్పుడు చాలా సమయం గడిచిపోయింది, చాలా కొంచెం సమయం మిగిలి ఉంది కనుక తీవ్ర పురుషార్థం చేయాలి. ఇప్పుడు పురుషార్థంలో

నడవటం కాదు ఎగరాలి. ఎగిరేకళ యొక్క పురుషార్థం ద్వారా ఆలశ్యంగా వచ్చినా కానీ బాబా నుండి పూర్తి వారసత్వం తీసుకోగలరు.

- ధనం యొక్క శక్తి అంటే జ్ఞాన ధన శక్తి, జ్ఞాన ధనం, స్థూల ధనం యొక్క ప్రాప్తిని స్వతహాగా చేయిస్తుంది. ఎక్కడ జ్ఞాన ధనం ఉంటుందో, అక్కడ ప్రకృతి స్వతహాగా దాసీ అవుతుంది. స్థూల ధనం అనేది ప్రకృతి యొక్క సాధనాల కొరకే కదా! జ్ఞాన ధనం ద్వారా ప్రకృతి యొక్క సర్వ సాధనాల స్వతహాగానే ప్రాప్తిస్తాయి. అందువలన జ్ఞాన ధనం అన్ని ధనాలకు రాజు.
- నడుస్తూ, తిరుగుతూ బాబా ఇచ్చిన స్వమానాల మాలను త్రిప్పుకుంటూ ఉండండి. ఎందుకంటే విశ్వంలోకెల్లా సర్వశక్తివంతుడు మీ ఒక్కొక్కరికి అనేక స్వమానాలు ఇచ్చారు. ఈ స్వమానాల శక్తిని తగ్గించే శక్తి ఎవరికీ లేదు. సత్యయుగంలో రాజ్యభాగ్యం లభిస్తుంది కానీ స్వమానాలనేవి సంగమయుగం యొక్క దానం.
- గర్వంగా మాట్లాడి ఇతరుల మనస్సుని బాధపెట్టడం కూడా దు:ఖం ఇచ్చిన జాబితాలోకి వస్తుంది. కనుక వేళాకోళం కూడా ఆత్మీయతను మించి చేయకూడదు. మాటలో సత్యత, మధురత ఉండాలి, అదే వాచా పవిత్రత. స్వయం విశేషతలతో సంపన్నంగా అవ్వండి, మీ స్వభావంలో తేలికతనం తీసుకురండి. సదా ఒకని శ్రేష్ఠ సలహాపైనే నడవండి.
- ఎప్పుడైతే శివబాబా పిల్లలైన మీరు క్రోధాన్ని జయిస్తారో అప్పుడే బాబా ప్రత్యక్షత జరుగుతుంది. ప్రతి ఒక్కరి హృదయంలో బాబాపై స్నేహమనే జెండా ఎగురుతుంది. ప్రతి ఒక్కరు మా బాబా వచ్చారు, మధురమైన బాబా వచ్చారు అనే పాట పాడతారు మరియు బాబా దగ్గర చాలా క్యూ ఉంటుంది.
- విఘ్నాలు రావటం అనేది కూడా డ్రామాలో నిర్ణయించబడి ఉంది. రావల్సిందే మరియు వస్తూనే ఉంటాయి ఎందుకంటే ఈ విఘ్నాలు మరియు పరిక్షలు అనేవి అనుభవీగా చేస్తాయి.దానిని విఘ్నంగా భావించకుండా, అనుభవం యొక్క ఉన్నతి అవుతుంది అనే భావంతో చూస్తే ఉన్నతి యొక్క అనుభవం అవుతుంది. దీని ద్వారా ఇంకా ముందుకి వెళ్ళాలి.
- కొంతమంది పిల్లలు విషయాల కారణంగా మాకు అక్కడక్కడ ఆవేశమైన మాట వచ్చేస్తుంది, కోపం వచ్చేస్తుంది అని అంటున్నారు కానీ అటువంటి విషయాలు ఎదురుగా వచ్చినప్పుడే విజయీ అయ్యే అవకాశం లభిస్తుంది. విషయాల పని రావటం కానీ ఆ విషయాలకు అతీతమై విజయీ అవ్వటమనేది మీ జ్ఞానం.
- అంతిమసమయంలో ప్రతి ఒక్క మణి ద్వారా బాప్‌దాదా కనిపిస్తారు. మహారథులలో కూడా కనిపిస్తారు మరియు అంతిమంలో బాబాని తెలుసుకుని ముందుకి వెళ్ళేవారిలో కూడా కనిపిస్తారు మరియు ప్రతి ఒక్కరి నోటి నుండి బాబా,బాబా అనే మాట వస్తుంది. ఈ అనుభవాన్నే భక్తులు భగవంతుడు సర్వవ్యాపి అన్నారు.

- శివబాబా పిల్లలైన మీరు సదా సౌభాగ్యవంతులు. ఎందుకంటే మీకు అవినాశి బాబా ద్వారా లభించిన సౌభాగ్యం. సౌభాగ్యానికి గుర్తు తిలకం మరియు గాజులు. మీరు సదా బాబా యొక్క స్మృతి తిలకధారులు మరియు మర్యాద అనే కంకణధారులు మరియు సదా దివ్యగుణాలనే నగలతో అలంకరించబడిన ఆత్మలు.
- మీరు సత్యమైన వజ్రంగా, ఫరిస్తాగా అయినప్పుడు మీ యొక్క ఫరిస్తా స్వరూపంలో అష్టశక్తులు కనిపిస్తాయి. ఎలాగైతే ఆ వజ్రంలో కిరణాలు రూపంలో రంగులుగా కనిపిస్తాయో అలాగే మీరు కూడా వజ్రం అంటే ఫరిస్తా రూపంగా అయితే మీ నుండి అష్టశక్తుల యొక్క కిరణాలు అనుభవం అవుతాయి.
- మొదటి విషయం – లౌకికం మరియు అలౌకికంలో, కర్మ మరియు సంబంధం రెండింటిలో స్వార్ధభావం నుండి ముక్తులుగా అవ్వాలి. రెండవ విషయం – వెనుకటి జన్మల కర్మలఖాతా లేదా వర్తమాన పురుషార్ధం యొక్క బలహీనత కారణంగా ఏ రకమైన వ్యర్ధ స్వభావ, సంస్కారాలకు వశం అవ్వటం నుండి ముక్తి అవ్వాలి.
- సత్యతశక్తి ఉన్నవారు సదా నాట్యం చేస్తూ ఉంటారు, ఎప్పుడూ వాడిపోరు, అలజడి అవ్వరు, భయపడరు, బలహీనం అవ్వరు.సత్యతాశక్తి ఉన్నవారు సదా సంతోషంతో నాట్యం చేస్తూ ఉంటారు. శక్తిశాలిగా ఉంటారు మరియు ఎదుర్కొనేశక్తి ఉంటుంది అందువలన భయపడరు. సత్యం బంగారంతో సమానం మరియు అసత్యం మట్టితో సమానం.
- మురళీ వింటే ఎంత నషా ఉంటుంది! సాధారణ రీతిగా, నియమానుసారం చెప్పేవారు చెప్తున్నారు మరియు వినేవారు వింటున్నారంటే అంత నషా అనుభవం అవ్వదు. నేను భగవంతుని విద్యార్థిని, మా టీచర్ శివబాబా అనే స్మృతిని స్వరూపంలోకి తీసుకువచ్చి వినండి అప్పుడు అలౌకిక నషా అనుభవం అవుతుంది.
- దివ్యబుద్ధి యొక్క వరదానం అందరికీ లభించింది. సమస్యకి వశమై, పరిస్థితికి వశమై లేదా ఆత్మల సాంగత్యానికి వశమై, మాయ ద్వారా మన్మతానికి వశమై ఆ సమయంలో పరవశం అయిపోతున్నారు కానీ మరలా సమయం, పరిస్థితి, సాంగత్యం యొక్క ప్రభావం, మన్మతం యొక్క ప్రభావం తొలగిపోయినప్పుడు దివ్యబుద్ధి పనిచేస్తుంది.
- పవిత్ర ఆత్మ సదా ప్రతి కర్మలో అంటే దినచర్య యొక్క ప్రతి కర్మలో యదార్ధంగా, యుక్తీయుక్తంగా ఉంటుంది. అందువలనే వారికి ప్రతి కర్మకి పూజ జరుగుతుంది అంటే పూర్తి దినచర్యకి పూజ జరుగుతుంది. నిద్ర లేచింది మొదలు నిద్రపోయే వరకు రకరకాల కర్మల యొక్క దర్శనం ఉంటుంది.
- అమృతవేళలో నలువైపుల తమోగుణి వాతావరణం అణిగి ఉంటుంది. ఆ సమయంలో బ్రహ్మలోకనివాసి బాబా లైట్,మైట్ కిరణాలు విశేషంగా వరదాన రూపంలో పిల్లలకు ఇస్తారు

అందువలనే ఆ సమయాన్ని బ్రహ్మముహర్త సమయం అంటారు. అవ్యక్తవతనవాసి బ్రహ్మ అమృతవేళలో భాగ్యవిధాతరూపంలో వచ్చి అమృత బండారాన్ని పంచిపెడతారు.

- జ్ఞాని ఆత్మ, యోగి ఆత్మ, బాబా సమాన కర్మాతీత ఆత్మ – ఈ మూడింటిలో ఒకవేళ ఒక విశేషత అయినా లోపం ఉండటం అంటే బ్రాహ్మణ జీవితం యొక్క విశేషతల యొక్క అనుభవీగా కాకపోవటం అంటే సంపూర్ణ బ్రాహ్మణ జీవితం యొక్క సుఖం లేదా ప్రాప్తుల నుండి వంచితంగా ఉండిపోవటం.
- శ్రేష్ట ఆత్మలైన మీ యొక్క ప్రతీ సంకల్పంలో సర్వులకళ్యాణం యొక్క, శ్రేష్ట పరివర్తన యొక్క, వశీభూతుల నుండి స్వతంత్రంగా తయారు చేసే మనస్సు యొక్క ఆశీర్వాదాలు, లేదా సంతోషం యొక్క శుభాకాంక్షలు సదా స్వతహాగా కనిపించాలి. ఎందుకంటే మీరందరూ దాత అంటే దేవత అంటే ఇచ్చేవారు.
- నడుస్తూ, తిరుగుతూ, ప్రతి కర్మ చేస్తూ – స్థూల పని చేస్తున్నా, సేవాకార్యం చేస్తున్నా కానీ మొత్తం రోజంతా మననం జరుగుతూ ఉండాలి. వ్యాపారం చేస్తున్నా, లేదా ఆఫీసులో ఉ ద్యోగం చేస్తున్నా లేదా సేవాకేంద్రంలో సేవ చేస్తున్నా కానీ ఏ సమయంలో అయినా బుద్ధికి కొంచెం తీరిక దొరికితే ఆ సమయంలో మీ మననశక్తి యొక్క అభ్యాసాన్ని మాటిమాటికి చేయండి.
- విస్తారాన్ని సారంలోకి తీసుకురావటమే సహనశీలత. విఘ్నాలను, సమస్యలను స్వయం యొక్క మనస్సులో లేదా ఇతరుల ముందు విస్తారం చేయటం అంటే పర్వతంగా చేసుకోవటం. విస్తారంలోకి వెళ్ళకుండా క్రొత్తదేమీ కాదు అని బిందువు పెట్టి బిందువుగా అయ్యి ముందుకు వెళ్ళాలి దీనినే విస్తారాన్ని సారంలోకి తీసుకురావటం అని అంటారు.
- స్మృతి అనేది బ్రాహ్మణ జీవితానికి భోజనం అదేవిధంగా సేవ కూడా భోజనమే. భోజనం చేయకుండా ఎవరైనా ఉండగలరా? కానీ సమానత తప్పనిసరి. బుద్ధిపై భారం పడేటంత ఎక్కువగా సేవ చేయకండి, సోమరిగా ఉండేలా కూడా అవ్వకండి. భారం ఉండకూడదు మరియు సోమరితనం ఉండకూడదు; దీనినే సమానత అని అంటారు.
- ఇతరాత్మ ఏవిధంగా వ్యవహరించినా కానీ బాప్‌దాదా నుండి ప్రతి సమయం శుభాకాంక్షలు తీసుకునే మీరు సదా ప్రతి ఒక్కరికి సంతోషాన్ని ఇవ్వండి. వారు ముళ్ళు ఇచ్చినా కానీ మీరు ఆత్మిక గులాబి ఇవ్వండి. వారు దు:ఖం ఇచ్చినా కానీ సుఖదాత పిల్లలైన మీరు సుఖాన్ని ఇవ్వండి. అజ్ఞానికి అజ్ఞాని అవ్వకండి. సంస్కార, స్వభావాలకు వశమైన ఆత్మలకు మీరు వశీభూతులు కావద్దు.
- జోల పాడుతూ మిమ్మల్ని నిద్రింపచేసేది కూడా బాబాయే. బాబా ఒడిలో నిద్రపోండి అప్పుడు అలసట, అనారోగ్యం అన్నీ మర్చిపోతారు మరియు విశ్రాంతిగా ఉంటారు. రండి బాబా (ఆ

రామ్) అని ఆహ్వానించండి అప్పుడు విశ్రాంతి స్వతహాగానే వస్తుంది. ఒంటరిగా నిద్రపోతే ఏవేవో సంకల్పాలు వస్తాయి.బాబాతో పాటు స్మృతి అనే ఒడిలో నిద్రపోండి.

- స్మృతిలో కూర్చున్నప్పుడు మీ యొక్క ఏదోక శ్రేష్ఠస్వమానమనే సీట్‌పై కూర్చోండి. మంచం మీద నుంచి లేవగానే లేదా రోజంతా స్మృతి స్థానంలో అంటే యోగం గదిలో లేదా బాబా గదిలో కూర్చోవటమే కాదు. శరీరానికి యోగ్యమైన స్థానాన్ని ఎలాగైతే ఇస్తున్నారో అలాగే బుద్ధికి స్థితి అనే స్థానం ఇవ్వండి.
- దివ్యజన్మ తీసుకున్న బ్రాహ్మణులు తనువు ద్వారా సాధారణ కర్మ చేయకూడదు అదేవిధంగా మనస్సుతో సాధారణ సంకల్పాలు చేయలేరు, ధనాన్ని సాధారణ రీతిలో ఉపయోగించలేరు. ఎందుకంటే తనువు, మనస్సు, ధనం మూడింటికీ నిమిత్తులు. అందువలన యజమాని అయిన బాబా యొక్క ఆజ్ఞ లేకుండా ఏ కార్యంలో ఉపయోగించకూడదు.
- ఇప్పుడు ప్రపంచంలో నలువైపుల ఆత్మలందరు కొంతమంది తనువు యొక్క అనారోగ్యంతో, కొంతమంది మానసిక అశాంతితో, కొంతమంది పన్ను కట్టాలి అనే బాధతో, కొంతమంది కుటుంబ సమస్యలతో, కొంతమంది కుర్చీ అంటే తమ పదవి కోసం అశాంతితో ఉన్నారు కనుక ఆ ఆత్మలకు మీరు శాంతిని ఇవ్వాలి.
- స్వచింతన, జ్ఞానచింతన, శుభచింతకులుగా అయ్యే చింతనకు బదులు శరీర వ్యాధి యొక్క చింతన చేయటం నుండి కూడా ముక్తి అవ్వాలి. ఎందుకంటే ఎక్కువగా ప్రకృతి (శరీరం) యొక్క చింతన కూడా చింత రూపంలోకి మారిపోతుంది. దీని నుండి కూడా ముక్తి అవ్వటాన్నే కర్మాతీతస్థితి అంటారు.
- బ్రహ్మాబాబా తనను ఎదుర్కొనేవారిని కూడా మధురత మరియు శుభభావన, శుభకామన ద్వారా సహనశీలత యొక్క పాఠాన్ని చదివించారు. దాని ద్వారా ఈరోజు ఎదుర్కునేవారు, రేపు క్షమించమని అడిగేవారు. వారి నోటి నుండి కూడా బాబా అంటే బాబాయే అనే మాట వచ్చేది. దీనినే సహనశీలత ద్వారా విఘ్నాలను దాటడం అని అంటారు.
- బాబా పిల్లలను సదా తన కంటే ముందు ఉంచుతారు. సదా పిల్లల యొక్క గుణాలను పాడుతూ ఉంటారు. ప్రతీ రోజూ దయతో లేదా ప్రేమతో మనకి ప్రియస్మృతులు చెప్పటానికి పరంధామం నుండి సాకారవతనానికి వస్తారు. అక్కడి నుండి పంపించటం లేదు వచ్చి చెప్తున్నారు. రోజూ ప్రియస్మృతులు లభిస్తున్నాయి కదా! ఇంత శ్రేష్ఠసన్మానాన్ని మరెవ్వరూ ఇవ్వలేరు.
- శ్రేష్ఠ ఆత్మలైన మీరందరు ఈ రథానికి (శరీరం) సారథులు. రథాన్ని నడిపించే ఆత్మయే సారథి. ఈ స్మృతి స్వతహాగానే రథం అంటే దేహం నుండి అతీతం చేస్తుంది. ఏ రకమైన దేహాభిమానానికి అయినా అతీతం చేస్తుంది. దేహాభిమానం లేకపోతే సహజంగా యోగయుక్తులు అయిపోతారు మరియు ప్రతి కర్మలో యోగయుక్తులు, యుక్తీయుక్తులుగా స్వతహాగానే అయిపోతారు.

- సదా యోగయుక్తంగా, యుక్తీయుక్తంగా ఉండాలంటే విధి – సారథిగా అవ్వటం. సారథి అయిన వారు ఏది వినినా, చూసినా, చేసినా స్వతహాగానే సాక్షిగా ఉంటారు. సాక్షిగా అయ్యి చూస్తారు, ఆలోచిస్తారు, చేస్తారు మరియు అన్నీ చేస్తూ కూడా నిర్లేపిగా ఉంటారు అంటే మాయ ఏమీ అంటుకోదు.
- ఇక్కడ తక్షణ వ్యాపారం. భక్తిలో అయితే లభిస్తుంది, లభిస్తుంది అని ఎదురుచూడాల్సి వస్తుంది, భక్తిలో అయితే ఎప్పుడో కానీ బాబా అయితే ఇప్పుడే తీస్కోండి అంటున్నారు. ఇక్కడకి రాగానే తక్షణం సాక్షాత్కారం అయిపోతుంది అని ఆది స్థాపనలో కూడా మీ గురించి ప్రసిద్ధత ఉండేది మరియు అలాగే అయ్యేవి కూడా. అంటే తక్షణ వ్యాపారం ఇప్పటి నుండే మొదలైంది.
- మనసాసేవ అనేది అందరు చేయవచ్చు. అంటే క్రొత్తవారు, పాతవారు, మహారథులు, గుఱ్ఱపు సవారీలు, కాలిబలం వారు అందరు చేయగలరు. ఈ సేవ పెద్దవారు చేస్తారు, మేము చిన్నవారము, మేము అనారోగ్యంతో ఉన్నాము, మాకు సాధనాలు లేవు ఇలా ఏ ఆధారం అవసరం లేదు. ఈ సేవ చిన్న, చిన్న పిల్లలు కూడా చేయగలరు.
- శివబాబా ప్రతి బిడ్డ యొక్క ముఖాన్ని బాప్‌దాదా ముఖాన్ని చూపించే దర్పణంగా అవ్వాలనుకుంటున్నారు. మీ యొక్క దర్పణంలో “ బాబా ” కనిపించాలి. పరమాత్మ కనిపించే దర్పణం ప్రపంచంలో ఎక్కడా లేదు. విచిత్ర దర్పణంగా అవ్వండి. ఎవరు చూసినా బాప్‌దాదా కనిపించాలి. ఎవరి ద్వారా విన్నా బాప్‌దాదా యొక్క ధ్వని రావాలి.
- ఇప్పుడిక బాగా ఆలశ్యం అనే బోర్డ్ పెట్టే సమయం కానీ క్రొత్తగా వచ్చిన పిల్లలకు ఒక విశేషమైన వరదానం ఇస్తున్నారు – ఈ కొద్ది సమయంలో ఒక్కొక్క సెకను సఫలం చేసుకోండి ఎందుకంటే కొద్ది సమయంలో చాలా పొందాలి. ఒక సెకను కూడా వ్యర్థంగా పోగొట్టుకోకూడదు. కర్మ వదలకూడదు కానీ కర్మలో యోగాన్ని కలిపి సమానతను ఉంచుకోవాలి.
- ఏ పరిస్థితి వచ్చినా కానీ స్మృతిస్వరూప ఆత్మ సమర్థంగా ఉంటుంది ఎందుకంటే పరిస్థితిని ఆటగా భావిస్తుంది; ఎప్పుడూ భయపడరు. ఎంత పెద్ద పరిస్థితి అయినా కానీ సమర్థ ఆత్మకు గమ్యానికి చేర్చేటందుకు అవి మార్గమధ్య దృశ్యాలవంటివి. గమ్యం యొక్క మధ్యలోని ఈ దృశ్యాలను అనేకసార్లు దాటాము అని వారికి స్మృతి ఉంటుంది; క్రొత్తేమీ కాదు అనుకుంటారు.
- ఎవరైనా జ్ఞానం గురించి వాదన చేసేవారు వస్తే కనుక వారు వాణీ ద్వారా ఇంకా ఎక్కువ వాదనలోకి వచ్చేస్తారు కనుక వారిని స్మృతిలో కూర్చోబెట్టి శాంతిశక్తి యొక్క అనుభవం చేయిస్తారు కదా! ఒక సెకను అయినా వారికి స్మృతి ద్వారా శాంతిశక్తి యొక్క అనుభవం చేయిస్తే వారే తమ వాదవివాదాల బుద్ధిని శాంతిశక్తి యొక్క అనుభూతి ముందు సమ్పరణ చేసేస్తారు.
- ఆత్మలను అలజడుల నుండి విడిపించడానికి నిమిత్తం అవ్వండి. ఎందుకంటే మనస్సు యొక్క అలజడి మీరు మెడిటేషన్ (యోగం) ద్వారా తొలగించగలరు. వైద్యులు తమ పని చేస్తారు,

వైజ్ఞానికులు తమ పని చేస్తారు, గవర్నమెంట్ తన పని తాను చేస్తుంది కానీ మీ పని - మనస్సు యొక్క అలజడి మరియు భయాన్ని తొలగించటం. భయం యొక్క జీవితం నుండి విముక్తి అయ్యేవిధంగా చేయాలి.

- ఎలాగైతే మాతలకు, కుటుంబంలో ఉండేవారికి పెద్ద పిల్లలతో అంతగా ప్రేమ ఉండదు కానీ మనవలు, మునిమనవలతో చాలా ప్రేమ, మోహం ఉంటుంది. అలాగే శివబాబా పిల్లలైన మీకు పంచవికారాలనే మహాభూతాల యొక్క మహారూపాలతో ప్రేమ తగ్గిపోయింది కానీ ఈ వికారాల యొక్క పుత్రులు అనగా అంశమాత్రంగా, వంశమాత్రంగా ఉన్న వాటిపై ఇప్పటికీ ప్రేమ ఉంది.
- ప్రతి రోజు శివబాబా అమృతవేళ సమయంలో " అమరభవ " అనే వరదానాన్ని ఇస్తున్నారు. అమరభవ అంటే భగవంతుడిని తెలుసుకున్న ఈ జీవితంతో సదా జీవించండి. మధ్యలో వదిలేయకండి అనే వరాన్ని ఇస్తున్నారు. కనుక ప్రతి రోజు " నేను అమరుడైన బాబా యొక్క సంతానాన్ని అనే వరదానాన్ని స్మృతి ఉంచుకోవాలి.

# 5 5 5 5 5 5

# అయిదు మాటల్లో శివపరమాత్మ మహావాక్యాలు

- వ్యర్థం మరియు సాధారణ మాటలు యొక్క రకరకాల రూపాలను చూసారు. 1.హద్దు దాటి వేళాకోళం చేయటం 2. దెప్పిపొడుస్తున్నట్లు మాట్లాడటం 3. అక్కడి సమాచారం, ఇక్కడి సమాచారం ప్రోగుచేసి వినటం మరియు వినిపించడం. 4. కొంచెం సేవా సమాచారం మరియు సేవా సమాచారంతో పాటు సేవాసహయోగుల బలహీనతల చింతన, ఇది మిక్స్‌ఛట్నీ మరియు 5. అయుక్తీయుక్త మాటలు అంటే బ్రాహ్మణుల డిక్షనరీలో లేని మాటలు
- రోజంతా ఏ స్మృతిలో ఉత్సాహ, ఉల్లాసాలతో ఉండాలి అని ఉత్సాహ, ఉల్లాసాల యొక్క వెరైటీ పాయింట్స్‌ను అమృతవేళ బయటికి తీయండి. ఆ ఉత్సాహ, ఉల్లాసాల యొక్క రకరకాల పాయింట్స్‌ని మీరు వ్రాసుకోండి. డైరీలో కూడా వ్రాసుకోండి మరియు బుద్ధిలో కూడా వ్రాసుకోండి. బుద్ధిలోకి రానప్పుడు డైరీలో చూసుకోండి. ఇటువంటి వెరైటీ పాయింట్స్ ప్రతి రోజు క్రొత్త ఉత్సాహ, ఉల్లాసాలను పెంచుతాయి.
- అప్పుడప్పుడు తెల్లబట్టలకు బదులు రంగు బట్టలు జ్ఞాపకం వస్తున్నాయా! ఎందుకంటే తెల్లబట్టలు తొందరగా మురికి అయిపోతాయి.ఆఫీస్‌కి వెళ్తున్నప్పుడు మరే ఇతర స్థానాలకు వెళ్తున్నప్పుడు మీరు ఏవైతే దుస్తులు వేసుకుంటున్నారో వాటిని బాప్‌దాదా నిషేధించడంలేదు కానీ ఇది మీ విదేశీ సంస్కృతి, ఇది నా వ్యక్తిత్వం అనేవిధంగా, ఆ వృత్తితో వేసుకోకండి. సేవాభావంతో వేసుకోండి కానీ వ్యక్తిత్వ లక్ష్యం ఉండకూడదు, బ్రాహ్మణజీవితం యొక్క లక్ష్యం ఉండాలి.
- ప్రతి బిడ్డ యొక్క బాధ్యత బాప్‌దాదా సదాకాలికంగా తీసుకున్నారు. పొరపాటున కూడా మీరు బాధ్యత తీసుకోకండి. అప్పుడు చూడండి సఫలత మీ చరణాల వద్ద ఎలా ఉంటుందో! సఫలతయే స్వయంగా మీ కంఠహారం అయిపోతుంది, మీ పాదాలు తాకుతుంది. బ్రాహ్మణుల దగ్గరికి తప్ప సఫలత మరెక్కడికీ వెళ్ళలేదు. ఇది సంగమయుగీ వరదానం. బాబా యొక్క బాధ్యతను మీపై పెట్టుకోకండి చాలు అంతే.
- శంకరుడు అంటే అశరీరి తపస్వీరూపం. వికారాల రూపీ సర్పాలను కంఠహారంగా చేసుకున్నారు. శంకరుడు అంటే ఉన్నతస్థితి మరియు ఉన్నతాసనధారి. మూడవ కన్ను అంటే సంపూర్ణత యొక్క కన్ను, సంపన్నత అనే కన్ను. ఎప్పుడైతే తపస్వీలైన మీరు సంపన్న, సంపూర్ణస్థితి ద్వారా విశ్వపరివర్తనా సంకల్పం చేస్తారో అప్పుడు ప్రకృతి కూడా సంపూర్ణ అలజడి యొక్క నాట్యం చేస్తుంది. ఉపద్రవాలను తీసుకువచ్చే నాట్యం చేస్తుంది.

- కేవలం భావన కలిగినవారిగానే కాదు, జ్ఞానిగా కూడా అవ్వండి. ప్రకృతి యొక్క జ్ఞానిగా కూడా అవ్వండి. కేవలం ఆత్మ యొక్క జ్ఞానమే కాదు, ఆత్మ, పరమాత్మ మరియు ప్రకృతి, దీనిలో డ్రామా కూడా వచ్చేస్తుంది మూడింటి  జ్ఞానం కావాలి. ఎక్కడికి వెళ్తున్నారు మరియు మీ కొరకు ఏమి ధ్యాస ఉండాలో ఆ ప్రకృతి యొక్క జ్ఞానం లేకపోయినా జ్ఞానసాగరులు కాదు. స్థానం యొక్క, వ్యక్తి యొక్క, స్థితి యొక్క మూడింటి జ్ఞానం ఉండాలి.
- డైరెక్ట్ ఆత్మలైన మీకు అంటే డైరెక్ట్ రచనకు అనేక జన్మలకు జీవన్ముక్తి వారసత్వం లభిస్తుంది. ఇతరాత్మలకు జీవన్ముక్తి యొక్క వారసత్వం ఇంత సమయం లభించదు. మీకు అర్ధకల్పం జీవన్ముక్తి లభిస్తుంది మరియు ఇతరాత్మలకు అయితే జీవన్ముక్తి మరియు జీవనబంధన రెండూ అర్ధకల్పంలోనే లభిస్తాయి. అది కూడా ద్వాపరయుగంలోని ఆది ఆత్మలకే. వెనుక వచ్చే ఆత్మలకైతే కొన్ని జన్మలలోనే రెండూ (జీవన్ముక్తి - జీవనబంధన) లభిస్తాయి.
- ప్రసన్నచిత్ ఆత్మలు ప్రతి కర్మ చేస్తూ, చూస్తూ, వింటూ, ఆలోచిస్తూ కూడా ఏది జరుగుతుందో అది నా కొరకు మంచిదే మరియు సదా మంచే జరుగుతుంది అని అనుకుంటారు. ప్రశ్నచిత్ ఆత్మ ఎందుకు? ఏమిటి?ఇలా, అలా... అనే అలజడి స్వయాన్ని నిశ్చింత నుండి చింతలోకి తెస్తుంది. నిశ్చింత ఆత్మ చెడుని కూడా మంచిలోకి పరివర్తన చేసుకుంటుంది, అందువలన వారు సదా ప్రసన్నంగా ఉంటారు.
- ఆత్మిక వైబ్రేషన్స్ వ్యాపింపచేయాలంటే మీ మనస్సు మరియు బుద్ధిలో వ్యర్ధ వైబ్రేషన్స్ సమాప్తి చేయాలి అప్పుడే ఆత్మిక వైబ్రేషన్స్ వ్యాపింపచేయగలరు. వ్యర్ధతరంగాలు ఆత్మిక తరంగాల ముందు గోడవలె అయిపోతాయి. సూర్యుడు ఎంత ప్రకాశమైనా కానీ ఎదురుగా గోడ అడ్డు వస్తే, మేఘాలు వస్తే సూర్యుని ప్రకాశాన్ని ప్రజల్వితం కానివ్వవు అదేవిధంగా పక్కా అయిన గట్టి వైబ్రేషన్స్ గోడ వంటివి, తేలికపాటి వైబ్రేషన్స్ మేఘాల వంటివి. ఇవి ఆత్మిక తరంగాలను ఆత్మల వరకు చేరనివ్వవు.
- నెంబర్‌వన్ ఆత్మ యొక్క గుర్తు - ప్రతి శ్రేష్టకర్మలో నేనే నిమిత్తంగా అయ్యి ఇతరులకు ఆ కార్యం సాధారణంగా చేసేటందుకు  నేను ఉదాహరణగా అవ్వాలి అనుకుంటారు. ఇతరులను చూడటం అంటే చిన్నవారినైనా, పెద్దవారినైనా, సమానంగా ఉన్నవారినైనా కానీ ఇతరులను చూసి మొదట వీరు తయారైతే నేను తయారవుతాను అని అనుకుంటే ఎవరైతే తయారయ్యారో వారే మొదటినెంబర్ అవుతారు కదా! అప్పుడు మీరు స్వతహాగానే నెంబర్‌వార్ అయిపోతారు.
- మాయ యొక్క అతిసూక్ష్మ స్వరూపాలను తెలుసుకోవటంలో కూడా మోసపోతారు. మాయ ఎంత సూక్ష్మ రూపాన్ని ధరిస్తుందంటే అసత్యాన్ని  సత్యంగా అనుభవం చేయిస్తుంది. అది పూర్తిగా అసత్యం కానీ బుద్ధిని ఎలా మార్చేస్తుందంటే సత్యమైన తెలివిని, అనుభూతి శక్తిని మాయం చేసేస్తుంది. గారడీ మంత్రానికి ఎలా అయితే పరవశం అయిపోతారో అలాగే అనుభూతిశక్తిని మాయం చేసే రాయల్‌మాయ సత్యాన్ని అర్ధం చేసుకోనివ్వదు.

-  ప్రతి నెల లేదా ప్రతి 15 రోజులకు ఏదోక విశేషగుణం లేదా ఏదోక విశేష శక్తిని స్వయంలో ప్రయోగించి చూడండి. ఎందుకంటే సంఘటనలో లేదా సంబంధ, సంపర్కాలలో పరీక్షలైతే వస్తూనే ఉంటాయి కనుక మొదట మీపై ప్రయోగం చేసి పరిశీలించుకోండి. ఏ పరీక్ష వచ్చినా, ఏ శక్తి లేదా ఏ గుణం ప్రయోగించాలనే లక్ష్యం పెట్టుకున్నారో దానిలో ఎంత వరకు సఫలత వచ్చింది? మరియు ఎంత సమయంలో సఫలత వచ్చింది? అని చూసుకోండి.
-  విజ్ఞాన సాధనాలను కూడా మొదట ఉదాహరణ రూపంలో ప్రయోగిస్తారు తర్వాత విశాలరూపంలో ప్రయోగిస్తారు.అలాగే మీరు కూడా మొదట స్వయంపై ఉదాహరణగా ఉపయోగించండి, అప్పుడు ప్రయోగం చేయాలనే ఆసక్తి పెరుగుతుంది మరియు మనస్సు, బుద్ధి దీనిలో బిజీగా ఉంటాయి. అప్పుడిక చిన్నచిన్న విషయాలలో ఏదైతే సమయం, శక్తులు ఉపయోగిస్తున్నారో అవి పొదుపు అవుతాయి కదా! అప్పుడు సహజంగానే అంతర్ముఖి స్థితి తన వైపు ఆకర్షించుకుంటుంది.
-  అక్కడక్కడ భక్తులు శివుని ప్రతిమకు కిరీటం పెడతారు ఎందుకంటే బాబా కిరీటధారులుగా తయారుచేసారు కనుక అక్కడక్కడ కిరీటం చూపిస్తారు. కానీ బాబా ఎప్పుడు కూడా రత్నజడిత, బంగారు లేదా వెండి కిరీటధారిగా అవ్వరు. ఎందుకంటే కిరీటాన్ని ప్రత్యక్షంగా మస్తకంపై పెట్టుకుంటారు. నిరాకార బాబాకి మస్తకం ఉందా? శరీరమే లేకపోతే కిరీటాన్ని ఎలా ధరిస్తారు! కానీ స్నేహం కారణంగా కిరీటం చూపిస్తారు.
-  కేవలం వరదానం విని సంతోషపడిపోకండి – నాకు చాలా మంచి వరదానం వచ్చింది అని లేదా కేవలం నోట్ చేసుకుని ఉంచుకోవటం కూడా కాదు కానీ సమయానికి వరదానాన్ని కర్మలో ఉపయోగించటం ద్వారా వరదానం స్థిరంగా ఉంటుంది. వరదానాలను సమయానుసారం కార్యంలో ఉపయోగించకపోతే వరదానం ఫలించదు. వరదానం అనేది అవినాశి తండ్రి ఇచ్చినది, కానీ వరదానాన్ని ఫలీభూతం చేసుకోవాలి.
-  మాయ బలమైనదా లేక మీరు బలమైనవారా? లేక ఒక్కొక్కసారి మాయ బలమైనదిగా, ఒక్కొక్కసారి మీరు బలమైనవారిగా ఉంటున్నారా? మీ బలహీనతయే మాయ, మరేమీ కాదు. మీ బలహీనతయే మాయగా మీ ఎదురుగా వస్తుంది. ఎలా అయితే శరీరం యొక్క బలహీనత రోగంగా వస్తుందో అలాగే ఆత్మ యొక్క బలహీనతయే మాయ రూపంలో ఎదుర్కుంటుంది. కనుక బలహీనంగా అవ్వకండి, అప్పుడు మాయ రాదు.
-  చాలా మంది ముందుగానే అవుతుందో అవ్వదో తెలియదు అనే బలహీన సంకల్పాలు ప్రత్యక్షం చేస్తున్నారు. ఈ బలహీన సంకల్పాలు ప్రసన్నచిత్‌గా కాదు కానీ ప్రశ్నచిత్‌గా తయారుచేస్తాయి. అవుతుందో,అవ్వదో ఏమవుతుందో తెలియదు... ఇటువంటి సంకల్పాలు ఒక గోడగా అయిపోతున్నాయి మరియు సఫలత ఆ గోడ లోపల దాగిపోతుంది. దాని కారణంగా సఫలత ఆగిపోతుంది. “నిశ్చయబుద్ధి విజయంతి” ఇది మీ స్లోగన్.

- బయట ప్రపంచం వాళ్ళు అంటారు కదా! కర్మయే యోగం అని. కర్మ మరియు యోగం వేరు అని అంగీకరించరు. కర్మయే యోగం అని భావిస్తున్నారు. కర్మతో యోగం జోడించడాన్నే కర్మయోగం అని భావిస్తారు. కానీ కర్మ మరియు యోగం రెండింటి సమానత ఉండాలి. కర్మలో బిజీగా ఉండటం యోగం కాదు. కర్మ చేస్తూ యోగాన్ని అనుభవం చేసుకోవాలి. కర్మలో బిజీ అయిపోతే కర్మయే శ్రేష్టం అవుతుంది కానీ యోగం వేరు అయిపోతుంది.
- పిల్లవాడు ఏం చేస్తాడు? అలాగే అంటాడు మరియు యజమాని ఏం అంటారు? ఇలా చేయండి. పిల్లవానిగా మరియు యజమానిగా అవ్వండి. ప్లాన్ ఇవ్వటం మంచిదే కానీ ఆ ప్లానే జరగాలి అని అనుకోకండి.ఏది జరిగితే అది మంచిది, తొలగించకండి, ప్లాన్ ఇవ్వండి కానీ బాలక్‌గా కూడా అవ్వండి, యజమానిగా కూడా అవ్వండి. ప్లాన్ తయారుచేసే సమయంలో యజమాని మరియు ఫైనల్ అయ్యే సమయంలో పిల్లవానిగా అవ్వాలి.
- సమయానుసారం పురుషార్ధాన్ని చాలా సహజం చేసేశారు. స్వభావాన్ని సహజం చేయటంలేదు, స్వభావంలో గట్టిగా ఉంటున్నారు మరియు పురుషార్ధంలో సహజంగా అయిపోతున్నారు. మరలా సహజయోగం కదా అని అనుకుంటున్నారు, కానీ జీవితంలో, పురుషార్ధంలో సహజంగా ఉండటం అనేది సహజయోగం కాదు. ఎందుకంటే సహజంగా ఉండటం వలన శక్తులు గుప్తం అయిపో తున్నాయి, ప్రత్యక్షం అవ్వటంలేదు.
- ఏ కర్మలో అయినా చాలా బిజీగా ఉన్నా, మనస్సు, బుద్ధి కర్మ యొక్క సంబంధంలో నిమగ్నమై ఉన్నా, బంధనలో కాదు కానీ సంబంధంలో ఉన్నా కానీ బిందువు పెట్టండి అని బాబా నుండి ఆజ్ఞ లభించగానే బిందువు పెడుతున్నారా లేదా కర్మ యొక్క ఆలోచన నడుస్తుందా? సెకనులో విస్తారాన్ని మలుచుకోవాలి, సారస్వరూపంగా అవ్వాలి. యోగంలో కూర్చున్నప్పుడే బిందువు పెట్టగలము అనే విధంగా ఉండకూడదు. అలజడిలో కూడా బిందువు పెట్టాలి.
- విశేషంగా ఏ వ్యక్తివైపు అయినా, వైభవం వైపు అయినా మాటిమాటికి సంకల్పం వచ్చింది అంటే – వీరు లేదా ఇది ఉంటే బావుంటుంది అని వచ్చినా అది కూడా ఆకర్షణ. ఆ వ్యక్తికి ఆ సేవ యొక్క విశేషత ఇచ్చిన దాత ఎవరు? ఆ వ్యక్తియా లేక బాబాయా? ఎవరు ఇచ్చారు? అయితే ఈ వ్యక్తి చాలా మంచివారు అంటున్నారు, మంచివారు అంటే మంచిదే కానీ ఎప్పుడైనా ఏదైనా విశేషత, గుణం లేదా సేవని చూస్తున్నప్పుడు ఆ విశేషత ఇచ్చిన దాతని మర్చిపోవద్దు.
- వర్తమాన సమయంలో కలియుగం యొక్క శక్తిశాలి ఫలాలు ఈ మందులే. శరీరాన్ని నడిపించడానికి ఒక శక్తి నింపుకుంటున్నాను అనే స్మృతిలో మందు వేసుకుంటే ఆ మందు రోగాన్ని జ్ఞాపకం చేయదు. మందును రోగం యొక్క అభిమానంతో వేసుకోకండి. తనువుకి రోగం వస్తూనే ఉంటుంది, ఇదేమీ క్రొత్త విషయం కాదు.అందువలన రోగంతో ఎప్పుడూ భయపడకండి. రోగం వచ్చింది దానికి కొన్ని ఫలాలు పెట్టండి వీడ్కోలు ఇచ్చేయండి.

- చిత్రాలలో చూపిస్తారు కదా తుఫాను వచ్చేసింది, నీళ్ళు పెరిగిపోయాయి అప్పుడు సర్పం ఛత్రచ్ఛాయగా అయ్యింది అని వారు శ్రీకృష్ణుని గురించి స్థూల విషయం చూపించారు. కానీ వాస్తవానికి ఇది ఆత్మిక విషయం. ఎవరైతే ఫరిస్తాగా అవుతారో వారి ఎదురుగా ఏ పరిస్థితి వచ్చినా లేదా ఏ విఘ్నం వచ్చినా కానీ బాబా మీ ఛత్రచ్ఛాయగా అయిపోతారు. చేసి చూడండి. ఎందుకంటే మామూలుగా బాప్‌దాదా చెప్పరు.
- ఎవరికైనా అప్పు ఉంటే వారు ఏం చేస్తారు? మాటిమాటికి మన చుట్టూ తిరుగుతూ ఉంటారు, వదలరు కదా! ఎంత తప్పించుకోవడానికి ప్రయత్నించినా కానీ అప్పు ఇచ్చిన వ్యక్తి తప్పక తన అప్పుని వసూలు చేసుకుంటాడు. అలాగే పాత ఖాతాలో పాత సంస్కారాలు ఏమైనా సమాప్తి చేసుకోకపోతే అది రావణునికి అప్పు ఉన్నట్లు. ధృడసంకల్పం అనే అగ్నితో ఈ పాతఖాతాలన్నీ సమాప్తి అయిపోవాలి.
- సత్యత గురించి ఎంత సహించవలసి వచ్చినా అది సహించటం కాదు. బయటికి మేము చాలా సహిస్తున్నాము అని అనిపించినా కానీ అది సహనశక్తి రూపంలో మీ ఖాతాలో జమ అయిపోతుంది. కొంచెం అయినా కానీ సహించటంలో బలహీనంగా ఉంటే వారు తప్పనిసరిగా అసత్యం వారి సహాయం తీసుకోవలసి వస్తుంది. వారి సహాయం అందింది. సరైపోయింది అని ఆ సమయంలో అనిపిస్తుంది. కానీ వారి ఖాతాలో సహనశక్తి జమ అవ్వదు.
- మనసాసేవ చేయటం ద్వారా మీకు చాలా లాభం ఉంటుంది. ఏ ఆత్మకైతే మీరు మనసాసేవ అంటే సంకల్పం ద్వారా శక్తి ఇస్తారో ఆ ఆత్మ మీకు ఆశీర్వాదాలు ఇస్తుంది. మీ యొక్క ఖాతాలో స్వ పురుషార్థం యొక్క ఖాతా అయితే ఉంది కానీ దానితో పాటు ఆశీర్వాదాల యొక్క ఖాతా కూడా జమ అవుతుంది. మీ యొక్క జమాఖాతా రెండు రకాలుగా పెరిగిపోతూ ఉంటుంది. అందువలన క్రొత్తవారైనా, పాతవారైనా చేయవచ్చు.
- సేవ అంటే ఆత్మ తనని తాను సంతోషంగా, వికసించిన ఆత్మిక గులాబీగా, సంతోషం యొక్క ఊయలలో ఊగుతున్నట్లు అనుభవం చేసుకుంటుంది.ఆ సంతోషం యొక్క ప్రభావం 1. మీ సేవాస్థానంపై 2. సేవాసహయోగులపై 3. ఏ ఆత్మలకైతే సేవ చేస్తున్నారో ఆ ఆత్మల యొక్క వాయుమండలం సంతోషంగా అనుభవం అవుతుంది. సేవ చేసారు కానీ సంతోషం రాలేదు అంటే అది యదార్థసేవ కాదు సేవలో ఏదైనా లోపం ఉంటే కనుక సంతోషం లభించదు.
- చాలా మంది పిల్లలు సోమరితనానికి వశమై సత్యయుగంలో ఎవరు ఏమి అవుతామో ఎవరికి తెలియదు కనుక ఇప్పుడు మజాగా ఉండాలి అని భావిస్తున్నారు. ఎవరు ఏది చేయాలనుకుంటే అది చేసేయండి, ఎవరు ఆపేవారు లేరు, ఎవరు చూసేవారు లేరు అని అనుకుంటున్నారు. ఎలా అంటే అలా నడిచిపోతుంది అని అనుకుంటున్నారు కానీ నడవదు ఎందుకంటే బాబా దగ్గర ప్రతి ఒక్కరిది, ప్రతి రోజు యొక్క రిపోర్ట్ ఉంటుంది.

- కొంతమంది పిల్లలు చిన్న విషయాల్లో వ్యర్థ ఫీలింగ్‌లోకి వచ్చేస్తున్నారు. ఫీల్ అవ్వకండి, ఫెయిల్ అవ్వకండి. బాప్‌దాదా శ్రేష్టసలహా ఇస్తున్నారు – శుద్ధమైన ఫీలింగ్ పెట్టుకోండి; నేను సర్వ శ్రేష్ట ఆత్మను, కోట్లలో కొద్దిమందిలో ఒక ఆత్మను, దేవాత్మను, మహాన్ ఆత్మను, బ్రాహ్మణ ఆత్మను, విశేష పాత్రధారి ఆత్మను ఈ  ఫీలింగ్‌లో ఉండేవారికి వ్యర్థ ఫీలింగ్ యొక్క ఫ్లూ ఉండదు. ఈ శుద్ధ ఫీలింగ్‌లో ఉండండి. ఎక్కడ శుద్ధ ఫీలింగ్ ఉంటుందో అక్కడ అశుద్ధ ఫీలింగ్ ఉండదు.
- యజ్ఞసేవకు చాలా గొప్పతనం ఉంటుంది. తనువుతో, మనస్సుతో సేవ చేసి డబల్‌పుణ్యాన్ని జమ చేసుకోండి. సేవ ద్వారా వర్తమానంలో ప్రత్యక్షఫలం మరియు భవిష్యఫలం డబల్‌సంపాదన అవుతుంది. ఏ పని చేస్తున్నా ఆత్మిక స్వమానాన్ని మర్చిపోకూడదు. చీపురుతో తుడుస్తున్నా " విశ్వంలో సర్వాత్మలకంటే శ్రేష్టాత్మను " అనే స్వమానం యొక్క స్మృతిలో సేవ చేయాలి. ఇలా సేవ చేయటం ద్వారా అనేకాత్మల ఆశీర్వాదాలు మరియు పుణ్యం జమ అవుతుంది.
- భ్రమించే ఆత్మలకు, దప్పికగా ఉన్న ఆత్మలకు, అశాంతి ఆత్మలకు సేవ చేయండి. ఈ రోజుల్లో పరమాత్మను ఆపద సమయంలో మాత్రమే జ్ఞాపకం చేస్తున్నారు కానీ శక్తులను లేదా దేవతలను అంటే విఘ్నేశ్వరుడు, హనుమంతుడు మరియు ఇతర దేవతలను కూడా ఎక్కువగా జ్ఞాపకం చేస్తున్నారు. ఆ దేవతలు మీరే కదా! కనుక మీ ద్వారా లభించే ఒక బిందువు కొరకు వారు దాహంతో ఉన్నారు కనుక వారి దాహం తీర్చండి.
- బ్రాహ్మణాత్మలైన మీపై పరమాత్మ యొక్క ఛత్రఛాయ ఉంది. ఏవిధంగా అయితే వాటర్‌ప్రూఫ్ అంటే ఎంత నీరు వచ్చినా కానీ వాటర్‌ప్రూఫ్ ద్వారా వాటర్‌ప్రూఫ్‌గా అయిపోతారో అలాగే ఎంత అలజడి వచ్చినా కానీ బ్రాహ్మణాత్మలు పరమాత్మ ఛత్రఛాయలో సదా రక్షణగా ఉంటారు. సర్వశక్తివంతుడైన బాబాతో మీరు కంబైండ్‌గా ఉంటే మీకు ఏ భయం ఉండదు. ఒంటరిగా భావిస్తే అలజడిలోకి వస్తారు.
- ఎలా అయితే బ్రాహ్మణాత్మలైన మీ యొక్క తెల్లదుస్తులు అందరికీ ఎంతో ప్రియంగా, అతీతంగా అనిపిస్తాయి కదా, వాణీ ద్వారా స్వచ్ఛత, నిరాడంబరత మరియు పవిత్రత అనుభవం అవుతుంది. దూరం నుండే వీరు బ్రహ్మకుమారీలు, కుమారులు అని అనుభవం చేసుకుంటారు అదేవిధంగా మీ యొక్క నడవడిక మరియు ముఖం ద్వారా సంతోషం యొక్క మెరుపు, అదృష్టం యొక్క చిత్రం కనిపించాలి.
- మాతలు చాలా నషాతో బాబా వచ్చిందే మా కోసం అని అంటారు కదా! ఎందుకంటే అర్ధకల్పం మాతలకు అధికారం లభించలేదు. ఇప్పుడు సంగమయుగంలో రాజనీతిలో కూడా మాతలకు అధికారం లభించింది. ప్రతి డిపార్ట్‌మెంట్‌లో శక్తులైన మిమ్మల్ని బాబా ముందు పెట్టారు కనుకనే ఇప్పుడు ప్రపంచంలో కూడా మాతలకు అధికారం లభించింది. మాతలు లేకుండా ఏ వర్గం లేదు. " మా బాబా " అనే నషా మాతలకు ఉంటుంది.

-  ఈ సంగమయుగంలో ఖజానాలను అంటే జ్ఞానం, శక్తులను జమ చేసుకోవటం ద్వారా అంటే జ్ఞానం అంటే తెలివి. ఈ ఖజానాను జమ చేసుకోవటం ద్వారా రాబోయే సత్యయుగంలో ఏ మంత్రుల సలహా అవసరం లేకుండా రాజ్యాన్ని నడిపించే తెలివి మీకు ఉంటుంది. శక్తుల ఖజానాలను స్వయం పట్ల, ఇతరుల పట్ల ఉపయోగించటం ద్వారా భవిష్యత్తులో మీ రాజ్యంలో సర్వశక్తులు ఉంటాయి.
-  భగవంతుని పిల్లలైన మనం సదా సంతోషంగా ఉండాలి. ఎప్పుడూ చింత ఉండకూడదు. ఏ రకమైన చింత అయినా వస్తే – బాబా నా తోడుగా ఉన్నారు అని భావించి చింతని బాబాకి ఇచ్చేయండి. బాబా సదా హర్షితంగా ఉంటారు. శివబాబా పిల్లలైన మీరు కూడా సదా హర్షితంగా ఉండాలి. పర్వతంలాంటి పరిస్థితి వచ్చినా ముఖం వాడిపోకూడదు. ఎందుకంటే సర్వశక్తివంతుడు మీ తోడు కనుక సమయానుసారం బాబా సహాయాన్ని ఉపయోగించుకోండి.
-  ఈ సంగమయుగంలో శివబాబా శాంతిశక్తి మరియు శ్రేష్టకర్మలను జమ చేసుకునే బ్యాంక్ తెరుస్తున్నారు. ఇక ఏ జన్మలో ఈ బ్యాంక్ ఉండదు. ఇది ఈశ్వరీయబ్యాంక్. కనుక ఇప్పుడు ఏదైతే ఆలోచిస్తున్నారో అది కర్మలోకి తీసుకువచ్చి ఈ బ్యాంక్‌లో జమ చేసుకోండి. ఎందుకంటే ఈ బ్యాంక్‌లో ఒకటికి కోటిరెట్లు లభిస్తుంది తర్వాత ఈ బ్యాంక్ మూసేస్తారు. ఇప్పుడు ఆలోచిస్తూ ఉండిపోతే చివరికి పశ్చాత్తాప పడతారు.
-  ప్రతి రోజు రాత్రి మీ రోజంతటి చార్ట్ బాబాకి చెప్పి తర్వాత మీ బుద్ధిని ఖాళీగా చేసుకుని నిద్రించటం ద్వారా నిద్ర కూడా బాగా వస్తుంది. మరియు రోజూ సమాచారాన్ని ఇవ్వటం ద్వారా మరసటి రోజు బాబాకి నేను నా గురించి ఏమి చెప్పాను అనే స్మృతి సహయోగాన్నిస్తుంది. మరియు ధర్మరాజు పురికి వెళ్ళవలసిన అవసరం లేదు ఇచ్చేసారు కదా పరివర్తన చేసుకున్నారు కనుక ధర్మరాజుపురి నుండి తప్పించుకుంటారు.
-  సంకల్పంలో అయినా స్వయం యొక్క బలహీనత ఏదైనా అంటే ఏదైనా వికారం ఉంటే పాపం తయారైపోతుంది. అలాగే ఇతరాత్మల పట్ల కూడా సంకల్పంలో అయినా వికారానికి వశీభూతం అయితే కూడా పాపం తయారైపోతుంది. ఏ ఆత్మ గురించి అయినా వ్యర్థం మాట్లాడినా కూడా పాపం తయారైపోతుంది. ఎవరి గురించి అయినా శుభభావనకు బదులు వేరే ఏ భావన ఉన్నా అది కూడా పాపఖాతాలో జమ అయిపోతుంది.
-  పనికిరాని విషయాలు, రాకూడని విషయాలు కూడా ఇప్పుడు వస్తున్నాయి వాస్తవానికి అవి రాకూడదు కానీ వస్తున్నాయి అంటే అవి పరిక్షలు అలాంటి విషయాలు ఏవైనా వస్తే అవి బాబాకి ఇచ్చేయండి. చిన్న పిల్లలుగా అయిపోండి. చిన్న పిల్లలు ఎలా అయితే అమ్మా! నువ్వు ఇది తీసేసుకో అని ఇచ్చేస్తారో అలాగే మీరు బాబాకి ఇచ్చేయండి. ఇచ్చేసినా అవి మరలా వస్తుంటాయి కానీ తిరిగి వాటిని తీసుకోకండి ఎందుకంటే అవి ఇక మనవి కాదు.

- శివబాబా పిల్లలైన మీరు కేవలం కొన్ని గంటలు బాబాతో యోగం జోడించే వారు కాదు, యోగీజీవితం కలిగినవారు. జీవితం అనేది రెండు లేదా నాలుగు గంటలు ఉండదు, సదాకాలికంగా ఉంటుంది. కనుక నడుస్తూ, తిరుగుతూ, కర్మ చేస్తూ యోగీజీవితం కలిగిన నిరంతరయోగులుగా అవ్వాలి. ఏ కర్మ చేస్తున్నా కర్మయోగులుగా ఉండాలి. మీ జీవితలక్ష్యమే - సదా యోగి. కనుక సదా యోగి జీవితంలో ఉండండి.
- మీ బ్రాహ్మణపరివారంలో ఎవరైనా అన్నయ్య లేదా అక్కయ్య కొద్దిగా అమాయకంగా ఉన్నారు, పురుషార్థంలో బలహీనంగా ఉన్నారునుకోండి లేదా ఏదైనా సంస్కారానికి వశమై ఉన్నారు. మీరు అటువంటి ఆత్మకు ఉత్సాహ, ఉల్లాసాలు, సహయోగం, స్నేహం ఇవ్వటం ద్వారా సేవ యొక్క పుణ్యం మీకు జమ అవుతుంది. పడిపోయినవారిని లేవనెత్తడమనేది పుణ్యం. ఇటువంటి వారికి సేవ చేసేవారినే సత్యమైన సేవాధారి, పుణ్యాత్మ అని అంటారు.
- విజ్ఞానం యొక్క మందులలోనే అల్పకాలిక శక్తి ఉన్నప్పుడు పవిత్రతా శక్తిలో, పవిత్రత యొక్క ఆశీర్వాదాలలో ఎంత  శక్తి ఉంటుంది? సమయానుసారం ఎప్పుడైతే మానవులు మందుల వలన  విసిగిపోతారో, జబ్బులు అతిలోకి వెళ్ళిపోతాయో అప్పుడు పవిత్ర దేవీ, దేవతలైన మీ దగ్గరికి ఆశీర్వాదాలు తీసుకోవడానికి వస్తారు మరియు మమ్మల్ని దు:ఖం, అశాంతి నుండి సదాకాలికంగా దూరం చేయండి అంటారు
- ఇప్పుడు ప్రకృతి తన యొక్క భిన్న, భిన్న రంగులు చూపించటం మొదలు పెట్టింది. మనస్సు, బుద్ధిని భ్రమింప చేసే విషయాలు కూడా  చాలా వస్తాయి కనుక మనస్సు, బుద్ధిని ఒక్క సెకనులో పరంధామంలో నిలపగలిగే అభ్యాసం చేయండి. మిమ్మల్ని మీరు ఫరిస్తారూపంలో స్థితులు చేసుకోండి. మాస్టర్ సర్వశక్తివాన్ స్థితిలో స్థితులవ్వండి. ఇలా ఈ వ్యాయామం రోజంతటిలో ఎప్పుడు సమయం లభించినా చేయండి.
- గీతాపాఠశాల తెరవటం అంటే పుణ్యాత్మగా అవ్వటం. అన్నింటికంటే పెద్ద పుణ్యం - ప్రతి ఆత్మని సదాకాలికంగా అంటే అనేక జన్మలకు పాపాల నుండి ముక్తి చేయటం. ఇదే పుణ్యం. గీతాపాఠశాల అనే పేరు చాలా బావుంది. కనుక గీతాపాఠశాల వారు అంటే స్వయం గీతాపాఠాన్ని చదువుకునేవారు మరియు చదివించేవారు. గీతాజ్ఞానం యొక్క మొదటి పాఠం - అశరీరీ ఆత్మగా అవ్వండి మరియు అంతిమ పాఠం - నష్టోమోహ, స్మృతిస్వరూపంగా అవ్వండి.
- ఇప్పుడు మీ యొక్క కృపాళువు, దయాళువు, దు:ఖహర్త, సుఖదాత యొక్క స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి. దు:ఖీల దు:ఖం యొక్క పిలుపు వినండి. చిన్నవారు, పెద్దవారు ప్రతి ఒక్కరు విశ్వపరివర్తకులుగా, విశ్వం యొక్క దు:ఖాన్ని పరివర్తన చేసి సుఖప్రపంచాన్ని తీసుకువచ్చే బాధ్యత కలవారిగా అవ్వండి. ఇప్పుడు వారసుల (బాబాకి అర్పణ అయ్యేవారిని) క్వాలిటీని తయారుచేయాలి. వారసత్వాన్ని ఇప్పించాలి.

- మనసాసేవ ఎవరైతే చేయటంలేదో వారు చేయండి. ఎందుకంటే రాబోయే పరిస్థితులు ఎలా ఉంటాయంటే వినేవారు, వినిపించేవారు కలుసుకోవటం కష్టమవుతుంది. కనుక ఎంత వీలైతే అంత ఈ సేవను అలవాటు చేసుకోండి. దీని ద్వారా మనస్సు బిజీగా ఉంటుంది, మన్మనాభవగా ఉండటం సహజం అవుతుంది. మనస్సు బిజీగా ఉండటం ద్వారా స్వభావ, సంస్కారాల పరివర్తనలో సహాయం లభిస్తుంది.
- ఎలా అయితే ఏదైనా సుగంధపూరితమైన వస్తువు ఒక్క సెకనులో మొత్తం వాయుమండలం అంతా సువాసన వ్యాపింపచేస్తుంది కదా అందరి ధ్యాస వద్దనుకున్నా అటు వెళ్తుంది కదా అలాగే అలాగే మీరు భిన్న,భిన్న శక్తుల సువాసన శాంతి, ఆనందం, ప్రేమ అనే సుగంధాలను సంఘటిత రూపంలో ఒక్క సెకనులో వ్యాపింపచేయండి. ఈ సువాసన ద్వారా నలువైపుల ఆత్మలు వచ్చి అనుభవం చేసుకోవాలి.
- మాయ చాలా తెలివైనరూపంలో వస్తుంది దానికి కూడా తెలుసు బ్రాహ్మణులకు ముఖ్య ఆధారం – బుద్ధియోగం అని కనుక మాయ కూడా మొట్టమొదట బుద్ధిపైనే యుద్ధం చేస్తుంది. మాయ యొక్క విశేష బాణంవ్యర్ధసంకల్పాల రూపంలో వస్తుంది. ఈ బాణం ద్వారా దివ్యబుద్ధిని బలహీనం చేసేస్తుంది. బలహీనం అయిపోయిన కారణంగా పరవశం అయిపోతారు. దీనికి నివారణ – సర్వశక్తివంతుడైన బాబా ద్వారా లభించిన శక్తులను కార్యంలోకి తీసుకురండి.
- మననశక్తి అంటే మీ యొక్క స్వమానాలను స్మృతిలోకి తెచ్చుకోండి, అనేక గుణాల అలంకరణను స్మృతిలోకి తెచ్చుకోండి, అనేక రకాలైన సంతోషకరమైన పాయింట్స్ స్మృతిలోకి తెచ్చుకోండి. ఆత్మికనషా గల విషయాలను స్మృతిలోకి తెచ్చుకోండి. రచయిత బాబా యొక్క పాయింట్స్‌ను స్మృతిలోకి తెచ్చుకోండి. రచన యొక్క విస్తార విషయాలను స్మృతిలో ఉంచుకోండి. ఇలా మీకు ఏది ఇష్టమైతే అది మననం చేయటం ద్వారా మగ్నస్థితి స్వతహాగానే వస్తుంది.
- మీరు సేవలో బాబా పరిచయం చెప్పేటప్పుడు అలౌకికంగా, సింపుల్‌గా, స్వచ్ఛంగా ఉండాలి. ఆత్మను కదిలించి పవిత్రతాభావం పెంచేదిలా ఉండాలి. అగరవత్తులు వెలిగించినప్పుడు ఆ సువాసన ద్వారా వాతావరణంలో ఎలా అయితే పవిత్రభావనలు కలుగుతాయో అదేవిధంగా మీ మాటలు ఎదుటివారి హృదయంలో దయను కలిగించాలి. మీ ప్రదేశానికి వచ్చినవారికి అలౌకికసభలా అనిపించాలి. మీ పవిత్రమైన నడవడిక ద్వారా బాబా స్నేహం కనిపించాలి.
- పవిత్ర ప్రేమ లేదా ఈశ్వరీయ పరివారం యొక్క ప్రేమ ద్వారా, ఎంత అజ్ఞానీ ఆత్మలైనా, చాలా సమయం నుండి పరివారం యొక్క ప్రేమ నుండి వంచితులై రాయిలా అయిపోయిన ఆత్మ అయినా కానీ అలాంటి ఆత్మలు కూడా కరిగిపోయి నీరు అయిపోతారు. ఇదే ఈశ్వరీయ పరివార ప్రేమ యొక్క అద్భుతం. ఈ ప్రేమ నుండి ఎంత స్వయాన్ని తొలగించుకుందామన్నా ఈశ్వరీయప్రేమ అనేది అయస్కాంతంలా ఆకర్షించి స్వతహాగా సమీపంగా తీసుకువస్తుంది.

- వరదాని సమయంలో కూడా వరదానం తీసుకోకపోతే ఏ సమయంలో తీసుకుంటారు? సమయం సమాప్తి అయ్యిందంటే సమయానుసారం సమయానికి ఉన్న విశేషతలు కూడా సమాప్తి అయిపోతాయి. అందువలన ఏది చేయాలంటే అది, ఏది తీసుకోవాలంటే అది ఇప్పుడే వరదానం రూపంలో మరియు బాబా సహాయం చేసే సమయంలోనే చేసేయండి లేదా తయారుచేసుకోండి. ఆ తర్వాత ఈ వజ్రతుల్య అవకాశం లభించదు.
- ఎవరైనా ప్రశంసిస్తే నవ్వుతూ ఉండటాన్ని సహనశీలత అని అనరు. కానీ శత్రువుగా అయ్యి, క్రోధితులుగా అయ్యి తిట్ల వర్షం కురిపించినా కానీ ఆ సమయంలో కూడా సదా నవ్వుతూనే ఉండాలి. సంకల్పమాత్రంగా కూడా వాడిపోయే గుర్తులు ముఖంలో ఉండకూడదు. దీనినే సహనశీలత అని అంటారు. శత్రువు అయిన ఆత్మను కూడా దయాభావనతో చూడటం, మాట్లాడటం, సంపర్కంలోకి రావడాన్నే సహనశీలత అని అంటారు.
- స్థూల సాధారణ పని అయినా, వేల మంది సభలో వేదికపై ఉపన్యాసం చెప్పవలసి వచ్చినా రెండూ మజాతో చేయాలి. దీనినే మజా జీవితాన్ని జీవించటం అంటారు. అయోమయం అవ్వకూడదు. సమర్పణ అవ్వటం అంటే ఇవన్నీ చేయాల్సి ఉంటుందని నేను అనుకోలేదు, నేను టీచర్ అయ్యి వచ్చాను, ఈ స్థూల పని కోసం సన్యాసం చేసానా, బ్రహ్మాకుమారీ జీవితం అంటే ఇదేనా? ఇలా అనుకోవటాన్నే అయోమయ జీవితం అంటారు.
- సేవలో ఎంత బిజీగా ఉన్నా కానీ అలసటను తొలగించే విశేష సాధనం – ప్రతి గంటకి లేదా రెండు గంటలకి ఒకసారి అయినా ఒక నిమిషం అయినా శక్తిశాలి స్మృతి కొరకు సమయం తీయండి. శరీరంలో బలహీనత వస్తే శక్తినిచ్చేటందుకు రెండు గంటలకొకసారి బలానిచ్చే మందు వేసుకోమని వైద్యులు ఇస్తారు కదా! అదేవిధంగా మధ్యమధ్యలో ఒక నిమిషం అయినా శక్తిశాలి స్మృతి కోసం తీస్తే దానిలో ఎ, బి, సి... విటమిన్స్ అన్నీ వచ్చేస్తాయి.
- ఎప్పుడూ కూడా ఏ విషయంలోనైనా అప్పుడప్పుడు తనువు బలహీనంగా ఉండి, పని భారం ఎక్కువగా ఉన్నా కానీ మనస్సుతో మాత్రం ఎప్పుడూ అలసిపోకూడదు. మనస్సు యొక్క సంతోషంతో తనువు యొక్క అలసట సమాప్తి అయిపోతుంది. మనస్సు యొక్క అలసట తనువు యొక్క అలసటను పెంచుతుంది. కనుక మనస్సు ఎప్పుడూ అలసిపోకూడదు. ఒకవేళ అలసిపోతే సెకనులో బాప్‌దాదా యొక్క వతనానికి వచ్చేయండి.
- ప్రతి కర్మలో చేయించే బాబా చేయిస్తున్నారు అనే భాగ్యాన్ని స్మృతిలో ఉంచుకుంటే ఏ భారం ఉండదు. చేయించేవారికి తోడుగా ఉన్నవారికి ఏ భారం ఉండదు. యజమానిగా అయిపోతే భారం వచ్చేస్తుంది. నేను బాబా బిడ్డను మరియు యజమాని బాబా, యజమాని తన బిడ్డతో చేయిస్తున్నారు అని అనుకోవాలి పెద్దవారిగా అయిపోతే పెద్ద దు:ఖం వచ్చేస్తుంది. బిడ్డగా అయ్యి యజమాని ఆజ్ఞానుసారం చేయండి.

- వరదాతకి ఒకటి అనే మాట చాలా ప్రియమనిపిస్తుంది. ఏ పిల్లలైతే ఆది నుండి ఇప్పటి వరకు ఏకవ్రతగా ఉంటారో వారు వరదాతకి అతి ప్రియం. ఏకవ్రత అంటే కేవలం పతివ్రత కాదు; సర్వ సంబంధాలతో ఏకవ్రత. సంకల్పంలో, స్వప్నంలో కూడా రెండవవారు ఉండరు. ఏకవ్రత అంటే వృత్తిలో సదా ఒక్కరే ఉంటారు. నాకు ఒక్క శివబాబా తప్ప ఇంకెవ్వరూ లేరు అనే ఈ వ్రతాన్ని పక్కాగా తీసుకున్నారు.
- ఆత్మిక హోదా కలిగిన ఆత్మ ఉన్నతం కాని చిన్న చిన్న విషయాలలో తన బుద్ధిని, సమయాన్ని ఉపయోగించదు. హోదా అంటే తుచ్ఛమైన విషయాలలోకి దృష్టి వెళ్ళకపోవటం అని ప్రపంచం వారు కూడా అంటారు. అదేవిధంగా ఆత్మిక హోదాలో ఉండే ఆత్మల నోటి నుండి ఎప్పుడూ వ్యర్థ లేదా సాధారణ మాటలు రావు, ప్రతి మాట యుక్తీ యుక్తంగా ఉంటుంది. యుక్తీయుక్తం అంటే – వ్యర్థభావానికి అతీతంగా అవ్యక్తభావం మరియు అవ్యక్తభావన. దీనినే హోదా అంటారు.
- విషయం అప్‌సెట్ చేసేది అయినా మీరు అప్‌సెట్ అయ్యే స్థితిలోకి రాకండి. ఇలాంటి విషయాలు వచ్చినా కానీ ఒక ఆటగా భావించండి. భయపడకండి. అది ఊపుతుంది ఊపనివ్వండి. కానీ మనస్సులో భయపడకూడదు. జ్ఞానసాగరులుగా, శక్తిశాలిగా అయిపోండి. ఆ సీట్‌ని వదలవద్దు. ఒకటి, రెండు సార్లు మాయ చూస్తుంది కానీ ఇక వీరు అప్‌సెట్ అయ్యేవారు కాదు అనుకుని స్వయం అప్‌సెట్ అయిపోతుంది. ఇక మిమ్మల్ని అప్‌సెట్ చేయదు.
- ఒక్క సెకనులో నేను శ్రేష్ఠ బ్రాహ్మణాత్మను అని సంకల్పం చేయగానే ఒక సెకనులో శ్రేష్ఠస్థితి మరియు శ్రేష్ఠ అనుభూతి అవుతుంది మరలా ఒక సెకను నేను బలహీన ఆత్మను, నాలో ఏ శక్తి లేదు అనుకుంటే సెకనులో సంతోషం మాయం అయిపోతుంది. స్థితిలో అలజడి యొక్క గుర్తులు అనుభవం అవుతాయి. కానీ రెండు స్థితులకు కూడా ఆధారం సంకల్పం. అంటే సంకల్పం చాలా శక్తిశాలి!
- మనసా, వాచా, కర్మణా ద్వారా, చివరికి సామానులు శుభ్రపరిచే సేవకు కూడా గొప్పతనం ఉంది. ఉపన్యాసం చెప్పేవారు ఎంతటి పదవి పొందుతారో అంతగానే యోగయుక్త, యుక్తీయుక్త స్థితిలో స్థితులై సామానులు శుభ్రం చేసేవారు కూడా శ్రేష్ఠ పదవిని పొందగలరు. ఉపన్యాసం నోటితో చెప్తారు, ఇది స్థితితో చేస్తారు. కనుక సదా ప్రతి సమయం సేవ యొక్క గొప్పతనాన్ని తెలుసుకుని గొప్పవారిగా అవ్వండి. ఏ సేవకు అయినా ఫలం లభించకపోవటమనేది ఉండదు.
- స్మృతి భోజనం దు:ఖాలన్నింటినీ దూరం చేస్తుంది. శుద్ధ అన్నం ద్వారా మనస్సు మరియు తనువు రెండూ శుద్ధం అవుతాయి. స్మృతి భోజనానికి గొప్పతనం ఉంది. అందువలన బ్రహ్మాభోజనానికి మహిమ ఉంది. ఒకవేళ స్మృతితో తయారుచేయకపోతే మరియు స్మృతిలో తినకపోతే ఆ అన్నం స్థితిని అలజడి చేస్తుంది. స్మృతిలో తయారుచేసి మరియు స్మృతిలో స్వీకరించిన అన్నం మందు వలె పనిచేస్తుంది మరియు ఆశీర్వాదంగా కూడా పనిచేస్తుంది. స్మృతిభోజనం ఎప్పుడు నష్టం చేయదు.

- ధనం అశుద్ధమైనది అయితే ఆ అశుద్ధ ధనం సంతోషాన్ని కూడా మాయం చేసేస్తుంది. చింతను తీసుకువస్తుంది. అశుద్ధ ధనం ఎంతగా వస్తుందో అంటే లక్ష రూపాయలు వచ్చిందనుకోండి దాని ద్వారా కోటానుకోట్ల చింత వస్తుంది. చింతను చితి అని అంటారు. చితిపై కూర్చున్న వారికి సంతోషం ఎలా ఉంటుంది! అశుద్ధ ధనం కూడా అశుద్ధమైన మనస్సు ద్వారా వస్తుంది, మొదట మనస్సులో అశుద్ధ సంకల్పాలు వస్తాయి. శుద్ధఅన్నం మనస్సుని శుద్ధం చేస్తుంది.
- ఎవరైతే సత్యమైన మనస్సుతో మనస్సు యొక్క సమాచారం బాబా ముందు పెడతారో సత్యమైన మనస్సుకి బాబా సదా రాజీ అయిపోతారు. అందువలన మనస్సు యొక్క సమాచారంలో ఏవైనా చిన్న లేదా పెద్ద విషయాలు వచ్చినా కానీ అవి బాబా యొక్క విశేష స్మృతి యొక్క వరదానం ద్వారా సమాప్తి అయిపోతాయి. బాబా రాజీ అవ్వటం అంటే సహజంగా బాబా యొక్క సహాయం ద్వారా మాయాజీత్ అవ్వటం.
- బ్రాహ్మణాత్మలైన మీ తలపై వరదాత బాబా యొక్క చేయి సదా ఉంటుంది. శ్రేష్ఠ మతమే చేయి. స్థూలమైన చేయి అయితే 24 గంటలు పెట్టలేరు కదా, బాబా యొక్క శ్రేష్ఠమతం అనే వరదాని హస్తం అయితే సదా పిల్లలపై ఉంటుంది. అమృతవేళ నుండి రాత్రి నిద్రించే వరకు ప్రతి శ్వాసకు, ప్రతి సంకల్పానికి, ప్రతి కర్మకు శ్రేష్ఠమతం అనే చేయి ఉంది. ఈ వరదానాన్ని విధిపూర్వకంగా ఉపయోగించుకుంటుంటే శ్రమ చేయవలసిన పని ఉండదు.
- బ్రాహ్మణ పిల్లలకు బాబా తినిపిస్తున్నారు. లౌకిక సంపాదన చేసుకుంటూ ధనాన్ని ప్రోగు చేసుకుంటున్నా, దాని ద్వారానే భోజనం చేస్తున్నా కానీ మేము సంపాదించుకుని మేము తింటున్నాము అని అనుకోకూడదు. మీరు నిమిత్తులు, నిమిత్తులకు తనదంటూ ఏమీ ఉండదు. కనుక మేము మా సంపాదనతో తింటున్నాము అనే సంకల్పం కూడా రాకూడదు. నిమిత్తులు అంటే అన్నీ బాబాకి అర్పించేసారు.

# 6666666

# ఆరు మాటల్లో శివపరమాత్మ మహావాక్యాలు

- సాధన అంటే శక్తిశాలిస్మృతి, మనస్సు యొక్క సంబంధం నిరంతరం బాబాతో ఉండటం. కేవలం యోగంలో కూర్చోవడాన్నే సాధన అని అనరు. శరీరంతో ఎలా అయితే కూర్చుంటున్నారో హృదయము, మనస్సు, బుద్ధి కూడా ఒకే బాబా వైపు బాబాతో పాటు కూర్చోవాలి. శరీరం ఇక్కడ కూర్చుంది కానీ మనస్సు ఒక వైపుకి, బుద్ధి ఇంకోవైపుకి, హృదయం మరోవైపుకి వెళ్తుంటే దానిని సాధన అని అనరు. మనస్సు, బుద్ధి, హృదయము మరియు శరీరము నాలుగు వెనువెంట మరియు బాబా వెంట సమానస్థితిలో ఉండాలి – ఇదే యదార్ధసాధన.
- ఎంత బిజీగా ఉన్నా కానీ ఒక సెకను అశరీరీ అయ్యే అభ్యాసం చేయండి. ఎంత బిజీగా ఉన్నా దాహం వేస్తే మంచినీళ్ళు త్రాగుతాము కదా అదేవిధంగా మధ్యమధ్యలో అశరీరీగా, ఆత్మికస్థితిలో ఉండే అభ్యాసం తప్పనిసరి ఎందుకంటే రానున్న అలజడి సమయంలో అచంచలస్థితి అవసరం కనుక ఇప్పటి నుండి అభ్యాసం లేకపోతే ఆ సమయంలో అచంచలంగా ఉండలేరు. కనుక రోజంతటిలో మధ్యమధ్యలో ఒకటి, రెండు నిమిషాలు తీసి ఈ శరీరానికి అతీతంగా అయ్యి శివపరమాత్మను జ్ఞాపకం చేసుకునే అభ్యాసం చేయండి.
- ఏది వచ్చినా, ఏది జరిగినా, పరిస్థితి రూపి పెద్ద,పెద్ద పర్వతాలు వచ్చినా, సంస్కారాల గొడవ యొక్క మేఘాలు వచ్చినా, ప్రకృతి కూడా పరిక్ష తీసుకున్నా కానీ అగందుని సమానంగా మనస్సు–బుద్ధి అనే పాదాన్ని కదపకూడదు, అచంచలంగా ఉండాలి. జరిగిపోయిన దానిలో ఒకవేళ ఏదైనా అలజడి అయినా దానిని సంకల్పంలో కూడా స్మృతిలోకి రానివ్వకూడదు, బిందువు పెట్టేయాలి. వర్తమానాన్ని బాబా సమానంగా శ్రేష్టంగా మరియు సహజంగా చేసుకోవాలి మరియు భవిష్యత్తుని సదా సఫలత యొక్క అధికారంతో చూడాలి. ఈ విధితో సిద్ధిని పొందాలి.
- ఎవరు ఏమి ఇచ్చినా కానీ మీరు వారికి ఆశీర్వాదాలు ఇవ్వండి. ఎవరైనా కోప్పడుతున్నా దానిలో కూడా ఆశీర్వాదాలు ఉన్నాయి. క్రోదంలో ఆశీర్వాదాలు ఉంటాయా లేక యుద్ధం ఉంటుందా? ఎవరు ఎంత కోప్పడుతున్నా కానీ వారు మీకు స్మృతి ఇప్పిస్తున్నారు –నేను పరవశం కానీ మీరు మాస్టర్ సర్వశక్తివంతులు అని. అంటే ఆశీర్వాదాలు లభించాయి కదా! మీరు మాస్టర్ సర్వశక్తివంతులు, మీరు శీతల జలం వేసేవారు అని స్మృతి ఇప్పించారు అంటే క్రోధంలో ఉన్నవారు ఆశీర్వాదాలు ఇచ్చినట్లే కదా!

- ఎలా అయితే కర్మ లేకుండా ఒక సెకను కూడా ఉండలేరో, నిద్రపోతున్నా కూడా, నిద్రపోయే పని చేస్తున్నట్లే కదా! ఎలా అయితే కర్మ లేకుండా ఉండలేరో అలాగే ప్రతి కర్మ, యోగం లేకుండా చేయలేరు అటువంటి వారినే కర్మయోగి అని అంటారు. విషయమే అలాంటిది, పరిస్థితులు అలాంటివి, సమస్య అటువంటిది, వాయుమండలం అలాంటిది అని అనకండి. ఇవే శత్రువులు. శత్రువులు వచ్చినప్పుడు శత్రువులు వచ్చేసారు అందువలన కత్తిని ఉపయో గించలేకపోయాను, కత్తి గుర్తే రాలేదు, కత్తి సరిగ్గా పనిచేయలేదు అని అంటే అటువంటి వారిని ఏమంటారు?
- మీ యొక్క ప్రతి రోజు శ్రేష్టాతిశ్రేష్టమైనది అని మీ జాతకంలో వ్రాసి ఉంది. సదా ఎగిరేకళలో ఉండటమే బ్రాహ్మణాత్మలైన మీ శ్రేష్టరాశి. రెండు రోజులు బావుండి, ఆ తర్వాత కొద్దిగా తేడా రావటం అనేది ఉండదు. మంగళవారం బావుటుంది, గురువారం అంతకంటే బావుంటుంది కానీ శుక్రవారం విఘ్నం వస్తుంది... అనే ఇలాంటి రాశియా మీది? ఏదైతే జరుగుతూ ఉందో అది మంచిది మరియు జరగబోయేది ఇంకా మంచిది. దీనినే బ్రాహ్మణుల ఎగిరేకళ యొక్క రాశి అని అంటారు.
- సత్యయుగీ రాజ్యంలో ఉండేవారు వ్యర్ధం మరియు మాయతో అమాయకులుగా ఉండేవారు అందువలనే దేవతలను మహాన్ఆత్మలు అని, సాధుస్వభావం కలిగినవారు అని అంటారు.అటువంటి మీ ఆ సంస్కారాన్ని వెలుపలికి తీయండి, వ్యర్ధం యొక్క అవిద్యా స్వరూపంగా అవ్వండి. సమయం, శ్వాస, మాట, కర్మ అన్నింటిలో వ్యర్ధం నుండి అవిద్య అంటే అమాయకులు అవ్వండి. ఎప్పుడైతే వ్యర్ధం నుండి అవిద్యాగా అవుతారో అప్పుడు దివ్యత స్వతహాగానే, సహజంగానే అనుభవం అవుతుంది మరియు అనుభవం చేయించగలరు.
- చిన్న పిల్లలని కూర్చీపై కూర్చోపెడితే ఏమి అవుతుంది? క్రిందకి వచ్చేస్తారు. తుంటరిగా క్రిందకి దిగిపోయి వచ్చేస్తారు. అలాగే మనసు కూడా తుంటరిగా ఉంటుంది. ఎంతగా సీట్‌పై కూర్చోబెట్టినా క్రిందకి వచ్చేస్తుంది. మీ టైటిల్ నషా యొక్క సీట్‌పై సెట్ అయ్యి ఉన్నారా? సెట్ అవటం వస్తుంది కదా! మంచిగా వస్తుందా? విమానంలో కూడా ఎవరూ క్రిందకు పడకుండా బెల్ట్ కట్టేస్తారు. అలాగే మీ దగ్గర కూడా ఉంది కదా! దృఢ సంకల్పం అనే బెల్ట్ అందరి దగ్గర ఉంది కదా! కొంచెం అయినా అలజడి వస్తే బెల్ట్ కట్టుకోండి.
- బాప్‌దాదా స్థాపన ఆదిలో అన్నీ అనుభవం చేయించారు. ఆదిలో రాజకుమారీ, రాజకుమారుల కంటే ఎక్కువగా పాలన, సాధనాలు అన్నీ అనుభవం చేయించారు మరియు తర్వాత బీదజీవితాన్ని కూడా పూర్తిగా అనుభవం చేయించారు. ఎవరైతే రెండూ అనుభవం చేసుకున్నారో వారికి అలవాటు అయిపోయింది. మీకు అటువంటి సమయం రాలేదు కానీ రావల్సిందే. ఎక్కడ ఉంటున్నా అన్నీ చలిస్తాయి, అన్ని ఆధారాలు తెగిపోతాయి. అటువంటి సమయంలో ఒకే బాబా యొక్క ఆధారం కావాలి.

- యోగం చేస్తున్నప్పుడు ఎప్పుడైనా మీ స్థితిని అనుసరించి బిందువు జ్ఞాపకం రాలేదు అనుకోండి, బిందువు సూక్ష్మం కదా, మీ స్థితి బలహీనంగా ఉంది, స్థూలంలో ఉన్నప్పుడు సూక్ష్మ బిందువుని జ్ఞాపకం చేసినా కానీ జ్ఞాపకం రాలేదు, అటువంటి సమయంలో యుద్ధం చేయకండి, బిందువుగా అవ్వాలి, బిందువు రావాలి, రావాలి, రావాలి... అని. ఆ సమయంలో ప్రాప్తిని జ్ఞాపకంచేసుకోండి, సంబంధాలను జ్ఞాపకం చేసుకోండి, సాకార కలయికను జ్ఞాపకం చేసుకోండి, మీ యొక్క రకరకాల విచిత్ర అనుభవాలను జ్ఞాపకం చేసుకోండి.
- కొంతమందికి అభిమానం యొక్క సంస్కారం, కొంతమందికి వేరుచేసే సంస్కారం, కొంతమందికి మాటిమాటికి పరచింతన చేసే సంస్కారం, కొంతమందికి పరచింతన వినే సంస్కారం, రకరకాల సంస్కారాలు, వీటి గురించి అయితే బాబా కంటే ఎక్కువ మీకే తెలుసు. కానీ బాప్‌దాదా అడుగుతున్నారు – వేటినైతే మీరు నా సంస్కారం అని అంటున్నారో, అవి మీవా? ఎవరివి? (రావణునివి). నావి అని ఎందుకు అంటున్నారు? రావణాసురునివి అని ఎప్పుడూ అనటం లేదు. నా సంస్కారం అంటున్నారు. ఈ “నాది” అనే మాటే పురుషార్థంలో బలహీనం చేస్తుంది.
- జబ్బు వస్తే ఏడవటం ప్రారంభిస్తున్నారు. జబ్బు వచ్చేసింది, జబ్బు వచ్చేసింది అని బలహీనం అవ్వడం మందా? ఇలా బలహీనం అయితే అనారోగ్యం పోతుందా లేదా పెరుగుతుందా? కర్మలఖాతా వచ్చింది, అనారోగ్యం వచ్చింది కానీ బలహీనత ద్వారా జబ్బు పెంచుకుంటున్నారు. అందువలన ధైర్యవంతులుగా అవ్వండి. బాబా కూడా సహాయకారి అవుతారు. ఏడుస్తూ – అయ్యో ఏమి చేయము, ఏమి చేయము అని అంటున్నారు మరియు మరలా బాబా సహాయం చేయటం లేదు అంటున్నారు. ఇలా అనకండి. ఎవరైతే ధైర్యం పెట్టుకుంటారో వారికే సహాయం లభిస్తుంది.
- ఎలా అయితే మనుష్యులు చనిపోయినప్పుడు మొదట అంటిస్తారు తర్వాత ఎముకలు ఏవైతే ఉన్నాయో వాటిని నదిలో కలిపేసి సమాప్తి అయిపోయింది అంటారు. అలాగే మీరు కూడా జ్ఞానం యొక్క విషయాల ద్వారా, ధారణా పాయింట్స్ ద్వారా రావణుడిని చంపుతున్నారు. కానీ కేవలం చంపటం ద్వారా రావణుడు వదలడు. యోగాగ్నిలో స్వాహా చేయాలి తర్వాత మిగిలిన ఎముకలను జ్ఞానసాగరుడైన బాబాకి అర్పణ చేయాలి అప్పుడు రావణుడు సమాప్తి అవుతాడు. ఏమాత్రం అంశమాత్రంగా మిగిలి ఉన్నా అంశం నుండి వంశం అయిపోతుంది.
- ధనంలో కూడా లోటుపాట్లు వస్తాయి. కోటీశ్వరులకే అలా జరుగుతున్నప్పుడు వారి ముందు మీరు ఎంత? అది అయితే జరగవలసిందే. కానీ మీకైతే పక్కా నిశ్చయం ఉంది కదా! బాబా మాకు తోడు అని సత్యంగా ఉంటే ఎటువంటి పరిస్థితులోనైనా బాప్‌దాదా పప్పు, రొట్టె తప్పక పెడతారు. రెండు, రెండు కూరలు పెట్టరు. కానీ పప్పు, రొట్టె పెడతారు అలాగని పనితో అలసిపోయి బాబా పప్పు, రొట్టె పెడతారని కూర్చోకండి. ఇలా సోమరితనం, బద్ధకం ఉన్నవారికి లభించదు. సత్యమైన మనస్సుకే బాబా రాజీ అవుతారు.

-  సాధనాలు ఉండటం చెడు కాదు. ఈ సాధనాలు కూడా  మీ కర్మకి లేదా యోగానికి ఫలం కానీ వృత్తి ఎలా ఉండాలి? సాధనాల యొక్క ప్రవృత్తిలో, సాధనాలకు వశం అయిపోయి చిక్కుకుని పోలేదు కదా? కమలపుష్ప సమానంగా అతీతంగా మరియు బాబాకి ప్రియంగా ఉండాలి. వాటిని ఉపయో గించుకుంటూ వాటి ప్రభావంలోకి రాకండి. అతీతంగా ఉండండి. సాధనాలు బేహద్ వైరాగ్యవృత్తిని గుప్తం చేయకూడదు. ఇప్పుడు విశ్వం అతివైపు వెళ్తుంది. అందువలన ఇప్పుడు సత్యమైన వైరాగ్యవృత్తి అవసరం.
-  ధనం యొక్క భాగ్యం అంటే బ్రాహ్మణ జీవితంలో లక్షాధికారి లేదా కోటీశ్వరులు అవ్వటం కాదు. ధనం యొక్క భాగ్యానికి గుర్తు – సంగమయుగంలో బ్రాహ్మణాత్మలైన మీరు తినటానికి, త్రాగడానికి మరియు విశ్రాంతిగా ఉండటానికి చాలినంత ధనం ఉంటే చాలు. దీనితో పాటు సేవ చేయటానికి కూడా ధనం కావాలి. సేవ కోసం ధనం విషయంలో కూడా ఎప్పుడూ లోటు రాదు, పెనుగులాడనవసరం లేదు. సేవా సమయానికి ఎలాగైనా, ఎక్కడి నుండి అయినా భాగ్యవిధాత బాబా ఆ సమయానికి ఎవరొకరిని నిమిత్తం చేసేస్తారు.
-  ఏ విషయంలో అలజడి అవ్వకూడదు. మంచిది మరియు మంచిగానే ఉంటుంది. చాలా మంచిది, చాలా మంచిది అంటూ మీరు కూడా మంచిగా అయిపోతారు మరియు డ్రామాలో ప్రతి దృశ్యం కూడా మంచిగా అయిపోతుంది. ఎందుకంటే మీరు మంచిగా అయ్యే తరంగాలు ఎటువంటి  దృశ్యాన్ని అయినా అశుభాన్ని శుభంలోకి మారుస్తాయి. పిల్లలైన మీలో ఇంత శక్తి ఉంది కేవలం దానిని ఉపయోగించుకోండి. శక్తులు చాలా ఉన్నాయి. సమయానికి ఉపయో గించుకుని చూడండి అప్పుడు చాలా మంచిమంచి అనుభవాలు చేసుకుంటారు.
-  ప్రకృతి యొక్క ఆపదలను ఎవ్వరు ఆపలేరు. కనుక మీ యొక్క స్వస్థితిని అచంచలంగా, స్థిరంగా మరియు మీ యొక్క బుద్ధిని, మనస్సు యొక్క లైన్‌ని స్పష్టంగా ఉంచుకోండి. స్పష్టంగా ఉంటే బాబా నుండి ప్రేరణ వస్తుంది. ఆ సమయంలో బయటికి వచ్చేస్తాం, లోపల  కూర్చుంటాం, తలుపు దగ్గర కూర్చుంటాం, ఇంటి పైన కూర్చుంటాం అని ఆలోచించకండి. మీ పాదాలు స్వతహాగానే రక్షణాస్థానం వైపుకి నడిచేస్తాయి, భయపడవలసిన అవసరం లేదు. ఒకవేళ భయం అనిపిస్తే మధువనం యొక్క ఇల్లు ఉంది.
-  దాతగా అయ్యి సహయోగం ఇవ్వండి, విషయాలను చూడకండి. స్వమానంలో ఉండండి మరియు గౌరవాన్ని ఇచ్చి సహయోగిగా అవ్వండి. ఎందుకంటే ఏ ఆత్మకైనా మీరు మనస్సుతో గౌరవం ఇవ్వటం అనేది చాలా – చాలా గొప్పపుణ్యం. బలహీన ఆత్మని ఉత్సాహ, ఉల్లాసాలలోకి తీసుకురావటం ఎంత గొప్ప పుణ్యం! పడిపోయిన వారిని పడేయకూడదు. దగ్గరికి తీసుకోవాలి. అంటే శారీరకంగా దగ్గరికి తీసుకోవటం కాదు. వారిని బాబా సమానంగా తయారుచేయాలి. వారిలో ఉండే విశేషతను ప్రోత్సహించి వారిలో ధైర్యాన్ని కలిగించాలి.

- వైద్యవర్గం వారు కూడా యోగం ద్వారా గుండె కూడా బాగా పనిచేస్తుంది అని ప్రత్యక్షంగా చేసి చూపించారు. ఇప్పుడు ప్రపంచం వారు కూడా ఇటువంటి ఋజువులే చూడాలనుకుంటున్నారు. యోగం ద్వారా అన్నీ జరుగుతాయి అని అందరి ధ్యాస యోగం వైపుకి తీసుకురండి ఆధ్యాత్మిక వైపుకి తీసుకురండి. వైద్యరంగం వారు ముందు, ముందు ఇతర వ్యాధులకు కూడా చేయగలరు. పరమాత్ముని ఆశీర్వాదం కూడా అన్నీ చేయగలదు అనే మాటను ప్రత్యక్షం చేయండి. విజ్ఞాన శక్తితో తయారైన మందులు రోగాన్ని తగ్గిస్తున్నప్పుడు పరమాత్ముని పవిత్ర ఆశీర్వాదం తగ్గించలేదా?
- సత్యమైన మనస్సు కలిగినవారిగా అవ్వాలి. సత్యమైన మనస్సుకే బాబా రాజీ అవుతారు. సత్యం చెప్పిన వారి పొరపాటు సగం క్షమించబడుతుంది. అసత్యం మాట్లాడేవారి మనస్సు లోలోపలే తినేస్తూ ఉంటుంది. ఏదైనా ముల్లు కాలులో గ్రుచ్చుకుంటే అది లోలోపలే గ్రుచ్చుకుంటూ ఉంటుంది కదా! అలాగే అసత్యం మాట్లాడేవారికి లోపల ఎప్పుడు సంతోషం ఉండదు. ఏదోక సమస్య వస్తూనే ఉంటుంది. అందువలన స్పష్ట ఆత్మగా అవ్వండి. బాబా నుండి సహాయం లభిస్తుంది అప్పుడు సహజంగా మాయను జయించగలరు.
- శివబాబా యొక్క సూక్తి ఏమిటంటే – " స్వచ్ఛమైన మరియు సత్యమైన హృదయానికే బాబా రాజీ అవుతారు". ఏదైనా మురికి వచ్చినా ఎందుకంటే ఇది మురికి ప్రపంచం కనుక వాయు మండలంలో మురికి ఎగిరి వస్తుంది కానీ దానిని మీ దగ్గర పెట్టుకోకండి. స్థూలంగా మనం నిద్రించే గదిలో మురికిని తొలగించుకోకపోతే ఎలా అయితే అనారోగ్యం వస్తుందో అలాగే మనస్సులో మురికిని తొలగించుకోకపోతే అది వృద్ధి అవుతుంది. ఆ సమయంలో మనస్సులో " నా బాబా " అనుకుంటే బాబా హాజరైపోతారు. మురికి తొలగిపోతుంది.
- మున్ముందు ప్రాపంచిక విషయాలు చాలా మారనున్నాయి, ప్రభుత్వం యొక్క నియమాలు కూడా మారనున్నాయి అందువలన ప్రతి ఒక్కరి జీవితంలో విషయాలు రావల్సిందే. విషయాలు అంటే వ్యర్ధవిషయాలు. కనుక ఆ వ్యర్థాన్ని సమాప్తి చేసుకునేటందుకు సమర్ధసంకల్పాలు కావాలి. వరదానం అంటే శ్రేష్టసంకల్పం. కనుక వ్యర్థాన్ని సమర్ధంగా చేసుకునేటందుకు వరదానం, స్లోగన్ మరియు మురళీ వినాలి. రోజూ ఆశ్రమానికి రాలేని పరిస్థితుల్లో ఫోన్ ద్వారానైనా బాబా వాక్యాలు వినాలి.
- అమృతవేళ లేచినప్పుడు కళ్ళు తెరుస్తూనే మొట్టమొదట శివబాబాకి గుడ్‌మార్నింగ్ చెప్పండి. లేవగానే మంచి వాళ్ళను చూస్తే రోజంతా మంచిగా ఉంటుంది అంటారు కదా! అయితే అందరికంటే మంచివారు ఎవరు? శివబాబా అందువలన కళ్ళు తెరుస్తూనే శివబాబాకి గుడ్‌మార్నింగ్ చెప్పండి. తిరిగి రాత్రి పడుకునే ముందు శివబాబా గుడ్‌నైట్ అని చెప్పండి. అప్పుడు రోజంతా బావుంటుంది. ఎప్పుడూ దు:ఖం యొక్క అల రాదు. సహజయోగిగా అవ్వండి చాలు. నేను ఆత్మను, శివబాబా సంతానాన్ని అనుకుంటే సహజయోగి అయిపోయినట్లే.

- మాయ చాలా తెలివైనది విశేషంగా అమృతవేళ సమయంలోనే బాబా నుండి వేరు చేయడానికి వస్తుంది. ఎలా అయితే గారడీ చేసేవారు తమ గారడీతో ప్రజలను ఆకర్షితం చేసుకుంటారు కదా అదేవిధంగా మాయ కూడా రకరకాలైన సోమరితనం, నిర్లక్ష్యం, వ్యర్ధసంకల్పాల గారడీతో ఆకర్షితం చేసుకుంటుంది అందువలన ఆ సమయంలో బాబా నుండి లభించే సహజప్రాప్తి నుండి వంచితం అయిపోతున్నారు. రోజంతా ఎంత పురుషార్ధం చేసినా ఆదికాలం బలహీనంగా ఉన్న కారణంగా శ్రమ ఎక్కువ, ప్రాప్తి తక్కువ ఉంటుంది.
- అంతిమ సమయంలో ఒకవైపు తమోగుణీ ఆత్మల యుద్ధం, రెండవవైపు భక్తిఆత్మల రకరకాల పిలుపులు. అలాగే ఆ సమయంలో పాత సంస్కారాలు కూడా అవకాశం తీసుకుంటాయి. కొంతమంది దగ్గరికి కర్మభోగరూపంలో, కొంతమంది దగ్గరికి కర్మసంబంధీకుల బంధన రూపంలో, కొంతమంది దగ్గరికి వ్యర్ధసంకల్పాల రూపంలో వస్తాయి.ఇలా నలువైపుల అలజడి వాతావరణం ఉంటుంది. రాజ్యశక్తి, ధర్మశక్తి, విజ్ఞానశక్తి మరియు అనేక రకాలైన బాహుబలం కలిగినవారు అలజడిలో ఉంటారు.ఆ సమయంలో మీకు బిందువు పెట్టే అభ్యాసం ఉండాలి.
- ఆత్మల సాంగత్యంలో ఉంటూ బాబా యొక్క తోడుని మర్చిపోకండి లేకపోతే కనుక సమయానికి ఆ ఆత్మ యొక్క తోడు స్మృతి వస్తుంది మరియు బాబాని మర్చిపోతారు కనుక సమయానికి మోసపోతారు. ఎందుకంటే సాకార శరీరధారిని తోడుగా చేసుకునే అలవాటు అయితే కనుక అవ్యక్త బాబా మరియు నిరాకారి బాబా తర్వాత స్మృతి వస్తారు, మొదట శరీరధారియే స్మృతి వస్తారు. ఒకవేళ ఏ సమయంలోనైనా మొదట సాకారతోడు స్మృతి వస్తే ఆ ఆత్మ నెంబర్‌వన్ అయిపోతుంది మరియు బాబా రెండవ నెంబర్ అయిపోతారు.
- ప్రసన్నచిత్‌ల గుర్తు ఏమిటంటే వారు సదా నిస్వార్ధంగా మరియు సదా సర్వులను నిర్దోషిగా అనుభవం చేసుకుంటారు. ఇతరులు ఎవరిపైనా దోషం పెట్టరు. నా భాగ్యాన్ని ఇలా తయారు చేశాడు అని భాగ్యవిధాత పై దోషం పెట్టరు; డ్రామాలో నా పాత్ర ఇంతే అని డ్రామాపై దోషం పెట్టరు; వీరి స్వభావ సంస్కారం ఈ విధంగా ఉంది అని వ్యక్తిపైనా దోషం పెట్టరు; వాయుమండలం ఈ విధంగా ఉంది అని ప్రకృతిపై కూడా దోషం పెట్టరు; నా శరీరమే అలాంటిది అని శరీరంపై దోషం పెట్టరు. ప్రసన్నచిత్ అనగా సదా నిస్వార్ధి మరియు నిర్దోషి దృష్టి, వృత్తి కలిగిన వారు.
- అమృతవేళ రోజుని ప్రారంభిస్తూ బాబాని కలుసుకుంటూ మాస్టర్ వరదాత అయ్యి వరదాత నుండి వరదానాన్ని తీసుకునే శ్రేష్ట ఆత్మను; స్వయంగా భాగ్యవిధాత ద్వారా భాగ్యాన్ని పొందే పదమాపద భాగ్యశాలి ఆత్మను అనే శ్రేష్ట స్వమానాలను స్మృతిలోకి తెచ్చుకోండి. సమయం వరదాని మరియు వరదాత, విధాత మీ వెంట ఉన్నారు. కనుక మాస్టర్ వరదానియై స్వయం కూడా సంపన్నంగా అవుతున్నాను మరియు ఇతరాత్మలకు కూడా వరదానాన్ని ఇచ్చే వరదాత ఆత్మను అనే స్మృతి స్వరూపాన్ని ప్రత్యక్షం చేయండి.

- ఎప్పుడైనా కానీ ప్రాపంచిక వాతావరణంతో లేదా భిన్న భిన్న సమస్యలతో స్వయానికి ఏ మాత్రం ఒంటరితనం లేదా ఉదాశీనత అనుభవం అయితే బాబాని ఇలా సుందరమైన బిడ్డగా చేసుకుని అడుకోండి లేదా సఖుడిగా చేసుకుని ఆడుకోండి. ఎప్పుడైనా అలసిపోతే తల్లి రూపంలో బాబా యొక్క బడిలో నిద్రపోండి, ఒడిలో ఇమిడిపోండి.ఎప్పుడైనా మానసికంగా బలహీనం అయితే సర్వశక్తివంతుని స్వరూపంతో మాస్టర్ సర్వశక్తివంతుడిని అనే స్మృతి రూపాన్ని అనుభవం చేసుకోండి. అప్పుడు మానసికంగా బలహీనంగా ఉన్న మీ మనస్సు సంతోషం అయిపోతుంది.
- ఈ ఆలౌకిక జీవితంలో ఆత్మ మరియు ప్రకృతి రెండింటి ఆరోగ్యం అవసరం. ఆత్మ ఆరోగ్యంగా ఉంటే తనువు యొక్క కర్మలఖాతా లేదా రోగం శూలంలాంటిది ముల్లుగా అయిపోతుంది.మరియు స్వస్థితి ద్వారా స్వస్థతను అనుభవం చేసుకుంటారు.వారి ముఖంలో మరియు ముఖకవళికల్లో రోగం యొక్క కష్టం యొక్క గుర్తులు కూడా కనిపించవు.నోటి ద్వారా ఏప్పుడూ రోగాన్ని వర్ణించదు. కర్మభోగం యొక్క వర్ణనకు బదులు కర్మయోగి స్థితిని వర్ణిస్తారు.ఎందుకంటే రోగం యొక్క వర్ణన కూడా రోగం యొక్క వృద్ధికి కారణమవుతుంది.
- ఈరోజుల్లో పెద్ద పెద్ద ప్రసిద్ధమైన ధనవంతులు ధనం సంపాదించడానికి బదులు ఆ ధనాన్ని సంభాళించే అలజడిలో ఉన్నారు. ఆ అలజడిలో బాబాను గ్రహించడానికి కూడా ఖాళీ లేదు. తమని తాము రక్షించుకోవడంలో మరియు ధనాన్ని రక్షించుకోవడంలోనే సమయాన్ని గడిపేస్తున్నారు. చక్రవర్తులే కానీ చింతతో ఉండే చక్రవర్తులు ఎందుకంటే అది కూడా నల్లధనం కదా! అందువలనే చింతతో ఉండే చక్రవర్తులు. మరియు మీరు బయటికి గుడ్డిగవ్వ కూడా లేనట్లుగా కన్పిస్తారు కానీ నిశ్చింతాచక్రవర్తులు. బీదవారిగా ఉంటూ కూడా చక్రవర్తులు.
- బాబా దయాహృదయునిగా ఒకటికి కోటానుకోట్లు ఇచ్చే విధానం ఈ సమయంలోనే ఉంటుంది. అంతిమంలో కర్మలఖాతాను పూర్తి చేసే తన సహాయోగిని ఉపయోగిస్తారు. ఆ సహాయోగి ఎవరు? ధర్మరాజు. అప్పుడు ఒకటి కోటానుకోట్లు అనే లెక్క సమాప్తం అయిపోతుంది. ఇప్పుడు దయాహృదయుడు కానీ తర్వాత లెక్కలఖాతా మొదలవుతుంది. ఈ సమయంలో అయితే పిల్లల్ని క్షమిస్తున్నారు కూడా; కఠిన పొరపాటుని కూడా క్షమించి మరింత సహాయకారి అయ్యి ముందుకి ఎగిరింప చేస్తున్నారు. ధర్మరాజు క్షమించరు.
- కొన్ని విషయాలు మంచిరూపంలో ఎదురుగా వస్తాయి. కొన్ని విషయాలు మంచివే అయిన్నప్పటికీ బయటికి నష్టం కలిగించే రూపంలో ఉంటాయి.ఇటువంటి విషయాలు చాలా వస్తాయి. ఇప్పటివరకు ఈ రూపాలతో చాలా విషయాలు వస్తూ ఉన్నాయి మరియు వస్తుంటాయి కూడా కానీ ఆ నష్టం యొక్క పరదా లోపల లాభం దాగి ఉంటుంది. బయటికి ఆ పరదా నష్టంగా కనిపిస్తుంది. ఒకవేళ కొద్ది సమయం ధైర్యంతో, సహనశీలత స్థితిలో , అంతర్ముఖి అయ్యి చూస్తే బయట పరదా లోపల దాగి ఉన్న లాభమే మీకు కనిపిస్తుంది. పైది చూస్తున్నప్పటికీ కనిపించదు.

# 7

# ఏడు మాటల్లో శివపరమాత్మ మహావాక్యాలు

- మొత్తం రోజంతటిలో మధ్యమధ్యలో 5 నిమిషాలు తీసి 5 స్వరూపాల యొక్క వ్యాయామం చేయండి. 1. పరంధామంలో మెరిసే జ్యోతిస్వరూప ఆత్మగా అనుభవం చేసుకోండి 2. సూక్ష్మవతనంలో ఫరిస్తాగా అనుభవం చేసుకోండి 3. ద్వాపరయుగంలో మీ పూజ్యరూపాన్ని అనుభవం చేసుకోండి 4. సంగమయుగంలో మీ బ్రాహ్మణరూపాన్ని అనుభవం చేసుకోండి 5. సత్యయుగంలో మీ దేవతారూపాన్ని అనుభవం చేసుకోండి. ఈ అభ్యాసం ఉత్సాహ, ఉల్లాసాలలో ఉంచుతుంది. ఎగిరేకళను అనుభవం చేయిస్తుంది. దీని వలన మనస్సుకి బలం చేకూరుతుంది మరియు మనస్సుకి కంట్రోల్ వస్తుంది.
- కొంతమంది పిల్లలు అనుకుంటున్నారు మరియు అంటున్నారు ఆ విషయమే చెడ్డది లేదా పొరపాటు అయినప్పుడు పొరపాటుని పొరపాటుగానే చెప్పాలి కదా అని. పొరపాటుని పొరపాటుగానే అర్థం చేసుకోవాలి కదా! అని కానీ పొరపాటుని పొరపాటుగా అర్థం చేసుకోవటం, తప్పొప్పులను తెలుసుకోవటం వేరేవిషయం కానీ జ్ఞానస్వరూపంతో తెలుసుకునేవారు అర్థం చేసుకున్న తర్వాత స్వయంలో ఏ ఆత్మ యొక్క చెడుని, చెడుగా తమ బుద్ధిలో ధారణ చేయరు. కనుక అర్థంచేసుకోవటం వేరే విషయం, అర్థంచేసుకోవటం వరకు ఒప్పే కానీ స్వయంలో లేదా మీ మనస్సులో,బుద్ధిలో, వృత్తిలో, మాటలో ఇతరుల చెడుని, చెడుగా ధారణ చేయకూడదు మరియు నింపుకోకూడదు.
- ఎంత బిజీగా ఉన్నా కానీ మధ్యమధ్యలో ఒక్క సెకను అయినా కానీ అశరీరిగా అయ్యే అభ్యాసం తప్పకుండా చేయండి. ఎవరితో అయినా మాట్లాడుతున్నా, ఎవరితో పనిచేస్తున్నా వారితో కూడా ఒక్క సెకను ఈ అభ్యాసం చేయించండి. ఎందుకంటే సమయప్రమాణంగా ఈ అశరీరి స్థితి యొక్క అనుభవం లేదా అభ్యాసం ఎవరిలో ఎక్కువగా ఉంటుందో వారే ముందు నెంబర్ తీసుకుంటారు. ఎందుకంటే సమయం అకస్మాత్తుగా సమాప్తి అయిపోతుంది. అశరీరీగా అయ్యే అభ్యాసం ఉంటే వెంటనే సమయం యొక్క సమాప్తి యొక్క తరంగాలు వస్తాయి. అందువలన ఇప్పటినుండి ఈ అభ్యాసాన్ని పెంచండి.
- ఎప్పుడైతే పరిస్థితులు, మాయ, సంస్కారాలు, భిన్న భిన్న స్వభావాల యొక్క తుఫాను వస్తుందో అప్పుడే నిశ్చయం యొక్క పునాది ఎంత గట్టిగా ఉందో అర్థమవుతుంది. ఈ పాత ప్రపంచంలో రకరకాలైన తుఫానులు ఎలా అయితే వస్తాయో అదేవిధంగా ఇక్కడ కూడా రకరకాల తుఫానులు వస్తాయి. తుఫాను సమయంలోనే నిశ్చయానికి పరీక్ష ఉంటుంది. తుఫానులు పెద్ద పెద్ద పాత

వృక్షాలను కూడా పెకిలించి వేస్తాయో అదేవిధంగా ఈ మాయా తుఫానులు కూడా నిశ్చయం యొక్క పునాదిని పెకిలించి వేయడానికి ప్రయత్నిస్తాయి. కానీ ఫలితంలో చూస్తే పెకలించబడేది తక్కువ కానీ చలించేది ఎక్కువగా ఉంది.

- బుద్ధి తాజాగా ఉంటే తాజా బుద్ధి ద్వారా రెండు, మూడు గంటల్లో పూర్తయ్యే పనిని ఒక గంటలో చేసేయగలరు. అలసిపోయిన బుద్ధితో పని చేస్తే సమయం ఎక్కువ పడుతుంది. బుద్ధి ఎంత తాజాగా ఉంటుందో అంటే శరీరం యొక్క లెక్కప్రకారంగా కూడా తాజాగా మరియు ఆత్మిక ఉన్నతి రూపంలో కూడా తాజాగా ఇలా డబల్ తాజాదనం ఉంటే గంటలో చేసే పనిని అరగంటలో చేసేస్తారు. అందువలన సదా మీ దినచర్యలో బుద్ధిని తాజాగా ఉంచుకునే ధ్యాస పెట్టుకోండి. అలాగని ఎక్కువగా నిద్రపోయే అలవాటు కూడా ఉండకూడదు. శరీరం యొక్క లెక్కప్రకారం ఎంత సమయం విశ్రాంతి అవసరమో ఆ లెక్కప్రకారం విశ్రాంతి తీసుకునే ధ్యాస పెట్టుకోండి.
- పరమాత్మ స్నేహం మనస్పూర్వక స్నేహం. లౌకిక స్నేహం మనస్సుని ముక్కముక్కలుగా చేస్తుంది ఎందుకంటే పంచబడుతుంది కనుక, అనేకులతో స్నేహం జోడించవలసి ఉంటుంది. కానీ అలౌకిక స్నేహం మనస్సు యొక్క అనేక ముక్కలను కలిపేది. ఒక్క బాబాతో స్నేహం చేస్తే సర్వుల సహయోగిగా స్వతహాగానే అయిపోతారు; ఎందుకంటే బాబా బీజం. బీజానికి నీరు వేయటం ద్వారా ప్రతి ఆకుకి స్వతహాగానే లభిస్తుంది, ఆకు ఆకుకి నీరు వేయవలసిన అవసరం లేదు అదేవిధంగా ఆత్మిక తండ్రితో స్నేహం జోడించటం అంటే సర్వుల స్నేహిగా అవ్వటం. అందువలన మనస్సు ముక్కముక్కలుగా అవ్వదు.
- జ్ఞానం అంటే రత్నాలు, జ్ఞానం అంటే ప్రకాశం, జ్ఞానం అంటే శక్తి, జ్ఞానం అంటే చదువు కూడా, జ్ఞానం అంటే యుద్ధంలో ఉపయోగపడు శ్రేష్ఠ శస్త్రం కూడా! ఇదీ జ్ఞానం యొక్క విలువ. ఇంతటి విలువైన జ్ఞానాన్ని జీవితంలో ఎంతగా ఉపయోగిస్తారో అంత శక్తిని అనుభవం చేసుకుంటారు. ఎలా అయితే శస్త్రాన్ని సమయానికి ఉపయోగించకపోతే ఆ శస్త్రం పనికిరాకుండా పోతుంది అంటే దానికి ఎంత విలువ ఉండాలో అంత విలువ ఉండదు. అలాగే జ్ఞానం కూడా శస్త్రం. ఒకవేళ మాయాజీత్ అయ్యే సమయంలో ఈ శస్త్రాన్ని కార్యంలో ఉపయోగించకపోతే దానికి ఉన్న విలువని తక్కువ చేసినట్లే.
- బాబా నన్నే ఎక్కువ ప్రేమిస్తారు అని ఎవరు అనడానికి సరిపోరు. ఒకవేళ ఎవరైనా అంటే నన్ను మీకంటే ఎక్కువ ప్రేమిస్తారు అని చెప్పండి. బాబా కూడా నిజంగా అలాగే ప్రేమిస్తారు కూడా, ఏదో మామూలుగా చెప్పటం లేదు. ఏదో మీ మనస్సుని సంతోషం పెట్టడానికి చెప్పటం లేదు. ఎందుకంటే బాబాకి తెలుసు – ఎంతగానో భ్రమించి, అలసిపోయి, అలజడి అయిపోయారు అటువంటి వారు మరలా 5000 సంవత్సరాల తర్వాత కలిసారు. బాబా వెతికి వెతికి

పట్టుకున్నారు. ఉత్తరం, దక్షిణం, తూర్పు, పడమర అన్ని వైపుల నుండి పట్టుకున్నారు. ఇలా వెతికి తీసుకువచ్చినవారిపై ఎంత ప్రేమ ఉంటుంది! ప్రేమ లేకపోతే వెతకనే వెతకరు.

- శుభభావన అంటే శక్తిశాలి సంకల్పం. అన్ని శక్తుల కంటే సంకల్ప వేగం తీవ్రమైనది. సైన్స్ వారు ఎంత వేగవంతమైన సాధనాలు తయారుచేసినా కానీ వాటన్నింటికంటే తీవ్రవేగం సంకల్పానికి ఉంటుంది. ఏ ఆత్మపట్ల అయినా లేదా బేహద్ విశ్వంలోని ఆత్మలపట్ల కానీ శుభ భావన పెట్టుకుంటున్నారు అంటే ఈ ఆత్మకు కళ్యాణం జరగాలి అని శక్తిశాలి, శుభ,శుద్ధ సంకల్పం పెట్టుకుంటున్నారు. ఇలా మీలో ఎప్పుడైతే ఈ సంకల్పం, భావన ఉత్పన్నం అవుతుందో అప్పుడు ఆ ఆత్మ నాకు ఎవరి నుండో విశేషంగా శాంతి, శక్తి, సహయోగం లభిస్తున్నాయి అని అనుభవం చేసుకుంటారు.
- ఏకాంతప్రియ ఆత్మ ఎంత బిజీగా ఉన్నా కానీ మధ్యమధ్యలో ఒకటి రెండు ఘడియలు తీసి ఏకాంతాన్ని అనుభవం చేసుకుంటుంది. ఏకాంతప్రియ ఆత్మ తన సూక్ష్మశక్తులపై కూడా శక్తిశాలిగా ఉంటుంది అంటే మనస్సు,బుద్ధిని ఏ సమయంలో ఎక్కడ కావాలంటే అక్కడ ఉపయోగించగలరు. బయట పరిస్థితులు ఎంత అలజడి ఉన్నా కానీ ఏకాంతప్రియ ఆత్మ ఒకని స్మృతిలో సెకనులో ఏకాగ్రం అయిపోతారు. సముద్రంలో అలలు హోరు చాలా ఉంటుంది. చాలా అలజడి ఉంటుంది కానీ సముద్రం అడుగున ధ్వని ఉండదు. అలాగే ఒకని అంతంలోనే జ్ఞాన సాగరం యొక్క అంతంలోకి వెళ్ళిపోతే అలజడి సమాప్తి అయిపోయి ఏకాగ్రం అయిపోతారు.
- సారథి ఏ కర్మేంద్రియానికి వశం అవ్వరు. ఎందుకంటే మాయ ఎవరితోనైనా యుద్ధం చేసేటప్పుడు, మాయ ఏ విధితో యుద్ధం చేస్తుందంటే ఏదొక స్థూల కర్మేంద్రియాన్ని లేదా సూక్ష్మ శక్తులైన మనస్సు, బుద్ధి, సంస్కారాలలో ఏదొక దానిని పరవశం చేసుకుంటుంది.సారథి ఆత్మలైన మీకు బాబా ద్వారా మహామంత్రం లేదా వశీకరణ మంత్రం ఏదైతే లభించిందో దానిని మార్చేసి వశీకరణం అవ్వడానికి బదులు వశీభూతం చేసేసుకుంటుంది. ఇలా ఒక విషయంలోనైనా వశీభూతం అయిపోతే మిగిలిన భూతాలన్నీ ప్రవేశించేస్తాయి. ఎందుకంటే ఈ భూతాలకు కూడా పరస్పరంలో ఐక్యత ఉంటుంది. ఒకటి వచ్చిందంటే అన్నింటినీ ఆహ్వానం చేస్తుంది.
- ఎప్పుడైనా ఏదైనా వ్యర్థ లేదా సాధారణ కర్మ చేసే సమయంలో అది తప్పా, ఒప్పా అని స్వయం గ్రహించుకోలేనప్పుడు, అలాంటి పరిస్థితిలో పరవశం అయిపోతారు, అటువంటి పరిస్థితిలో సిద్ధి పొందడానికి శ్రేష్ఠ విధి ఏమిటి? ఎందుకంటే ఆ సమయంలో మీ బుద్ధి వశమై ఉంటుంది కనుక సత్యాన్ని కూడా అసత్యంగా భావిస్తారు, అసత్యాన్ని అసత్యంగా భావించరు, సత్యం అని చెప్తారు, మొండిగా ఉంటారు లేదా సత్యం అని రుజువు చేస్తూ ఉంటారు. వశీభూత బుద్ధి గల వారి గుర్తులు ఇవి. అటువంటి సమయంలో బాప్‌దాదా యొక్క ఒకే శ్రేష్ఠమతాన్ని గుర్తు ె ఎట్టుకోండి – బాబా ఎవరినైతే నిమిత్తం చేశారో ఆ నిమిత్తాత్మలు ఏ సలహా ఇస్తారో దానికి ప్రాముఖ్యత ఇవ్వాలి.

- ఉత్సాహం ఎలాంటిదంటే దాని ముందు పరిస్థితులు కనిపించవు. ఉత్సాహం తక్కువ అయినప్పుడే పరిస్థితులు యుద్ధం చేస్తాయి. ఉత్సాహం ఉంటే పరిస్థితులు యుద్ధం చేయవు, మీపై బలిహారం అయిపోతాయి. మీలో ఉత్సాహం ఉంటే ఇతరులు కూడా ఉత్సాహంతో ముందుకు వచ్చి మీకు సహయోగి అయిపోతారు. ధనం లోటుగా ఉన్నా కానీ అక్కడక్కడ ఉత్సాహమే ధనాన్ని తీసుకువస్తుంది. ఉత్సాహమనేది అయస్కాంతం వలె ధనాన్ని కూడా ఆకర్షించి తీసుకువస్తుంది, సహయోగులను, సఫలతను కూడా ఆకర్షించి తీసుకువస్తుంది. ధైర్యం, ఉత్సాహము ధూళిని కూడా ధనం చేసేస్తాయి అని భక్తిలో అంటారు కదా! అంటే అంత పరివర్తన జరుగుతుంది.
- ప్రతిజ్ఞ అయితే చేస్తున్నాము కానీ నడవగలమో లేదో, నిలుపుకోగలమో లేదో అని ఆలోచించకండి. ఇలా ఆలోచించడం అంటే బలహీనతను ఆహ్వానించడం. స్వయమే బలహీనతను అంటే మాయను ఆహ్వానిస్తున్నప్పుడు ఆ బలహీనత రావడానికి ముందే తయారుగా ఉంటుంది. మీరు దానిని ఆహ్వానిస్తున్నారు అందువలన ఏ సంకల్పం లేదా కర్మ చేస్తున్నా కానీ సమర్థస్థితిలో స్థితులై సమర్థతతో చేయండి. బలహీన సంకల్పాన్ని కలపకండి. ధైర్యం మరియు ధ్యాస ఉంటే బాబా సహాయం తప్పక లభిస్తుంది అనే శ్రేష్టసంకల్పం చేయండి. ఈవిధితో ప్రతిజ్ఞను ప్రత్యక్షంలోకి తీసుకురావటం చాలా సహజంగా అనుభవం చేసుకుంటారు.

8888888

# ఎనిమిది మాటల్లో శివపరమాత్మ మహావాక్యాలు

- ఒక పొరపాటు జరుగుతుంది కానీ ఆ పొరపాటు అయిపోయిన తర్వాత ఆ పొరపాటు గురించి ఆలోచిస్తున్నారు. ఎందుకు, ఏమిటి, ఎలాగ, ఈవిధంగా కాదు. ఆవిధంగా ... ఇలా ఏదొక రూపంలో విషయాన్ని వదలటం లేదు. ఆ విషయం వదిలేసి వెళ్ళిపోతుంది కానీ స్వయం మాత్రం ఆ విషయాన్ని వదలటం లేదు. ఎంత సమయం ఆలోచనా స్వరూపంగానే ఉంటూ యదార్ధస్మృతి స్వరూపంగా అవ్వరో అంత వరకు ఇలా మచ్చపై మచ్చ పడుతూనే ఉంటుంది. పరీక్షా సమయం తక్కువే కానీ వ్యర్ధం ఆలోచించే సంస్కారం కారణంగా పరీక్షా సమయం పెంచుకుంటున్నారు. సెకను పూర్తి కాగానే నిర్వికల్పస్థితి తయారైపోవాలి ఈ సంస్కారాన్ని తయారుచేసుకోండి. సంకల్పాల వేగం నిదానంగా ఉండాలి.
- మనస్సుతో అమాయకంగా అవ్వండి కానీ విషయాలలో మరియు కర్మలో అమాయకంగా అవ్వకండి. మనస్సుతో భోళాగా ఉండేవారు భోళానాధుడైన బాబాకి ఇష్టం. విషయాలలో అమాయకంగా అయితే స్వయం కూడా మోసపోతారు, ఇతరులను కూడా మోసం చేస్తారు. కర్మలో అమాయకులు అయితే స్వయానికి స్వయం నష్టపోతారు మరియు సేవలో కూడా నష్టం తీసుకువస్తారు.అందువలన మనస్సుతో అమాయకంగా అవ్వండి, పూర్తిగా సాధువుగా అంటే అమాయకంగా అయిపోండి. సాధువు అంటే మహాన్‌ఆత్మ. కానీ విషయాలలో మాత్రం త్రికాలదర్శి అయ్యి విషయాలు వినండి మరియు మాట్లాడండి. కర్మలో ప్రతి కర్మ యొక్క పరిణామాన్ని జ్ఞానసాగరులై తెలుసుకోండి మరియు ఆ తర్వాత చేయండి.
- వినాశనం, వినాశనం అంటూ ఎన్ని సంవత్సరాలు గడిచిపోయాయి! ఇప్పుడిక వినాశనం ఎప్పుడవుతుందో తెలియదు అని సోమరితనం, నిర్లక్ష్యం, బలహీనపురుషార్ధం అనే డన్‌లప్ పరుపుపై విశ్రాంతి తీసుకోవచ్చు, సమయానికి సరైపోతాము అంటున్నారు. సమయానికి మేము ముందు నెంబర్ తీసుకుంటాము చూస్తూ ఉండు అని బాబాకి కూడా పక్కాగా చెప్తున్నారు. కానీ బాప్‌దాదా అటువంటి పిల్లలకు సదా హెచ్చరిస్తున్నారు – సమయానికి మేల్కొని, సమయానుసారం పరివర్తన అయితే అదేమీ గొప్ప విషయం కాదు; సమయానుసారం చేస్తే సమయానికి మార్కులు వస్తాయి కానీ మీకు రావు. మొత్తానికి ఫలితం ఏమి వస్తుందంటే సోమరితనం, నిర్లక్ష్యం కారణంగా మోసపోతారు, ఇది కూడా కుంభకర్ణ నిద్ర.

- ఒకవైపు పాయింట్‌ని రిపీట్ చేస్తారు, రెండవవైపు వశీభూతం కూడా అయిపోతారు. ఇలా చేయకూడదు, ఇది జ్ఞానం కాదు, ఇది దివ్యగుణం కాదు, ఎవరికీ దు:ఖం ఇవ్వకూడదు ఇలా రిపీట్ చేస్తారు కానీ ఫెయిల్ కూడా అయిపోతూ ఉంటారు. ఆ సమయంలో వారిని ఇది ఒప్పా అని అడిగితే – కాదు కానీ అయిపోతుంది అని జవాబు ఇస్తారు. నోటితో పాయింట్స్ చెప్తూ ఉంటారు కూడా, మర్చిపోతూ ఉంటారు కూడా! వారిని ఏమంటారు? వినేవారు అంటారు. వినటం చాలా బాగా అనిపిస్తుంది. పాయింట్ చాలా శక్తిశాలి అంటారు కానీ ఉపయోగించే సమయంలో ఒకవేళ శక్తిశాలి పాయింట్ విజయీగా చేయలేదు లేదా సగమే విజయీగా చేసింది అంటే వారినేమంటారు? వినేవారు అనే అంటారు కదా! మోసపోతారు. ఇది కూడా కుంభకర్ణ నిద్ర యొక్క అంశం.
- అన్నింటిలో సర్దుకునే అలవాటు ఉండాలి. సర్దుకునేశక్తి సదా విజయీగా చేస్తుంది. బ్రహ్మాబాబా పిల్లలతో పిల్లవానిగా అయ్యి సర్దుకుపోయేవారు, పెద్దవారితో పెద్దవానిగా అయ్యి సర్దుకు పోయేవారు. బీదజీవితంలో మరియు సాధనాల ఉన్న జీవితంలో రెండింటిలో కూడా సర్దుకుపోవాలి మరియు సంతోషంతో ఉండాలి, ఆలోచిస్తూ ఉండటం కాదు. ఇక్కడ దు:ఖమైతే ఉండదు కానీ సంతోషంగా ఉండడానికి బదులు ఇది ఎలా అయ్యింది, ఇది ఏమిటి...ఇలా కొద్దిగా ఆలోచిస్తున్నారు. ఇలా ఆలోచించేవారికి సర్దుకునే మజాలో ఉండటానికి కొంచెం సమయం పడుతుంది. నాకు ఒక్కనికే వేరే గది కావాలి వేరేవారు ఉండకూడదు అని కొందరు అంటారు కానీ ఒక్కరికే గది దొరికినా మజాగా నిద్రపోండి లేదా 10 మంది మధ్యలో నిద్రపోవలసి వచ్చినా మజాతో నిద్రపోండి.
- ప్రకృతిజీత్‌గా అవుతున్నప్పుడు ప్రకృతి కూడా పరీక్ష పెడ్తుంది. ప్రకృతి ఏవిధంగా పరిక్ష పెడ్తుంది అంటే సాధనాల ద్వారా మిమ్మలందరినీ అలజడిలోకి తీసుకువస్తుంది. ఉదాహరణకి నీరు, ఇప్పటి వరకు నీటి ద్వారా పెద్ద పరీక్ష ఏదీ రాలేదు. నీటి ద్వారా తయారయ్యే సాధనాలు, అగ్ని ద్వారా తయారయ్యే సాధనాలు ఇలా ప్రకృతి యొక్క ప్రతి తత్వం ద్వారా తయారైన సాధనాలు మానవాత్మల జీవితంలో అల్పకాలిక సుఖానికి ఆధారం. ఈ తత్వాలన్నీ పరీక్ష పెడతాయి. ఇప్పుడైతే కేవలం నీటి యొక్క కొరత మాత్రమే వచ్చింది కానీ ఆ నీటి ద్వారా తయారయ్యే పదార్థాలు మీకు లభించనప్పుడు ఆ సమయంలోనే మీకు అసలైన పరీక్ష. ఇలా సమయానుసారంగా ప్రకృతి ద్వారా కూడా పరీక్షలు రానున్నవి.
- స్థాపన యొక్క ఆరంభంలో ఆసక్తి ఉందా, లేదా అనేది తెలుసుకోవడానికి మధ్యమధ్యలో తెలియకుండా కార్యక్రమాన్ని పెట్టేవారు. అంటే 15 రోజులు కేవలం ఎండిపోయిన రొట్టెలు, మజ్జిగ ఇచ్చేవారు, గోధమలు ఉన్నా కానీ ఇలా చేసి చూసేవారు. ఎటువంటి వ్యాధితోఉన్న వారు అయినా కానీ ఆ 15రోజులు అదే భోజనం తినాలి. కానీ ఎవరూ అనారోగ్యం పాలవ్వలేదు.

ఆస్మా ఉన్నవారికి కూడా బాగు అయిపోయింది కదా! ఈ కార్యక్రమం బాప్‌దాదా పెట్టారు అనే నషా ఉండేది కదా! విషం కూడా అమృతం అయిపోయింది (మీరా కధ) అని భక్తిలో చెప్తారు కదా! కానీ ఇక్కడైతే విషం కాదు, కేవలం ఎండిన రొట్టెలు మాత్రమే. నిశ్చయం మరియు నషా ప్రతి పరిస్థితిలో విజయీగా చేస్తుంది. ఇలా ఎండిపోయిన రొట్టెలు కూడా తినవలసిన పరిస్థితులు వస్తాయి.

- అన్ని రకాల బరువులను బాబాకి ఇచ్చేయండి. భారం మోసే అవకాశాన్ని బాబా అడుగుతున్నారు. ఒకవేళ మధ్యలో మాయా తుఫానులు వచ్చినా కానీ చత్రఛ్చాయగా అయ్యి సదా మిమ్మల్ని రక్షిస్తున్నారు కూడా. చత్రఛ్చాయ ఉంటే తుఫాను ఏమి చేయగలదు! అదేవిధంగా సేవాధారిగా కూడా తయారు చేస్తున్నారు కానీ తన తెలివైన బుద్ధితో వారికి ప్రేరణ కూడా ఇస్తారు. దీని ద్వారా పేరు పిల్లలకు వస్తుంది, బాబా పని సహజంగా అయిపోతుంది. ఎంత గారాభంగా మరియు ప్రేమతో పాలన చేస్తున్నారంటే మిమ్మల్ని సదా అనేక ఊయలలో ఊపుతూ ఉంటారు. పాదం క్రింద పెట్టనివ్వరు. ఒకొక్కసారి సంతోషం అనే ఊయలలో, ఒకొక్కసారి సుఖం అనే ఊయలలో, ఒకొక్కసారి బాబా ఒడి అనే ఊయలలో, ఆనందం, ప్రేమ, శాంతి యొక్క ఊయలలో ఊపుతూ ఉంటారు.
- మననం చేయటం అంటే బుద్ధి ద్వారా భోజనాన్ని అరిగించుకోవటం. ఎలా అయితే స్థూలభోజనం కూడా అరగకపోతే శక్తిగా తయారవ్వదు.కేవలం నోటి యొక్క రుచి వరకే ఉండిపోతుంది.అలాగే వర్ణన చేసేవారికి కూడా కేవలం జ్ఞానం నోటి యొక్క వర్ణన వరకు ఉండిపోతుంది కానీ మననం చేసేవారు బుద్ధి ద్వారా ధారణ చేసి శక్తిశాలిగా అవుతారు.మననశక్తితో ఉండేవారు అన్ని విషయాలలో శక్తిశాలి ఆత్మలుగా అవుతారు.మననం చేసేవారు సదా స్వచింతనలో బిజీగా ఉన్న కారణంగా మాయ యొక్క అనేక రకాలైన విఘ్నాల నుండి సహజంగా ముక్తి అవుతారు. ఎందుకంటే బుద్ధి బిజీగా ఉంటుంది.మాయ కూడా బిజీ చూసి తొలగిపోతుంది.రెండవ విషయం – మననం చేయటం ద్వారా శక్తిశాలిగా అయిన కారణంగా స్వస్థితి ఏ పరిస్థితిలో ఓడిపోదు.
- బాబా వారిగా అయిన కారణంగా సమయానుసారంగా ప్రకృతి దాసి అయిపోతుంది అంటే వైభవాల యొక్క, సాధనాల యొక్క ప్రాప్తి పెరిగిపోతూ ఉంది. బాబా వారిగా అయిన దానికి ఫలంగా లభించిన ప్రాప్తులు ఇవి; కనుక ఫలాన్ని తింటూ బీజాన్ని మర్చిపోకూడదు. మరి కొంచెం సమయం ఈ సాధనాలు పెరుగుతాయి కానీ విశ్రాంతిగా ఉంటూ రాముడిని మర్చిపోకండి. సత్యమైన సీతగా ఉండాలి. మర్యాద అనే రేఖ నుండి సంకల్పమాత్రంగా వ్రేలు అయినా బయటకి రాకూడదు. ఎందుకంటే సాధన లేకుండా ఈ సాధనాలను ఉపయోగించుకుంటే ఇవి బంగారు జింక వలె అయిపోతాయి. అందువలన వ్యక్తి మరియు వైభవం యొక్క తగుల్పాటు మరియు లొంగుబాటు నుండి సదా మిమ్మల్ని మీరు రక్షణగా ఉంచుకోవాలి.

- మానసికంగా బలహీనం అయిపోవటం 2. ఇతరుల విశేషతను లేదా భాగ్యాన్ని లేదా పాత్రను చూసి ఈర్ష్య ఉత్పన్న మవుతుంది. ధైర్యం తక్కువ ఉంటుంది, ఈర్ష్య ఎక్కువ ఉంటుంది. మానసికంగా బలహీనంగా ఉన్నవారు కూడా ఎప్పుడూ ప్రసన్నంగా ఉండలేరు; మరియు ఈర్ష్య ఉన్నవారు కూడా ఎప్పుడూ ప్రసన్నంగా ఉండలేరు. ఎందుకంటే ఇద్దరికీ తమ తమ కోరిక తీరదు అందువలన ప్రసన్నంగా ఉండరు. ప్రసన్నంగా ఉండాలంటే డ్రామా నియమాను సారంగా సంగమయుగంలో ప్రతీ బ్రాహ్మణాత్మకి ఏదొక విశేషత లభించి ఉంటుంది. మొదట మీ విశేషతను గ్రహించండి, కర్మలో ఉపయోగించండి. ఇతరుల విశేషతను చూసి బలహీనతలోకి లేదా ఈర్ష్యలోకి రాకండి. మీ విశేషతను కార్యంలో ఉపయోగించంటం ద్వారా ఒక విశేషత ఇతర విశేషతలను తీసుకువస్తుంది.
- కొంతమంది తమ బలహీనత గురించి వర్ణిస్తారు. నేను బలహీనుడను అని మాటిమాటికి అదే స్మృతిలోకి తెచ్చుకుంటూ ఉంటారు, అలాంటి నాజూకుగా కాకూడదు. విశేషతలను మర్చిపోతారు, బలహీనతల గురించే ఆలోచిస్తారు కనుక ఆవిధంగా చేయకండి. బలహీనత తప్పకుండా బాబాకి చెప్పండి కానీ బాబాకి ఇచ్చేసిన తర్వాత అది ఎవరి దగ్గర ఉంటుంది! బాబాకి ఇచ్చేసారు కదా మరలా నేను ఇలా ఉన్నాను అని ఎందుకు ఆలోచిస్తున్నారు. ఏ బలహీనత అయితే మీరు ఇచ్చేసారో ఆ స్థానంలో బాప్‌దాదా మీకు శక్తిని, సంతోషాన్ని, ఉత్సాహ ఉల్లాసాలను నింపుతారు. ఈవిధంగా బాప్‌దాదా ఇచ్చింది తీసుకోరు, జవాబు లభించలేదు అనుకుంటారు. బాబా ఇచ్చేది తీసుకోవడానికి ప్రయత్నించండి.
- కర్మయోగి అయిన వారికి కర్మలో కూడా బాబా తోడు ఉన్న కారణంగా బాబా నుండి వారికి మరింత సహాయం లభిస్తుంది. చేతులు మీవే, బాబా అయితే తన కాళ్ళు,చేతులతో పనిచేయరు కదా! కనుక చేయి మీదే కానీ సహాయం బాబాది; అప్పుడు డబల్ శక్తితో పని బాగా అవుతుంది కదా! ఎంత కష్టమైన పని అయినా కానీ బాబా యొక్క సహాయం తప్పక ఉంటుంది. ఆ సహాయం సదా ఉత్సాహ ఉల్లాసాలను, ధైర్యాన్ని, శక్తిని ఇచ్చి అలసట లేకుండా చేస్తుంది. ఏ కార్యంలో అయితే ఉత్సాహ, ఉల్లాసాలు లేదా అలసిపోనిస్థితి ఉంటుందో ఆ పని సఫలం అవుతుంది కదా! బాబా చేతులతో పని చేయరు కానీ సహాయాన్ని అందించే పని చేస్తారు. కనుక కర్మయోగి జీవితం అంటే డబల్‌శక్తితో కార్యం చేసే జీవితం.
- బ్రాహ్మణులుగా అవ్వటం అంటే మంచిదే మంచిది. కలలో కూడా అనుకోని విషయాలు వస్తాయి. కొన్ని విషయాలు అజ్ఞానకాలంలో కూడా జరగనివి వస్తాయి. ఉదాహరణకి అజ్ఞానంలో ఉన్నప్పుడు వ్యాపారంలో దెబ్బ తినలేదు. జ్ఞానంలోకి వచ్చిన తరువాత వ్యాపారంలో అలజడి వచ్చిందనుకోండి. అయితే జ్ఞానం వదిలేద్దాం అని భయపడుతున్నారు. కానీ ఏ పరిస్థితి వచ్చినా ఆ కొంచెం సమయం దానిని శిక్షకునిగా భావించండి. శిక్షకుడు ఏమి చేస్తాడు? శిక్షణ ఇస్తాడు.

అలాగే పరిస్థితి కూడా విశేషంగా మిమ్మల్ని రెండు శక్తుల యొక్క అనుభవీగా చేస్తుంది.

1. సహనశక్తి, అతీత స్థితి, నష్టోమోహా 2. ఎదుర్కోనే శక్తి యొక్క పాఠం చదివిస్తుంది. ఈ పరిస్థితి ఈ రెండు పాఠాలను చదివించడానికి వచ్చింది అని ఆ రెండు పాఠాలను ఇక ముందు కోసం కూడా నేర్చుకోండి.

-  కుటుంబంలో గొడవలు లేకుండా ఉండవు, గొడవలు వస్తాయి. కానీ మీరు నిమిత్తులుగా అయ్యి సాక్షిగా అయ్యి పరిస్థితిని బాబా యొక్క శక్తితో పరిష్కరించండి. గృహస్థీగా అయ్యి ఆలోచిస్తే ఇంకా అలజడి అవుతుంది. అందువలన మొదట పూర్తిగా అతీతంగా, నిమిత్తంగా అయిపోండి. నాది అనే భావన ఉండకూడదు. నా పేరు పాడైపోతుంది, నన్ను నిందిస్తారు, నా పిల్లలని మరియు నన్ను... నా అత్తగారు నన్ను ఇలా చేస్తుంది..... ఇలా నాది అనే భావం వస్తే అన్ని విషయాలు వచ్చేస్తాయి. నాది అనేది ఎక్కడ వస్తుందో అక్కడ బుద్ధికి వలయం అయిపోతుంది. దానిని పరిశీలించుకోండి, ఎంతగా పరిష్కరించాలనుకుంటే అంతగా అలజడి చేస్తుందిచ కనుక బలహీనంగా అవ్వకూడదు.
-  మేము సత్యంగా నడుస్తున్నాము కనుక వెనుక ఉండిపోయాము అని అనుకుంటున్నారు. కానీ అది వెనుక ఉండటం కాదు. ముందుకు వెళ్ళటం. బాబా దృష్టిలో మున్ముందుకివెళ్తున్నారు. ఇతరులకి వెనుక ఉన్నట్లు కనిపించినా కానీ మీకు పని ఎవరితో ఉంది? బాబాతో ఉందా? లేక ఆత్మలతో ఉందా? (బాబాతో) అయితే బాబా హృదయంలో ముందుకు వెళ్ళటం అంటే మొత్తం కల్పం యొక్క ప్రాలబ్ధంలో ముందుకు వెళ్ళటం. ఒకవేళ ఇక్కడ ముందుకు వెళ్ళటంలో ఆత్మలని కాపీ చేస్తే ఆ సమయంలో పేరు, గౌరవం వస్తుంది, ఉపన్యాసం చెప్పేవారి జాబితాలో ఉంటారు, సెంటర్ సంభాళించే జాబితాలో ఉంటారు కానీ మొత్తం కల్పం యొక్క ప్రాలబ్ధం ఉండదు. అల్పకాలిక పేరు, గౌరవం కోసం ఒకరినొకరు కాపీ చేయకండి.
-  స్వయం యొక్క వృత్తిలో ఏ ఆత్మ గురించి వ్యతిరేక తరంగాలు ఉండకూడదు. వారు చాలా పొరపాట్లు చేసినా, చాలా మందికి దు:ఖం ఇచ్చినా మీరు వారికి దు:ఖం ఇవ్వటంలో బాధ్యత వహించడానికి బదులు పరివర్తన చేయటంలో సహాయకులు అవ్వండి. బ్రహ్మాబాబా దగ్గర కూడా పొరపాట్లు చేసే ఆత్మలు కూడా ఉండేవారు కానీ బాబా అందరికీ ప్రియస్మృతులు. అందరినీ మధురమైన పిల్లలు అనేవారు. అటువంటి ఆత్మలపట్ల కూడా సదా దయాహృదయులు, క్షమాసాగరునిగా అయ్యారు. అలాగే మీరు కూడా బాబాని అనుసరించాలి. ఆ వ్యర్థ విషయాల ద్వారా మూడ్ఆఫ్ అవుతారు, వ్యర్థసంకల్పాలు వస్తాయి, స్మృతి యొక్క శక్తి తక్కువ అయిపోతుంది. కనుక వృత్తిని శక్తిశాలిగా చేసుకోండి.
-  వ్యాపారస్తులకు సేవా విషయంలో బాబా ఇచ్చే సలహా – వ్యాపారస్తులైన మీ దగ్గరికి చాలా మంది వస్తారు. మీ దగ్గరికి వచ్చేవారికి బాబా సందేశం ఇవ్వండి. మీ చిరునామా కార్డులు

తయారు చేయిస్తారు కదా దానిలో జ్ఞానం యొక్క చిన్న, చిన్న స్లోగన్స్ ఉండాలి. చిరునామా ఉండాలి మరియు రెండు మాటలలో బాబా సందేశం ఉండాలి. వారు వాటిని చెత్తడబ్బాలో పడేయకూడదు అంత అందంగా కార్డుని ముద్రించాలి. కనుక ఇలా ప్రతి ఒక్కరికీ సందేశం ఇవ్వాలి. మేము మీ దగ్గరికి సరుకుల కొనుగోలుకు వచ్చేవాళ్ళం మీరు మాకు సందేశం ఇవ్వలేదు అని వారు నిందించకూడదు. ఇలా వారిచే వ్యాపారమే కాకుండా బాబా సందేశం ఇచ్చి బాబాకి సహయోగిగా చేయండి తర్వాత వారు సహజయోగిగా అయిపోతారు.

- శివపరమాత్మ పిల్లలైన మనం క్రోధంలోకి వచ్చి ఆవేశంగా మాట్లాడకూడదు కానీ పిల్లలు అంటున్నారు – వారు పొరపాటు చేసిన కారణంగా మేము ఆవేశంగా మాట్లాడవలసి వచ్చింది అని. కానీ వారు పొరపాటు చేసారు తప్పే మరి మీరు ఆవేశంగా మాట్లాడటం తప్పు కాదా? ఇది కూడా క్రోధం యొక్క అంశం. కనుక ఇప్పుడు ఆవేశపూరితంగా మాట్లాడకూడదు ఎందుకంటే గట్టిగా మాట్లాడటం వలన ఆవేశంగా మాట్లాడటం వలన వారు మారరు మరియు మీ ముందుకి రావటానికి కూడా భయపడతారు. కనుక మీ యొక్క సంకల్పాలను, మాటను, కర్మను మధురంగా చేసుకోండి. మధురతతో శిక్షణ ఇవ్వటం ద్వారా వారికి కూడా పరివర్తన అవ్వాలనే సంకల్పం వస్తుంది.కోపం వచ్చిన సమయంలో మధురమైన బాబా అని మనస్సులో అనుకోండి.

